సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com


శుక్రవారం | 19 ఏప్రిల్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 174
పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ ఏకాదశి రా.8.43, మఖ ఉ.11.55 వర్జ్యం రా.8.45 నుంచి 10.31 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.14 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.14 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- 239.42 పాయింట్ల లాభంలో సెన్సెక్స్
- 64.45 పాయింట్ల లాభంలో నిఫ్టీ
- లాభాల్లో ట్రేడవుతున్న బీపీసీఎల్, పవర్ గ్రిడ్, అదానీ

## కాషాయ పార్టీ కుట్ర



- ఒకే భాష, ఒకే చరిత్ర పేరుతో వివాదాలు
- ఒకే భాషను రుద్దాలని బీజేపీ కోరుకుంటోంది
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

వివరాలు-6లో

## త్వరలో భారత్‌లో
# టెస్లా కార్ల ప్లాంట్

- త్వరలో భారత్ రానున్న టెస్లా అధినేత
- మోడీతో ఎలాన్ మస్క్ భేటీ చాన్స్
- భారత్‌లో 2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవకాశం
- ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న టెస్లా బృందాలు
- మూడు రాష్ట్రాల్లో ప్లాంట్‌ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు నివేదిక


6 లో

*ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటీ కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదాపు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు.*

## ఎన్నికల ప్రక్రియ
# పవిత్రంగా ఉండాలి

- ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దన్న సుప్రీం

*ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది.*

వివరాలు-6లో



## నా నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు


2 లో

- మీ ఉత్సాహం, మీ ఆశీస్సులే నా బలం అంటూ లోకేశ్ ట్వీట్
- మంగళగిరిలో విజయంతో చరిత్ర లిఖిద్దాం అంటూ పిలుపు

## తెలంగాణకు కేంద్రం పదేళ్లలో రూ.10 లక్షల కోట్లు కిషన్ రెడ్డి



6 లో

- నాపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్న కిషన్ రెడ్డి
- నేను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్న కేంద్రమంత్రి
- నాపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్న కిషన్ రెడ్డి

## ప్రచారం కోసం మరోసారి
# ఏపీకి వస్తున్న మోడీ



- ఇటీవల చిలకలూరిపేట సభకు హాజరైన ప్రధాని మోడీ
- ఏపీలో మే 13న ఎన్నికలు
- ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి నిర్ణయం
- 4 సభల్లో పాల్గొననున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ కూడా హాజరు
- ఒకటి, రెండు రోజుల్లో మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

వివరాలు-3లో

## రేపటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి
# టీఎస్ జిల్లాల పర్యటన

**వంశీచంద్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్**

*లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపటి నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. కేరళ ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెండు రోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించారు. ఈ సాయంత్రం ఆయన హైదరాబాద్ కు చేరుకోనున్నారు.*

వివరాలు-6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




మన మేనిఫెస్టోలో హనుమాన్ చాలీసా పెడదాం అందరూ చదువుకుంటారు

## ఈటల సేవలు
# దేశానికి అవసరం

- ఈటల రాజేందర్ సేవలు తెలంగాణకే కాదు దేశానికి అవసరం
- ఈటలను గెలిపించి పంపించండి
- అభివృద్ధిలో మోడీతో కలిసి పనిచేస్తారు
- కేంద్రమంత్రి హరి దీప్ సింగ్ పూరి
- మల్కాజ్ గిరిలో ప్రజల ఆశీర్వాదంతో నా గెలుపు తథ్యం : ఈటల రాజేందర్

*తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు సంచులకు వెదజల్లి పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరి ఆరోపించారు.*


3 లో

# పక్కా ప్లాన్‌తోనే దాడి

- సీఎం జగన్‌పై దాడి కేసులో వెలుగులోకి సంచలనాలు
- నిందితుడికి 14 రోజుల రిమాండ్
- బొండా ఉమ తెరవెనుక ఉన్నారంటూ వైసిపి ఆరోపణలు

*సిఎం జగన్‌పై దాడి కేసులో సంచలనాలు బయటకొస్తున్నాయి. సతీష్ రిమాండ్ రిపోర్ట్ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసలు సతీష్ వెనుక ఎవరున్నారు...? స్కెచ్ వేసిందెవరు...? అనే విషయాలు కలకలం రేపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన సీఎం జగన్‌పై దాడి కేసులో ఏ1గా ఉన్న సతీష్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు. అయితే.. అంతకుముందు బయటకొచ్చిన సతీష్ రిమాండ్ రిపోర్ట్ హాట్ టాపిక్‌గా మారింది.*




## పిఠాపురంలో పవన్ నామినేషన్‌కు
# ముహూర్తం ఖరారు

- ఈసారి ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ
- ఈ నెల 23న నామినేషన్ వేయనున్న జనసేనాని
- పవన్ కళ్యాణ్ స్వయంగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తారన్న జనసేన పార్టీ
- అదే రోజు సాయంత్రం ఉప్పాడలో భారీ బహిరంగ సభ


2 లో



## సీఎం జగన్‌పై రాయి దాడి కేసు : నిందితుడిని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

ఏపీ సీఎం జగన్ పై ఈ నెల 13న విజయవాడలో రాయితో దాడి జరగడం తెలిసిందే. ఈ కేసులో నిందితుడ్ని విజయవాడ పోలీసులు నేడు కోర్టులో హాజరుపరిచారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి మైనర్ అని నిందితుడి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. పోలీసులు పేర్కొన్న పుట్టినతేదీ వివరాలకు, అతడి ఆధార్ కార్డులో ఉన్న తేదీకి తేడా ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడి ఆధార్ కార్డులోని పుట్టినతేదీని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడు నేర చరిత్ర కలిగిన వ్యక్తి కాదని సదరు న్యాయవాది స్పష్టం చేశారు. రాయి విసిరితే హత్యాయత్నం కేసు పెట్టారని కోర్టుకు విన్నవించారు. పోలీసులు ఐపీసీ 307 సెక్షన్ తో హత్యాయత్నం కేసు నమోదు చేశారని, 307 సెక్షన్ ఈ కేసుకు వర్తించదని వివరించారు.

పోలీసుల తరఫు న్యాయవాది స్పందిస్తూ... నిందితుడు దురుద్దేశపూర్వకంగానే రాయితో దాడి చేశాడని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో హత్యాయత్నం సెక్షన్ వర్తిస్తుందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతానికి విజయవాడ కోర్టులో ఇరువర్గాల వాదనలు ముగిశాయి. మరోవైపు, సీఎం జగన్ పై రాయి దాడి కేసులో పలువురు అనుమానితుల బంధువులు విజయవాడ కోర్టులో సెర్చ్ పిటిషన్ దాఖలు చేశారు. తమ పిల్లల ఆచూకీ తెలపాలంటూ వారు పిటిషన్ లో విజ్ఞప్తి చేశారు. అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ లో తమ పిల్లలను ఉంచినట్టు తెలుస్తోందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం సెర్చ్ వారెంట్ జారీ చేసింది. సెర్చ్ వారెంట్ మేరకు అడ్వొకేట్ కమిషనర్ నగరంలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లనున్నారు. పోలీస్ స్టేషన్ లో అనుమానితులు ఉన్నారో, లేదో పరిశీలించనున్నారు.

# పక్కా ప్లాన్‌తోనే దాడి

**● సీఎం జగన్‌పై దాడి కేసులో వెలుగులోకి సంచలనాలు ● నిందితుడికి 14 రోజుల రిమాండ్**
**● బోండా ఉమ తెరవెనుక ఉన్నారంటూ వైసిపి ఆరోపణలు**

అమరావతి ,.... సీఎం జగన్‌పై దాడి కేసులో సంచలనాలు బయటకొస్తున్నాయి. సతీష్ రిమాండ్ రిపోర్ట్ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసలు సతీష్ వెనుక ఎవరున్నారు...? స్కెచ్ వేసిందెవరు...? అనే విషయాలు కలకలం రేపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన సీఎం జగన్‌పై దాడి కేసులో ఏ1గా ఉన్న సతీష్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు. అయితే.. అంతకుముందు బయటకొచ్చిన సతీష్ రిమాండ్ రిపోర్ట్ హాట్ టాపిక్‌గా మారింది.

సీఎం జగన్‌పై దాడి కేసులో సంచలనాలు బయటకొస్తున్నాయి. సతీష్ రిమాండ్ రిపోర్ట్ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసలు సతీష్ వెనుక ఎవరున్నారు? స్కెచ్ వేసిందెవరు? అనే విషయాలు కలకలం రేపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన సీఎం జగన్‌పై దాడి కేసులో ఏ1గా ఉన్న సతీష్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు. అయితే.. అంతకుముందు బయటకొచ్చిన సతీష్ రిమాండ్ రిపోర్ట్ హాట్ టాపిక్‌గా మారింది. సీఎంను అంతమొందించాలన్న ఉద్దేశంతోనే దాడి చేసినట్లు రిమాండ్ రిపోర్ట్‌లో తెలిపారు పోలీసులు. అదును చూసి సున్నితమైన తలభాగంలోనే కుట్ర ప్రకారం దాడి జరిగిందన్నారు. దాడి కోసం నిందితుడు కాంక్రీట్ రాయి వాడాడని తెలిపారు. ఏ2గా ఉన్న దుర్గారావు ప్రోద్భలంతోనే ఏ1 నిందితుడు సతీష్ దాడి చేసినట్లు స్పష్టం చేశారు. ఇక కాల్ డేటా, సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి కదలికలను గుర్తించినట్లు పేర్కొన్నారు. 17నే నిందితుడిని రాజరాజేశ్వరిపేటలో అరెస్ట్ చేసి సెల్‌ఫోన్ సీజ్ చేశామన్న పోలీసులు.. అన్ని విధాలా విచారణ జరిపి తర్వాతే అదుపులోకి తీసుకున్నామని స్పష్టం చేశారు.

జగన్ దాడి ప్రీ ప్లాన్డ్ గానే జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. దీని వెనుక ఎంత పెద్ద వాళ్లున్నా వదిలిపెట్టమన్నారు. కేసు దర్యాప్తులో అన్ని వివరాలు త్వరలోనే బయటకొస్తాయని తెలిపారు.

సీఎం జగన్‌పై దాడికి, టీడీపీకి సంబంధం లేదని.. టీడీపీ నేత బోండా ఉమ పేర్కొన్నారు. కావాలనే టీడీపీ నేతలను టార్గెట్ చేస్తున్నారన్నారు. వెలంపల్లి కన్నుకు కాదు, కాలికి గాయమైందని.. సానుభూతి కోసమే కన్నుకు కట్టు కట్టుకున్నారంటూ విమర్శించారు.




వైసీపీకి వస్తున్న ప్రజాస్పందన చూసి ఓర్వలేకే దాడి చేశారంటూ విజయవాడ ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. ఈ దాడి వెనక కచ్చితంగా బోండా ఉమ హస్తం ఉందన్నారు.

మొత్తంగా సతీష్ రిమాండ్ రిపోర్ట్ షాక్‌కు గురిచేస్తోంది. అసలు దీని వెనక ఎవరి హస్తముందో తెలిసేలా దర్యాప్తు ముమ్మరం చేయాలని వైసీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యలమంచిలి సత్య నారాయణ (సుజనా చౌదరి) గురువారం నామినేషన్ వేశారు. చిట్టినగర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత చిట్టినగర్ కొత్త అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు . మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా చెన్నుపాటి శ్రీనివాస్ ఎమ్మెస్ బేగ్ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ జన సైనికులు అమ్మిశెట్టి వాసు రజిని, కూటమి అభ్యర్థి సుజనా కు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయం నుంచి బీజేపీ, టీడీపీ, జనసేన అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. ప్రచార వాహనంలో సుజనా చౌదరి వంగవీటి రాధాకృష్ణ కేశినేని శివనాథ్ ప్రజలకు అభివాదం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలువు ఖాయమని పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే బెస్ట్ గా నిలువుతానని సుజనా చౌదరి చెప్పారు. నియోజకవర్గ కొండ ప్రాంత ప్రజల కష్టసుఖాలు దగ్గరనుంచి చూశానని వారి సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలల్లో నియోజకవర్గ అభివృద్ధి ని విస్మరించారన్నారు. కుల మతాలకు అతీతంగా సమర్థ లక్షణాలున్న నాయకుడిని ఎన్నుకోవాలని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాజీలేని పోరాటం చేస్తానన్నారు. కేంద్రంలో ఎన్డీయే హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఎన్డీఏ కూటమిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ తో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఓటేయాలని సూచించారు. మాటల మనిషిని కాదని చేతల్లో చేసి చూపిస్తానని పశ్చిమ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# అది అంతా ఉత్తిదే

**● లిక్కర్ కేసు అంతా ఓ నాటకం ● కుట్రపూరితంగానే బీజేపీ ఇరికించింది ● బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తొలిసారిగా స్పందన**



హైదరాబాద్.... ఢిల్లీ లిక్కర్ కేసుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తొలిసారిగా స్పందించారు. తన కూతురు, ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసులో అరెస్ట్ చేసిన తర్వాత.. కేసీఆర్ మొదటిసారిగా మీడియా ముందు కవిత అరెస్ట్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. –

ఢిల్లీ లిక్కర్ కేసు అంతా ఓ నాటమేనని కేసీఆర్ ఆరోపించారు. తన కూతురు కవితను ఈడీ అరెస్ట్ చేయడం అక్రమేనని అన్నారు. కవితను కుట్రపూరితంగానే బీజేపీ ఈ కేసులో ఇరికించిందని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా బీజేపీ ఆడుతున్న నాటమని విమర్శించారు.

ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్ ను అరెస్ట్ చేయడానికి బీఆర్ఎస్ పోలీసులను పంపిందని కేసీఆర్ గుర్తుచేశారు. ఈ ఘటన జరిగిన నుంచి బీఆర్ఎస్ పై ప్రధాని మోదీ కక్ష కట్టారని కేసీఆర్ అన్నారు.

కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కవితను బీజేపీ అక్రమంగా ఈ లిక్కర్ కేసులో ఇరికించి జైలుకు పంపిందని అన్నారు. అరెస్ట్ చేసి ఇన్ని రోజులు గడుస్తున్నా సరే ఈ కేసులో కవితకు వ్యతిరేకంగా ఈడీ ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయిందన్నారు. అయితే తన సొంత కూతురు అరెస్ట్ అయిన దాదావు నెల తర్వాత కేసీఆర్ మొదటి సారిగా నోరు విప్పడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది.

లోక్ సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ గందరగోళం ఏర్పడుతుందని కేసీఆర్ జోష్యం చెప్పారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు 104 మంది ఎమ్మెల్యేలు ఉన్న తమనే బీజేపీ కూల్చేందుకు చాలా ప్రయత్నాలే చేసిందని.. అలాంటిది 64 మంది ఉన్న కాంగ్రెస్ ను వదులుతుందా అని అన్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు ముఖ్య నేతలు తనలో టచ్ లో ఉన్నారని కేసీఆర్ తెలిపారు.

ప్రస్తుతం కాంగ్రెస్ లో బీజేపీ పెత్తనం నడుస్తుందని.. దీని కారణంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన నేతలు అంతా ఎంతగానే బాధపడుతున్నారని కేసీఆర్ వెల్లడించారు. రాష్ట్రంలో ఏం జరిగినా దాని ద్వారా.. బీఆర్ఎస్ పార్టీకి మంచే జరుగుతుందన్నారు. తెలంగాణభవన్ లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమైన కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు

## రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనులు

**● బీజేపీ, వైసీపీలదే ఇందులో భాగస్వామ్యం ● శింగనమల ప్రచార సభలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల**



శింగనమల: రాష్ట్ర అధికార పార్టీ వైసీపీ, కేంద్ర అధికార పార్టీ బీజేపీపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను మరచి ఏపీ ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు.

రాష్ట్ర విభజన తర్వాత కేంద్ర ఇస్తామన్న ప్రత్యేక హోదాను సాధించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని వైఎస్ షర్మిల అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ, వైసీపీలు కుమ్మక్కై రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శింగనమల నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు.

ఈ ఎన్నికల్లో కూడా వైసీపీ, టీడీపీలు ప్రత్యేక హోదాను ఓ అస్త్రంగా చేసుకుని వాడుకుంటున్నాయని అన్నారు. అంతే కానీ, ఈ రెండు పార్టీలకు ప్రత్యేక హోదాపై చిత్తశుద్ధి లేదన్నారు. ఈ రెండు పార్టీలు వారి లబ్ధి కోసమే తప్ప.. హోదాను సాధించడం కోసం ప్రయత్నాలు చేయడం లేదని ఆరోపించారు.

ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. దాన్ని ప్రజలే తమ ఓటు హక్కుతో సాధించుకోవాలన్నారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటు అనే ఆయుధాన్ని.. ఎన్నికల్లో ఆలోచించి వినియోగించాలని సూచించారు.

వైసీపీ, బీజేపీలు రాష్ట్రానికి గుండెకాయ లేకుండా చేశారని అన్నారు. అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో లిక్కర్, భూ మాఫియా దందా నడుస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్ట్, రాజధాని నిర్మాణం పూర్తి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వైఎస్ షర్మిల ప్రజలకు పిలుపునిచ్చారు.

## పితాపురంలో పవన్ నామినేషన్‌కు ముహూర్తం ఖరారు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి :జనసేనాని పవన్ కల్యాణ్ ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండడం తెలిసిందే. రాష్ట్రంలో ఇవాళ నామినేషన్ల పర్వానికి తెరలేచిన నేపథ్యంలో, పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 23న పవన్ కల్యాణ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. పిఠాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి పవన్ కల్యాణ్ స్వయంగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. అదే రోజు సాయంత్రం కాకినాడ జిల్లా ఉప్పాడలో జరిగే బహిరంగ సభకు జనసేనాని హాజరవుతారని వివరించింది.

## నా నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తరఫున ఇవాళ మంగళగిరిలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి నామినేషన్ వేశారు. దీనిపై నారా లోకేశ్ స్పందించారు. ఇవాళ మంగళగిరిలో నా తరఫున నామినేషన్ దాఖలు చేసేందుకు వేలాదిగా తరలివచ్చిన మంగళగిరి ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీ ఉత్సాహం, మీ ఆశీస్సులే నా బలం. మనం చేయి చేయి కలిపి మంగళగిరిలో విజయంతో కొత్త చరిత్రను లిఖిద్దాం. దశాబ్దాల దుష్ట పాలన నుంచి మంగళగిరికి విముక్తి కల్పిద్దాం అని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

# వివేకా హత్య కేసు గురించి మాట్లాడొద్దు



**● సునీత, షర్మిల, చంద్రబాబు, పవన్, పురందేశ్వరిలకు కడప కోర్టు ఆదేశాలు**
**● ఇటీవల ఎన్నికల ప్రచారంలో వివేకా ప్రస్తావనలు ● కడప కోర్టును ఆశ్రయించిన వైసీపీ నేత సురేశ్ బాబు ● విపక్ష నేతలను ప్రతివాదులుగా చేర్చిన పిటిషనర్**

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్యోదంతం చుట్టూ రాజకీయాలు అల్లుకుపోయిన నేపథ్యంలో, నేడు కడప కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వివేకా హత్య కేసు గురించి ఎక్కడా మాట్లాడొద్దంటూ డాక్టర్ సునీత, షర్మిల, చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి, నారా లోకేశ్, ఎం.రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)లను కోర్టు ఆదేశించింది. ఇటీవల కాలంలో విపక్షాలకు వివేకా హత్యోదంతం ఓ అస్త్రంగా మారింది. ఎన్నికల ప్రచారంలో ఇదొక కీలక అంశంగా ప్రస్తావిస్తున్నారు. దీనిపై వైసీపీ నేత సురేశ్ బాబు కడప కోర్టును ఆశ్రయించారు. ప్రతివాదులుగా విపక్ష నేతలను పేర్కొన్నారు. వైఎస్ అవినాశ్ రెడ్డే హంతకుడు అని ప్రచారం చేయడం ద్వారా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇవాళ పిటిషనర్ తరఫున అడ్వొకేట్ నాగిరెడ్డి వాదనల వినిపించారు. వాదనలు విన్న కడప కోర్టు... పిటిషనర్ సురేశ్ బాబుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. వివేకా హత్య గురించి మాట్లాడొద్దని, అవినాశ్ రెడ్డి ప్రస్తావన తీసుకురావొద్దని ప్రతివాదులకు స్పష్టం చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

## అత్యుత్తమ విద్యాబోధనలు నేర్చుకోండి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి: వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత మెరుగైన, ప్రభావవంతమైన ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకునేందుకు రాబోయే వేసవి సెలవులు చాలా కీలకమని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులకు సూచించారు. ఏప్రిల్ 23న 2023-2024 విద్యా సంవత్సరం ముగియడం, కొత్త విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీన ప్రారంభం కానుండటంతో ఈ మధ్యకాలంలో ఉండే 47 రోజుల సమయాన్ని విద్యాబోధనలో మెలుకువలు నేర్చుకునేందుకు వినియోగించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రముఖ విద్యా నిపుణుడు డౌగ్ లెమోవ్ రాసిన టీచ్ లైక్ ఏ ఛాంపియన్ అనే పుస్తకం ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చదవితే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన దాదావు 49 బోధనా పద్ధతులు నేర్చుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా ప్రభావవంతమైన ఉపాధ్యాయుడిగా తమను తాము మార్చుకొని విద్యార్థులకు మరింత గొప్పగా బోధన చేయవచ్చన్నారు. ఆ పుస్తకం చదువుతుంటే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి తాము బీఈడీ చదివే రోజుల్లో వచ్చిన ఆలోచనలు జ్ఞప్తికి వస్తాయన్నారు. పుస్తకంలో పొందుపరిచిన 1-10 స్కేల్ ద్వారా ఇప్పటికే ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పద్ధతులను తనిఖీ చేసుకోవడంతో పాటు టెక్నికల్ గా ఎంత ప్రభావవంతంగా బోధిస్తున్నామన్న విషయం నిర్ధారించుకొని స్వీయ విశ్లేషణ చేసుకోవచ్చన్నారు. అంతిమంగా మన విద్యార్థులకు ప్రపంచ స్థాయి బోధనతో పాటు బంగారు భవిష్యత్ అందించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ అత్యుత్తమ బోధన ద్వారా బాటలు వేస్తారని భావిస్తున్నానని ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా పుస్తకం చదవాలన్నది తన ఉద్దేశం కాదని, చదివితే అత్యుత్తమ ఉపాధ్యాయులుగా ఎదుగుతారని ఒక స్నేహితుడిగా, సహోద్యోగిగా ఇస్తున్న సలహాగా భావించాలని ప్రవీణ్ ప్రకాష్ స్పష్టం చేశారు.

# కోడ్‌కు విరుద్ధంగా టీ కప్పులపై వైసీపీ అభ్యర్థుల బొమ్మలు

**● వైసీపీ నాయకుల బొమ్మలు వేసిన టీ కప్పులు మాకొద్దంటున్న షాపు యజమానులను పోలీసులు బెదిరిస్తున్నారు ● విధులు సక్రమంగా నిర్వర్తించలేని పోలీసులు ప్రజలకు ఏం న్యాయం చేస్తారు..? ఏం రక్షణ కల్పిస్తారు..? ● లంచాలు తిని బొజ్జలు పెంచిన 74 అవినీతి కొండలకు క్లీన్ చీట్ ఇచ్చిన మరో అవినీతి అనకొండ జగన్ రెడ్డి ● జగన్ రెడ్డంటే అత్యంత భయభక్తులు, వినయవిధేతలు చూపించడంలో విజయవాడ పోలీసుల కమిషనర్ మునిగిపోయారు ● వర్ల రామయ్య**

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ప్రచారాలు చేస్తున్న వైసీపీ నేతలు అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్‌లపై, వారికి సహకరిస్తున్న అధికారులపై, అలాగే జగన్ రెడ్డి అసలు హత్యాయత్నమే జరగకుండా హత్యాయత్నం కేసు పెట్టి అందులో టీడీపీ నేత బోండా ఉమాను ఇరికేందుకు వైసీపీ నాయకులతో కలిసి విజయవాడ పోలీసు కమిషనర్ కుట్ర పన్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న 74 మంది అధికారులకు ప్రభుత్వం క్లీన్ చీట్ ఇవ్వడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని సీఈవోను వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో ఎక్కడ అవకతవకలు జరిగినా, ఎన్నికల కోడ్‌ను ఎవ్వరు ఉల్లంఘించినా, జగన్ రెడ్డి, అతని టీమ్ చేస్తున్న దౌర్జన్యాలను ప్రతీ రోజు ఎన్నికల కమిషన్‌కు మేము ఫిర్యాదులు చేస్తునే ఉన్నాం. కానీ చాలా మందిపై ఇప్పటికీ చర్యలు లేవు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉండాలి. కానీ వైసీపీ బరితెగించి ప్రవర్తిస్తుంది. సత్తెనపల్లిలో మంత్ర అంబటి రాంబాబు టీ కప్‌లపై అతని బొమ్మ, ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ బొమ్మను వేసుకొని ప్రతీ టీ స్టాల్‌కు పంపిణీ చేశారు. ఎవరికైనా ఆ టీ కప్పుల్లోనే టీ పోసి ఇవ్వాలి, ఎవ్వరైనా ఆ టీ కప్పుల్లోనే టీ తాగాలంటూ ఎన్నికల నియావళికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. మేము ఆ టీ కప్పుల్లో టీ ఇవ్వమని మా తెలుగుదేశం పార్టీకి చెందిన టీ షావుదారులు అంటే మంత్రి చెబితే వినాల్సిందే లేదంటే బొక్కలో వేస్తానని ఓ పోలీసు అధికారి బెదిరిస్తున్నాడు. విధులను సక్రమంగా నిర్వర్తించడం రాని ఆ అధికారి ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తాడు అని అన్నారు.

***అవినీతి కొండలను బంగారు కొండలుగా క్లీన్ చీట్ ఇచ్చిన గజ దొంగ జగన్ రెడ్డి***

లంచాలు తిని బొజ్జలు పెంచిన 74 మంది అధికారులకు జగన్ రెడ్డి క్లీన్ చీట్ ఇచ్చాడు. వీరు అవినీతిపరులు కారు, ఇటువంటి నీతిమంతులు లేరని, మేము రాజకీయంగా కొట్టేస్తాం, మీరు అధికారికంగా కొట్టేయండని మార్కెట్లోకి జగన్ రెడ్డి 74 మందిని వదిలాడు. దేశ చరిత్రలో ఇంతమందికి క్షమాభిక్షణ పెట్టిన దాఖలు లేవు. ముఖ్యమంత్రికి క్షమాభిక్షణ పెట్టే హక్కు ఉన్నా నెలకు ఒక్కరి మీద కూడా సాధారణంగా చేయరు. కానీ 43 వేల కోట్లు కొట్టేసారని సిబిఐ సర్టిఫై చేసిన అత్యంత నిజాయితీపరుడు, ఆర్థిక నేరాల వైపు కన్నెత్తి చూడని మన ముఖ్యమంత్రి 74 అవినీతి కొండలను నీతిమంతులను చేశారు. ఇది అన్యాయం. ఖచ్చితంగా వీటిపై విచారణ జరగాలి అని కోరారు.



**సీఎం జగన్ రెడ్డిపై విజయవాడ పోలీసు కమిషనర్ స్వామి భక్తి :** బోండా ఉమాపై తప్పుడు కేసు పెట్టాలని విజయవాడ పోలీసు కమిషనర్ జగన్ రెడ్డిపై స్వామి భక్తి చూవుతున్నాడు. జగన్ రెడ్డిపై అసల హత్యాయత్నమే జరుగలేదు. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని రాయితో చంపగలరా..! ఇప్పుడ సతీష్ అనే ఒక అమాయకుడిని తీసుకొచ్చి వీడే హత్యాయత్నం చేయబోయిన హంతకుడు అని చూపిస్తున్నారు.

కమిషనర్ ఎందుకు తప్పటడుగులు వేస్తున్నారో అర్థవ కావట్లేదు. రానున్న రోజుల్లో అధికారంలోకి రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే. జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించేందుకు ప్రజలు సిద్ధమై మా వైపు మొగ్గు చూవుతున్నారు.

అవినీతి చేసిన, తప్పుడు కేసులు పెట్టిన, చట్టపరిధిని దాటి వ్యవహరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని వర్ల హెచ్చరించారు.

ఇంకా ఈసీని కలిసిన వారు మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ, తెదెపా రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలు కలవపూడి శివకే మద్దతు



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామ రాజు కలవపూడి శివ కు నీ వర్గాలనుండి మద్దతు లభిస్తుంది. ఎన్నికల ప్రచారంలో భాగంలో భాగంగా గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ప్రతి వాడ శివ న్నే నీడ అంటున్న గ్రామ ప్రజలు. కాళ్ళ మండలం ఏలూరుపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఉండి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వేటుకూరి వెంకట శివ రామ రాజు ప్రతి చోట నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు పూల వర్షం కురిపించారు. కలవపూడి శివకు ఘనస్వాగతం వలికేందుకు మండుటెండను సైతం లెక్కచేయక కాళ్ల ఏలూరుపాడు గ్రామం మహిళలు వృద్ధులు జై కలవపూడి శివ రావాలి శివ కావాలి శివ అంటూ నినాదాలు చేశారు. కాళ్ల మండలం కాళ్ళకూరు ప్రచారంలో భాగంగా ఉండి నియోజకవర్గం అభివృద్ధే తన అజెండాగా ముందుకు వస్తున్నాను అంటూ ఉండి నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి కలవపూడి శివ ముందుకు సాగుతున్నారు. కాళ్ళ మండలం కాళ్ళకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఉండి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వేటుకూరి వెంకట శివ రామ రాజు కు ప్రతి చోట పూల వర్షం కురిపించిన నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలను తాను ఎప్పుడు మర్చిపోలేనని ఉండి నియోజకవర్గంలో తాను జన్మించడం పూర్వజన్మ సుకృతం అని అభివర్ణించారు.



## చంద్రబాబు వంటి దుర్మార్గులు ఉంటార్రా బాబూ అని చెప్పాను : పేర్ని నాని

మచిలీపట్నం : టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ నిన్న కృష్ణా జిల్లా పెడన, మచిలీపట్నంలో ప్రజాగళం, వారాహి విజయభేరి సభలు నిర్వహించి వైసీపీ నేతలను తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు, పవన్ ల వ్యాఖ్యలపై మాజీ మంత్రి, మచిలీపట్నం సిట్టింగ్ ఎమ్మెల్యే పేర్ని నాని స్పందించారు. 75 ఏళ్ల వయసొచ్చిన చంద్రబాబు పాపవు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇంజినీరింగ్ చదువుకుని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలి, నా ఊరికి ఏదో ఒకటి చేయాలి అని తన కుమారుడు రాజకీయాల్లోకి వస్తే అతడిపై అన్యాయంగా ఆరోపణలు చేస్తున్నారని పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు వంటి దుర్మార్గులు ఉంటార్రా బాబూ... ఇలాంటి జీవితం మనకు అవసరమా అని కూడా మా అబ్బాయికి చెప్పాం... కానీ, చంద్రబాబు, కొల్లు రవీంద్ర వంటి పాపభీతి లేని దుర్మార్గులు ఉన్నంత మాత్రాన వాళ్లకు భయపడి నేను ప్రజాసేవ మానుకుంటానా అని మా అబ్బాయి ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాడు. అటువంటి నవయువకుడి గురించి పచ్చి పాపవు మాటలు మాట్లాడుతున్నారు. జీవో.217 మత్స్యకారులకు గుదిబండగా మారిందంటున్నారు... అసలా జీవోలో ఏముంది? ఎంతసేపూ మోసవు మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబు బ్రిటీష్ వారి పాలనలో బందరు చరిత్ర వెలిగిపోయింది అంటున్నారు. నల్లదొరవు నువ్వు కూడా పాలించావు కదా... నీ హయాంలో బందరు ఎందుకు వెలగిపోలేదు? గతంలో బందరులో కలెక్టర్ సహా, ఉన్నతాధికారులెవరూ నివాసం ఉండలేదు. అందరూ విజయవాడలో ఉండేవారు. త్రివర్ణ పతాకాన్ని కూడా వీఆర్ఓ ఎగరేసేవారు. కృష్ణా జిల్లా నీడలో మసకబారిపోయిన బందరు చరిత్ర మార్చింది సీఎం జగన్. మేనిఫెస్టోలో చెప్పిన మేరకు 2022 మార్చి నెలలో... విజయవాడ కేంద్రంగా ఎన్టీఆర్ జిల్లాను ప్రకటించి, బందరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి పాత కృష్ణా జిల్లాగా ఏర్పాటు చేశారు.

## ఎన్నికల ప్రచారం కోసం మరోసారి
# ఏపీకి వస్తున్న ప్రధాని మోడీ

**• ఇటీవల చిలకలూరిపేట సభకు హాజరైన ప్రధాని మోడీ • ఏపీలో మే 13న ఎన్నికలు • ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి నిర్ణయం • 4 సభల్లో పాల్గొననున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ కూడా హాజరు • ఒకటి, రెండు రోజుల్లో మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు**



ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమి కట్టిన నేపథ్యంలో, ఇప్పటికే ఓసారి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ... త్వరలో మరోసారి రాష్ట్రానికి రానున్నారు. ఎన్డీయే కూటమి తరవున ఏపీలో 4 బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ప్రధాని మోదీ అనకాపల్లి, రాజమండ్రి, కడప లేదా రాజంపేట, మరో ప్రాంతంలో నిర్వహించే సభల్లో పాల్గొననున్నారు. ఈ సభల్లో ప్రధాని మోదీతో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పాల్గొననున్నారు. ప్రధాని రాష్ట్రానికి వచ్చే లోవు వీలైనన్ని సభలతో ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నెల 24న రాయలసీమలో చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం నిర్వహించనున్నారు. రాజంపేట, రైల్వే కోడూరులో నిర్వహించే ప్రజాగళం, వారాహి విజయభేరి సభల్లో పాల్గొంటారు. రేవు (ఏప్రిల్ 19) ఆలూరు, రాయదుర్గం నియోజకవర్గాల్లో చంద్రబాబు ప్రజాగళం సభలు జరపనున్నారు. ఈ నెల 20న గూడూరు, సర్వేపల్లి, సత్యవేడులో చంద్రబాబు పర్యటించనున్నారు. దేశంలో నాలుగో విడత ఎన్నికల కోసం నేడు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. నాలుగో విడతలో భాగంగా ఏపీలో మే 13న ఒకే రోజున అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో ఎన్నికలకు కొన్ని వారాల సమయం మాత్రమే ఉండడంతో ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి భావిస్తోంది. అందుకే ప్రధాని మోదీని రాష్ట్రానికి రప్పిస్తున్నారు. మోదీ సభల షెడ్యూల్ ఒకట్రెండు రోజుల్లో ఖరారు చేయనున్నారు.

Alamadhi semen station
(A unit of NDDB Dairy Services)
Upparapalayam road, Edapalayam post, Alamadhi, Ponneri Taluka,
Thiruvallur Dist, Chennai 600052, Tamilnadu
Mobile No: +91-7092922400 (or) +91-7092922411
Email ID: info@alamadhisemenstation.com
(or)purchase@alamadhisemenstation.com

**Invitation For Bid (IFB)**
**Local Competitive Bidding (LCB)**
**IFB Reference No. : ALSS/RGM/PUR/TTD/LCB/2024-25/ spl-14**

Alamadhi semen station has received a credit under Rashtriya Gokul Mission (RGM) from Government of India for Genetic Improvement of Indigenous Cattle at TTD, Titupati. Alamadhi Semen Station, on behalf of the service recipient (TTD) now intends to apply part of the proceeds of this credit to payments for the goods under the Local Competitive Bidding for which this IFB is issued.

Bids are invited from eligible bidders for "Civil, Structural, Water supply, Sanitary, Roadwork, Internal Electrification, Allied equipment and Miscellaneous works under RGM" for Centre of Excellence for **Genetic improvement of Indigenous Cattle at S.V.Gosamrakshana shala, Tirumala Tirupati Devasthanam, Tirupati** in Andhra Pradesh" as specified in the bid document. Estimated cost of the works is Rs.3400 Lakhs for Package-I and Rs.480 Lakhs for Package-II. Invitation For Bids (IFB) is published in our web page. Eligible Bidders are requested to contact Alamadhi semen station for getting the soft copy of the tender document. Last date and time for sale of bidding document is **10.05.2024 at 17:00 hrs.** Eligible bidders may submit their bids on or before **15:00 hrs. on 14.05.2024**. For any details, visit Alamadhi Semen Station's website www.alamadhisemenstation.com or contact at the above address.

General Manager

## వైఎస్ జగన్ ఆస్తుల కేసు
### సీబీఐ కోర్టులో మరోసారి విచారణ వాయిదా



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆస్తుల కేసుల విచారణ సుదీర్ఘకాలంగా జరుగుతుండడం తెలిసిందే. నేడు నాంపల్లి సీబీఐ కోర్టులో ఈ కేసుల విచారణ చేపట్టారు. జగన్, ఇతర నిందితుల డిశ్చార్జి పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై విచారణను సీబీఐ న్యాయస్థానం ఈ నెల 30కి వాయిదా వేసింది. మరోవైపు, జగన్ ఆస్తుల కేసులో ట్రయల్ నత్తనడకన నడస్తుండడంపై సుప్రీంకోర్టు ఇప్పటికే సీబీఐని ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం చేయరాదని, సీఎం అన్న కారణంగానే విచారణ ఆలస్యమవుతోందన్న వాదనకు ఏం జవాబు చెబుతారని సీబీఐని నిలదీసింది. సీఎం అయితే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింవు ఉంటుందా? అని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల విచారణలో ప్రశ్నించింది.

## ఈసీ ఆదేశాలతో, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిపై వేటు



**• ఏపీలో ఎన్నికల కోడ్ అమలు • ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులపై బదిలీ వేటు • తాజాగా సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిపై సస్పెన్షన్ వేటు**

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో గత నెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, ఈసీ తన పని తాను చేసుకుపోతోంది. ఇప్పటికే ఏపీలో పలువురు ఉన్నతాధికారులు ఈసీ ఆగ్రహానికి గురయ్యారు. తాజాగా, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిపై వేటు పడింది. వెంకట్రామిరెడ్డి ఉద్యోగ రీత్యా పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. కొన్నిరోజుల కిందట వెంకట్రామిరెడ్డి వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం చేసినట్టు వెల్లడైంది. కడప జిల్లా బద్వేలులో ఆర్టీసీ ఉద్యోగులతో సమావేశమై వైసీపీకి అనుకూలంగా ఓటు వేయాలని వెంకట్రామిరెడ్డి ప్రచారం చేశారని టీడీపీ నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఈసీ... కడప జిల్లా కలెక్టర్ తో నివేదిక తెప్పించుకుంది.

వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు నిర్ధారణ కావడంతో అతడిపై చర్యలు తీసుకోవాలని ఈసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిది. ఈసీ ఆదేశాలతో వెంకట్రామిరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. హెడ్ క్వార్టర్స్ దాటి ఎక్కడికీ వెళ్లరాదని స్పష్టం చేసింది.

## ఏపీలో ఉదయం
## 7 గంటల నుంచి పోలింగ్



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశంలో నాలుగో విడత ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. ఇవాళ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న ఓట్ల లెక్కింవు ఉంటుందని వెల్లడించారు. ఆరు అసెంబ్లీ స్థానాల్లో తప్ప మిగతా అన్ని చోట్ల ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు... పాలకొండ, కురుపాం, సాలూరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ముఖేశ్ కుమార్ మీనా వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ముగ్గురు ఎన్నికల పర్యవేక్షకుల నియామకం జరిగిందని వెల్లడించారు. ఈ నెల 22 వరకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. 85 ఏళ్లకు పైబడినవారికి, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు ఇస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ కు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 67 వేల మంది సర్వీస్ ఓటర్లకు మాత్రమే ఖై పోస్ట్ ఓటింగ్ అవకాశం ఉంటుందని అన్నారు. సర్వీస్ ఓటర్లకు మే 5 నుంచి 10వ తేదీ వరకు ఓటింగ్ కు అవకాశం ఉంటుందని వివరించారు. మే 10 నాటికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తవుతుందని ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు.

## కృష్ణా జిల్లాలో ఎక్కడి నుంచి పోటీ
## చేసినా నేను గెలవగలను

**• నిన్న పెడనలో ప్రజాగళం సభలో చంద్రబాబు, పవన్ వ్యాఖ్యలు • జోగి రమేశ్‌ను పెడన నుంచి పెనమలూరు పంపారని ఎద్దేవా • చంద్రబాబు చంద్రగిరి నుంచి కుప్పం పారిపోలేదా అంటూ జోగి రమేశ్ వ్యాఖ్యలు • పవన్ గాజువాక, భీమవరం నుంచి పారిపోయాడని ఎద్దేవా**



టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిన్న కృష్ణా జిల్లా పెడనలో ప్రజాగళం సభకు హాజరై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి జోగి రమేశ్ పై పరోక్ష వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. ఈ నేపథ్యంలో, మంత్రి జోగి రమేశ్ ఇవాళ మీడియా సమావేశం నిర్వహించారు. తనను పెడన సీటు నుంచి పెనమలూరుకు బదిలీ చేయడంపై చంద్రబాబు, పవన్ చేసిన వ్యాఖ్యల పట్ల మండిపడ్డారు. చంద్రబాబు పెడనలో నిన్న నోటికివచ్చినట్టు మాట్లాడాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం చంద్రగిరి అని, కానీ చంద్రగిరి నుంచి కుప్పం పారిపోయాడని అన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓడిపోతే హైదరాబాద్ పారిపోతారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో గాజువాక, భీమవరం నుంచి పోటీ చేసిన పవన్ కల్యాణ్ ఈసారి పిఠాపురం పారిపోలేదా? పిఠాపురంలో గ్లాసు పగిలిపోతే ఇక హైదరాబాద్ వెళ్లి షూటింగులు చేసుకుంటాడని జోగి రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన నారా లోకేశ్ ప్రస్తావన కూడా తీసుకువచ్చారు. మంగళగిరి ఏమైనా లోకేశ్ సొంతమా? అని ప్రశ్నించారు. కృష్ణా జిల్లాలో ఎక్కడ్నించి పోటీ చేసినా తాను గెలుస్తానని జోగి రమేశ్ ధీమా వ్యక్తం చేశారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అయ్యన్నపై ఈసీకి
# వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు

***4 అంశాలను లేఖలో ప్రస్తావించిన వైసీపీ***

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కించపరిచేలా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనాను రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈమేరకు వెలగపూడి సచివాలయం నందు గురువారం ఆధారాలతో ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పటికీ కూటమి నేతలకు ఏమాత్రం పట్టడం లేదని మల్లాది విష్ణు విమర్శించారు. ఈసీ ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు నోటీసులు అందించిందని.. అయినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. మరలా మచిలీపట్నం బహిరంగ సభలో సీఎం జగన్ ను సైకో అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు., బాబాయి గొడ్డలి అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ధైర్యముంటే మా విధానాలు, పాలసీలపై మాట్లాడాలని.. అంతేగానీ ముఖ్యమంత్రి గూర్చి దిగజారి మాట్లాడటమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల బాబు రాజకీయ అనుభవం ఇందుకేనా..? అని ప్రశ్నించారు.

***భయమనేది సీఎం జగన్ డిక్షనరీలోనే లేదు***

భయమనేది సీఎం జగన్ డిక్షనరీలోనే లేదని.. రాష్ట్ర ప్రయోజనాల గూర్చి ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎప్పటికప్పుడు కేంద్రంపైన పోరాడుతూనే ఉన్నామని మల్లాది విష్ణు అన్నారు. అధికారంలో ఉండగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేశాయని మండిపడ్డారు. 2014-19 మధ్య మీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మంచి ఒక్కటైనా ఉందా..? కూటమి నేతలు సమాధానం చెప్పాలన్నారు. ప్రత్యేక హోదాను ప్యాకేజీగా మార్చడం, జాతీయ హోదా కలిగిన పోలవరాన్ని కమీషన్ల కోసం టేక్ ఓవర్ చేయడం.. ఇలా మీ వైఫల్యాలను కప్పివుచ్చుకోవడానికి చివరకు మాపై బురదచల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. కుట్రపూరితమైన మీ కలయికను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారన్నారని తెలిపారు.

***దోషులను టీడీపీ భుజనాకెత్తుకోవడం సిగ్గుచేటు***



రాజకీయాలలో విలువలు లేకుండా కూటమి నేతలు ప్రవర్తిస్తున్నారని మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా నర్సీపట్నం ప్రచార సభలో ముఖ్యమంత్రిని దుర్భాషలాడుతూ.. టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయన్నారు. తిరిగి పలకాలన్నా ఇబ్బందిపడే రీతిలో ఆయన మాట్లాడారని.. అధికారం కోసం ఇంతలా దిగజారాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదును అందించినట్లు తెలిపారు. అలాగే తెలుగుదేశం వాయిస్ మెసేజ్ లు, అసభ్యకర పాటలపై మరోసారి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మరోవైపు విజయవాడ నగరంలో సీఎం జగన్ పైన, సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ పైన దాడి ఘటనలో నిందితులను తెలుగుదేశం భుజానకెత్తుకుని మాట్లాడటం సిగ్గుచేటని మల్లాది విష్ణు అన్నారు. ఇప్పటికే 90 శాతం నిజాలు బయటకు వచ్చాయని.. ఎవరి కనుసన్నల్లో దాడి జరిగిందో ప్రజలకు గ్రహించారన్నారు. ఇదంతా వైసీపీ ఆడుతున్న డ్రామా అని బురదచల్లిన వారంతా.. ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తక్షణమే ముఖ్యమంత్రికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి ఉన్నారు.

## నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు
## దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి వికె సింగ్ హాజరు కానున్నారు. కేంద్ర మంత్రి వికే సింగ్ ఛార్టర్డ్ ఫ్లైట్ లో శుక్రవారం రాజమహేంద్రవరం చేరుకుని నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. ముగ్గురు నేతలు నామినేషన్ దాఖలు చేయనున్నారు ఎన్డీయే కూటమి లో 10 అసెంబ్లీ,ఆరు పార్లమెంట్ సీట్ల లో బిజెపి పోటీ చేస్తున్న నేపథ్యంలో గురువారం విజయవాడ అసెంబ్లీ స్థానానికి వేలాదిమంది తో ర్యాలీ గా వెళ్లి సుజనా చౌదరి నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి రాజమహేంద్రవరం లోక్ సభ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గం లకు నామినేషన్ దాఖలు చేస్తారు. అరకు జిల్లా అధ్యక్షుడు పాంగిరాజారావు అరకు లోయ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి గా పాడేరు తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం ఉదయం 10.30 గం లకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఓబీసీ మోర్చా జాతీయ కార్యదర్శి పివి పార్థసారథి ఆదోని అసెంబ్లీ అభ్యర్థి గా రేవు ఉదయం 10.40గం లకు ఆదోని తహసీల్దార్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేయనున్నారు .

# ఈటల సేవలు దేశానికి అవసరం

**• ఈటల రాజేందర్ సేవలు తెలంగాణకే కాదు దేశానికి కూడా అవసరం • ఈటలను గెలిపించి పంపించండి • దేశాభివృద్ధిలో మోదీతో కలిసి పనిచేస్తారు • కేంద్రమంత్రి హరి దీప్ సింగ్ పూరి • మల్కాజ్ గిరిలో ప్రజల ఆశీర్వాదంతో నా గెలుపు తథ్యం : ఈటల రాజేందర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు సంచులకు వెదజల్లి పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరి ఆరోపించారు. గురువారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ జి కిషన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి దీప్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు సంచులతో రేవంత్ సర్కార్ వస్తుందని, ప్రలోభ పెట్టాలని చూస్తున్నారు. దీన్ని కాపాడే శక్తి ఒక్క మల్కాజిగిరి ప్రజలకు మాత్రమే ఉందన్నారు. మోదీ తొలిశంఖారవం ఇక్కడే చేసారు. గెలిచిరండి ఏది అవసరం అయితే అది ఇస్తా అని మోదీ మీకు చెప్పమని చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గం చాలా విశిష్టమైనది. మినీ ఇండియా. ఈటల రాజేందర్ జనప్రియ నేత, అనుభవజ్ఞుడు. 7 ఏళ్లు మంత్రిగా పనిచేశారు. కరోనా సమయంలో ప్రజలకు ఆయన చేసిన సేవలకు ఆయనకు అభినందనలు తెలువుతున్నాను. ఈటల రాజేందర్ ను గెలిపించి లోకసభకు పంపిస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది. ఆయన అనుభవం సేవలు ఢిల్లీలో కూడా అవసరం. తెలంగాణలోనే కాదు భారతదేశ అభివృద్ధిలో మోదీతో కలసి పనిచేస్తారని అనుకుంటున్న. ఈటల గెలిచిన తరువాత మళ్ళీ వస్తా ముందస్తు శుభాకాంక్షలు తెలువుతున్న అని కేంద్రమంత్రి అన్నారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఆయన భార్య స్వప్న, బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ సునీల్ గౌడ్ కేంద్రమంత్రులు, ఈటల సమక్షంలో కాషాయకండువా కప్పుకున్నారు. వారిని నాయకులు పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరి గడ్డమీద ఎగిరేది బీజేపీ జెండానే అని దీమా వ్యక్తం చేశారు. ఆపగలిగే దమ్ము రెండు పార్టీలకు లేదు. దొంగ సర్వే రిపోర్ట్ లతో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. మల్కాజగిరిలో సర్వేలకు అందని ఫలితాలు రాబోతున్నాయి. బీజేపీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అనేక వర్గాల కోసం నేను పోరాటం చేశాను, వారందరూ ఇప్పుడు నాకు అండగా ఉంటామని ముందుకి వస్తున్నారు.ప్రతి టెంట్ కింద గొంతు ఎత్తిన బిడ్డ ఈటల. ధర్మానికి అధర్మానికి మధ్య యుద్ధం జరుగుతుంది. కేసీఆర్ లాగానే రేవంత్ కూడా కుట్రలు కుతంత్రాలు నమ్ముకున్నారు. తెలంగాణ బరిగీసి కొట్లాడే గడ్డ.. ఆత్మగౌరవంతో చెలగాటం ఆడవద్దు. 22 ఏళ్లుగా నన్ను చూస్తున్న ప్రజలారా మీరే కథానాయకులపై నాకు ఓటు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రెండు పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలని కోరుతున్న.కంటోన్మెంట్ లో నాకు ఒక ఓటు, వంశీ తిలక్ గారికి ఒక ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ సభలో కంటోన్మెంట్ అభ్యర్థి వంశీ తిలక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎంఎల్సీ రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు బొడిగ శోభ, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎమ్మెల్యే ఎన్నికలో పోటీ చేసిన సామరంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, నియోజకవర్గ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్, మల్లారెడ్డి, మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, రాజయ్య యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మల్క కొమరయ్య, సుధాకర్ గాండే, వీకే మహేష్, నారెడ్డి నందరెడ్డి, బాలసుబ్రమణ్యం, గిరివర్ధన్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు హాజరయ్యారు.

ఈటల నివాసం నుండి మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంవరకు బీజేపీ నిర్వహించిన బైక్ ర్యాలీలో ఈటలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేసారు. ఈటలతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఇంచార్జ్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి వంశీ తిలక్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాషా, బీజేపీ రాష్ట్ర మహిళామోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పాల్గొన్నారు.

## తిరుమల శేషాచలం
## అడవుల్లో మరోసారి కార్చిచ్చు



తిరుమల : వేసవి కాలం వచ్చిందంటే తిరుమల శేషాచలం అడవుల్లో కార్చిచ్చు ఏర్పడడం పరిపాటిగా మారింది. రాష్ట్రంలో గత కొన్నిరోజులుగా ఎండలు మండిపోతున్న నేపథ్యంలో, తిరుమల కొండల్లో మరోసారి మంటలు చెలరేగాయి. పార్వేట మండపం శ్రీగంధం పార్కు సమీపంలోని అటవీప్రాంతంలో మంటలు వ్యాపించాయి. వెంటనే స్పందించిన అటవీశాఖ అధికారులు మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా చర్యలు తీసుకుంటున్నారు. కాగా, ఈ మంటలకు సంబంధించిన వీడియోను ఓ నెటిజన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. శేషాచలం అడవుల్లో మంటలు కనిపించిన దృశ్యాలను ఆ వీడియోలో చూడొచ్చు. ఈ వీడియోలోని విజువల్స్ ప్రకారం గత రాత్రి నుంచే శేషాచలం అడవుల్లో మంటలు చెలరేగినట్టు తెలుస్తోంది.

సూర్య
విజయవాడ
శుక్రవారం
19 ఏప్రిల్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

అందినకాడికి రోగుల నుంచి దోచుకోవడమే ఈ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల పని. రోగులకు వున్న సాధారణ జబ్బును కూడా మసి పూసి మారేడు కాయ చేసి వారి జేబులకు చిల్లులు పడేలా చేయడమే వారి పని. అదేమో గాని అక్కడి వాతావరణం చూస్తే గుండె ఆగినంత పని అవుతూ ఉంటుంది. అటు రోగులకు, ఇటు రోగుల బంధువులకు కూడా. ఎందుకంటే ఒక్క రోజులో డిశ్చార్జ్ చేసే పేషెంట్ ను కుడా మూడు రోజులు పెట్టుకొని వారికి కావలసిన కాడికి దండుకోవడమే వారి పని. కాబట్టి మనమంతా మన పెద్దలు సెలవిచ్చిన కొన్ని మంచి ఆరోగ్య చిట్కాలు పాటిస్తే కార్పొరేట్ ఆసుపత్రుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకుంటూ మన ఆరోగ్యాన్ని మరో పది కాలాల పాటు వర్ధిల్లేలా చేసుకోవచ్చు. అలా చేయకుండా మన ఇష్టానుసారం ఒక పద్ధతి లేకుండా ఆహారాన్ని తీసుకుంటే మాత్రం మనల్ని ఎవ్వరూ కూడా కాపాడలేరు, చివరకు ఆ బ్రహ్మదేవుడు సైతం. అలాగే ముఖ్యంగా అంతవరకు నానా అగచాట్లు పడి, ఎన్నో కష్ట, నష్టాలకు లోను అయ్యి కాస్తో కూస్తో సంపాదించుకున్న డబ్బు సైతం ఈ రోగులు హారతి కర్పూరం లా ఈ కార్పొరేట్ ఆసుపత్రుల వారికి సమర్పించుకోవాల్సిన

## రోగులపై కాస్త దయ, దాక్షిణ్యాలు చూపండి

దయనీయ పరిస్థితిని కొని తెచ్చుకుంటూ ఉంటాము.

ఏదిఏమైనా ' ఆరోగ్యమే మహాభాగ్యం ' అన్న నీతి సూత్రానికి ప్రతి ఒక్క ప్రజానీకం కట్టుబడి తక్కువ మాంసాహారం – ఎక్కువ శాఖాహారం, తక్కువ చక్కెర – ఎక్కువ పండ్లు, తక్కువ ఒత్తిడి – ఎక్కువ నిద్ర, తక్కువ డ్రైవింగ్ – ఎక్కువ వ్యాయామం, తక్కువ కోపం – ఎక్కువ ఆనందం ఉండేలా మన జీవనసైలిని అలవరచుకుంటే మన ఇల్లే ఒక వైద్యశాలగా పరిడవిల్లడం తథ్యం. ఏమైనా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి నరకాన్ని కొని తెచ్చుకునే బదులు ఉన్నంతలో మితంగా మంచి విటమిన్లు వున్న ఆహారాన్ని తీసుకుంటే మాత్రం ఎలాంటి పాపిష్టి జబ్బు అయిన మన దరి చేరదు కాక చేరదు.అదేవిధంగా మన ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తే మన శరీరం రోగాల కుంపటి పాలు కాకుండా మరో పది కాలాల పాటు కాపాడుకోవడం ఏమంత కష్టం కాబోదు. అలా చేస్తే అటు మన కుటుంబానికి ఇటు ఈ సమాజానికి ఎంతో మేలు చేసిన వారమవుతాము. ముఖ్యంగా మనం రోగగ్రస్తులు కాకుండా ఉండాలంటే మాత్రం కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించక తప్పదు. అంటే ప్రతి వారు ఆశావాద దృక్పధం తో వ్యవహరించడం, మన శక్తి మేర శ్రమించడం, గొంతెమ్మ కోరికలను ఎటువంటి పరిస్థితుల్లో మన దరిచేరనివ్వకపోవడం, ఎల్లవేళలా నీతి, నిజాయితీలకు పెద్ద పీట వేస్తూ, ఎలాంటి ఒత్తిడులు లేకుండా ప్రశాంతంగా జీవించడం, అన్నింటికీ మించి ' సర్వేజన – సుఖినో భవంతు అనే నీతి సూత్రానికి కట్టుబడి మనం జీవిస్తే మాత్రం ఇక మన ఆయురారోగ్యాలకు ఎలాంటి డోకా ఉండదు. ఇది ఎవరు అవునన్న, కాదన్న గత చరిత్ర నిరూపించిన అక్షర సత్యం కూడా!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## గ్రంథాలయాలను సంస్కరించాలి

మనం చెల్లించే ప్రతి పన్నులోనూ లైబ్రరీ పన్ను ఉంటుంది. అయితే మనంచెల్లించే పన్ను ద్వారా పనిచేసే గ్రంథాలయాలు ఎలాపనిచేస్తున్నై ? పాఠకులకు సౌకర్యంగా ఉంటున్నాయా లేదా ! అని ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వముపై ఉంది . ఒకపుస్తకం తీసుకుందామని లైబ్రరీకి వెళ్తే అక్కడ కేటలాగ్ ఉండదు . నాకుకావలసిన పుస్తకం ఎక్కడ ఉంటుందో వారెవరు చెప్పరు. ఆటుపోయి వెతుక్కోమంటారు. పుస్తకం అట్టమీద రచయితపేరు , పుస్తకం పేరూ ఉంటే కొంచం సులభంగా వెతుక్కోవచ్చు. ఏమీఉండదు. పది బీరువాలనిండా పుస్తకాలుంటాయి. వెతుక్కోమంటారు. నాకుకావలసిన పుస్తకం ఎక్కడ ఉంటుందోతెలియదు.ఏలా వెతుక్కోవాలి ?అసలు వెతుక్కోవటం ఎమిటి ? కేటలాగ్ ఉంటె నేరుగా వెళ్ళి కావలసింది తీసుకోవచ్చు. కొన్నిపుస్తకాలు దుమ్ముకొట్టుకొని ఉంటాయి. వెతుక్కోవటంలో కొన్నిపుస్తకాలు నిలబడి వెతుక్కొవాలి. మరికొన్ని పుస్తకాల కుర్చొని వెతుక్కొవాలి. అక్కడ అలా కుర్చొని లేవటంలో సినియర్ సిటిజెన్స్ లేవలేక సతికలబడిపోతున్నారు . ఎందుకీ అవస్థలు ? ఇందుకేనా గ్రంథాలయ వ్యవస్త ఎర్పడింది ? గ్రంథాలయాలు ప్రపంచవ్యప్తంగా నాలుగువేల సంవత్సరాలనాడే ఏర్పడ్డాయి. మొగల్ చక్రవర్తి అక్బర్ కి చదువురాదు. అయన లైబ్రరీలో అరోజుల్లోనే కోటి రూపాయల విలువగలిగిన 20 వేల పుస్తకాలుండేవి. పండితులద్వారా చదివించుకొనేవాడు.

విశాఖపట్టణంలో 1886 లో తొలి పౌరగ్రంథాలయం ఎర్పడింది. 1914 లో విజయవాడలో ఆంధ్రగ్రంథాలయం ఎర్పడింది. మనకన్నా ముందుతరాల మహనీయుల చరిత్రను మనకి అందించేది గ్రంథాలయాలలోనే . అలాంటి గ్రంథాలయాలను మనం రక్షించుకోవాలి . కానీ ఇలాఅంటే గ్రంథాలయాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిపోతుంది. కనుక రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ వెంటనె అన్ని పౌరగ్రంథాలయాలలో , జిల్లా గ్రంథాలయాలలో కేటలాగు ఏర్పాటుచేయాలి. ప్రతిపుస్తకం అట్టమీద పుస్తకం పెరు , రచయితపేరు ఖచ్చితంగా ఉండేట్లు చుడాలి. అప్పుడే పాఠకుల సంఖ్య పెరుగుతుంది.

**నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819**

# వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం ఫోన్ ట్యాపింగ్

కూర సంతోష్,
86 86 88 31 88

■ రోజుకో మలుపు తిరుగుతున్న ట్యాపింగ్ కేసు ■ తీగ లాగే కొద్దీ డొంకంతా కదులుతోంది. ■ తెలంగాణ రాష్ట్రంలో ట్యాపింగ్ పై దేశ వ్యాప్త చర్చ ■ పెగాసెస్ స్పైవేర్‌తో అనేక వర్గాలపై కేంద్ర సర్కారు నిఘా ■ తమ రాజకీయ లబ్ధి కోసం.. ప్రత్యర్థుల్ని ఇబ్బంది పెట్టేందుకు వాడకం

టెలిఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. కేవలం ప్రణీత్ రావుతో పాటు ఒకరిద్దరికే పరిమితమైందని మొదట్లో భావించినా, తీగ లాగే కొద్దీ డొంకంతా కదులుతోంది. పోలీసుల విచా రణలో కొత్త కొత్త విషయాలు తెలుస్తున్నాయి. దీంతో ట్యాపింగ్ కేసుపై రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా చర్చజరుగుతోంది. గతంలో మోదీ సర్కార్ ప్రతిపక్షాల ఫోన్లు ట్యాప్ చేసిందన్న ఆరోపణలు వచ్చాయి. దీని కోసం ఇజ్రాయెల్ నుంచి ట్యాపింగ్ పరికరాలు కొన్నట్టు విపక్ష నేతలు ఫైర్ అయ్యారు. ఇప్పుడు కేంద్రం ప్రభుత్వాన్ని మించి రాష్ట్రంలో ట్యాపింగ్ జరిగిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో కొన్ని రాష్ట్రాల్లో.. అప్పుడప్పుడు ట్యాపింగ్ ఆరోపణలు వచ్చినా.. తెలంగాణలో జరిగిన ట్యాపింగ్ వ్యవహారం చాలా పెద్దది కావడంతో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. చాలా ఏండ్ల క్రితం 1988లో కర్నాటక ముఖ్యమంత్రిగా ఉన్న రామకృష్ణ హెగ్డే ప్రభుత్వంపై టెలిఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందని ఆరోపణలు వచ్చాయి. దీనికి నైతిక బాధ్యత వహించి సీఎం పదవికి రాజీనామా చేశారు రామకృష్ణ హెగ్డే. పెగాసెస్ అనే ఇజ్రాయేల్ స్పైవేర్‌తో భారత్‌లోని మానవ హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులపై నిఘా పెట్టారని మోదీ సర్కారుపై ఆరోపణలున్నాయి. రూల్స్ పాటించకుండా చేసే ట్యాపింగ్ రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత స్వేచ్ఛను విరుద్ధం. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పౌరులకు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.

ఒక వ్యక్తి లేదా అధికారి మాట్లాడుతున్న సంభాషణలను రహస్యంగా వినడమే. ఫోన్ ట్యాపింగ్ 1890 లలో టెలిఫోన్ రికార్డర్‌ను కనిపెట్టిన తర్వాత మొదటిసారిగా యూఎస్‌ఎలో ప్రారంభించబడింది. యూఎస్ఎ సుప్రీంకోర్టు దీనిపై 1928లో నిషేధించింది. రాయ్ ఓల్మ్‌స్టెడ్, సీటెల్‌అక్రమ మద్యం రవాణా కేసులో అరెస్ట్ అయ్యారు. వీరి ఇంటిలోని ఫోన్‌ను ట్యాప్ చేయడం ద్వారా సేకరించిన సాక్ష్యాల ఆధారంగా దోషిగా నిర్ధారించబడ్డారు. అధికారులు తన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించారని పేర్కొన్నారు. 'కాట్జ్ వర్సెస్ యునైటెడ్ స్టేట్స్" కేసులో యూఎస్ సుప్రీంకోర్టు ఫోన్ ట్యాపింగ్‌కు వారెంట్ అవసరమని పేర్కొంది.

సాధారణంగా కేంద్ర స్థాయిలో ట్యాపింగ్ జరుగుతోంది. టెర్రరిస్టులు, సంఘవిద్రోహ శక్తులు, ఇతర అతి ప్రమాదకర వ్యక్తులు, సంస్థల గురించి ఆధారాలతో ఆరోపణలు వచ్చినప్పుడు వారి ఫోన్లను ట్యాపింగ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. సార్వ భౌమా ధికారంలో భాగంగా దేశభద్రత గురించి విచక్షణాధికారాలలో ఈ ట్యాపింగ్ పద్ధతి ఒకటి. కేంద్రం పరిధిలో చూస్తే.. ఇంటెలిజెన్స్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్



డైరెక్టరేట్ (ఈడీ), నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ), రీసెర్చ్ ఏజెన్సీలు ఫోన్ ట్యాపింగ్ చేస్తాయి. ఆరోపణలు ఉన్నవారి ఫోన్లను రాష్ట్ర స్థాయిలో ట్యాపింగ్ చేయాలంటే కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెంటర్ పర్మిషన్ లేకుండానే అప్పటి కేసీఆర్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేసిన బంజారా హిల్స్ పోలీసులు టెలిగ్రాఫ్ యాక్ట్ జతపరుస్తూ నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. దీంతో దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో టెలిగ్రాఫ్ ఆక్ట్ కింద కేసు నమోదు కావడం సంచలనంగా మారింది.

ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ –1885 చట్టం ప్రకారం సెక్షన్ – 5(2) ప్రకారం... దేశసార్వభౌమత్వం, సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాశ్రేయస్సు వంటి అంశాల్లో... రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం ట్యాపింగ్ చేసే వీలు ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వాలు చాలా అనుమతులు తీసుకోవాలి. ఇందులో కేంద్ర హోంశాఖ కీలక పాత్ర పోషిస్తుంది. దీనికి పెద్ద ప్రక్రియే ఉంటుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం–2000లోని సెక్షన్ 69 కూడా ట్యాపింగ్ కు సంబంధించి పలు అంశాలను చెబుతోంది. కాల్స్‌ను రికార్డు చేయడానికి లేదా ఇంటర్‌సెప్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ విషయంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం విషయంలో రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి అనుమతి తప్పనిసరి. అయితే ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు కూడా ప్రత్యేక సాఫ్ట్ వేర్లు రూపొందించి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతున్నారు. ఇది పౌరుడి గోప్యత హక్కును ఉల్లంఘించటం కిందకు వస్తుంది. ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 26 (బి) ప్రకారం.. ఫోన్ ట్యాపింగ్‌కు గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తారు.

ఫోన్ ట్యాపింగ్ చట్టవిరుద్ధమే. కానీ ఇది అన్ని సందర్భాల్లో కాదు. ఫోన్ ట్యాపింగ్ చేయడానికి ప్రభుత్వాలకు నిర్దిష్టమైన ప్రక్రియ, సరైన కారణాలు, ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే దీన్ని చేసేందుకు వీలు ఉంటుంది. ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు.. చట్టానికి లోబడి సంబంధిత సర్వీస్ ప్రొవైడర్... ఈ అవకాశాన్ని కల్పిస్తారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణ, విదేశాలతో సత్సంబంధాల నిర్వహణతోపాటు ఏదైనా నేరాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కాల్స్‌ను ఇంటర్‌సెప్ట్ చేయవచ్చు. ఈ సమాచారాన్ని కావాలంటే ఏదైనా కంప్యూటర్‌లో కూడా స్టోర్ చేస్తారు.

2021లో ట్యాపింగ్ లో పెగాసస్ స్పైవేర్ వాడారన్న ఆరోపణలు పార్లమెంటును కుదిపేశాయి. ఇప్పుడు రాష్ట్రంలో జరిగిన ట్యాపింగ్ పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. 2023 లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో గెలుపొందడం కోసం, రాజకీయ లబ్ది కోసం.. ప్రత్యర్థుల్ని, తమ పార్టీ నాయకుల్ని, వ్యాపారస్తులు, సినీ ప్రముఖులు, జర్నలిస్టుల ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విదేశాల నుంచి తెప్పించిన ఆధునిక కమ్యూనికేషన్ల వ్యవస్థతో ప్రతిపక్షాల నాయకుల ఫోన్లను, ఇతర ఫోన్లను ఎస్ఐబి లోని కొందరు పోలీసులు ట్యాపింగ్ చేసినట్టు తెలుస్తోంది.బీఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్, హుజూర్ నగర్ ఉప ఎన్నికల్లో, గ్రేటర్ హైదరాబాద్ 2023 సాధారణ ఎన్నికల్లో విజయం సాధిం చేందుకు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఏకంగా 518 పోలీస్ అధికారుల చేత నడిపించినట్లుగా సమాచారం. బీజేపీ నేత రఘునందన్ రావు, కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఓడిపోయిన మహేందర్ రెడ్డి తమ ఫోన్లు ట్యాప్ అయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ప్రభుత్వం అండ ఉండడంతో పోలీసులు తమ వ్యక్తిగత అవసరాలకోసం, స్వార్థం కోసం అనేక మంది వ్యాపారుల ఫోన్లను, ఇతరుల ఫోన్లను ట్యాపింగ్ చేసి మొత్తం వ్యవస్థను పక్కదోవ పట్టించినట్టు విచారణలో బయటపడ్తోంది.

రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల్లో వ్యక్తిగత స్వేచ్ఛ కూడా ఒకటి. ట్యాపింగ్ దీన్ని హరించి వేస్తుంది తగిన రక్షణలు లేకుండా, చట్టపరమైన ప్రక్రియను అనుసరించకుండా ఫోన్ ట్యాపింగ్ చేయడం ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు గతంలో తీర్పు చెప్పింది. . ప్రాథమిక హక్కులను పౌరులకు కల్పించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య ప్రభుత్వాలదే.

# ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతున్న బీజేపీ

డా. ముచ్చుకోట సురేష్ బాబు,
9989988912

■ ప్రకటించిన పథకాలతో కనిపించని ఉపాధి ■ అటకెక్కిన రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ■ బీజేపీ ఏలుబడిలో దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం ■ ఉపాధి కోల్పోయిన రెండు కోట్ల మంది మహిళా కార్మికులు ■ అన్నింటిలోనూ మతతత్వ ఎజెండా అమలు

వికసిత భారత్, అచ్ఛేదిన్, అమృత్‌కాల్ ఇత్యాది అద్భుత పదజాలంతో ఎన్నికల్లో ఘన విజయాలు సాధించాలని భారతీయ జనతాపార్టీ అనుకుంటూంటే, దేశంలో పరిస్థితులు అంత గొప్పగా ఏమీ లేవని ప్రజలను కుంటున్నారు, మోడీ గొప్పగా ప్రకటించిన ఆత్మ నిర్భర భారత్, సంచాయిని యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన, మేక్–ఇన్–ఇండియా, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలు ఏవి యువత ఉపాధికి తోడ్పడలేదు. పైగా పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయని ఇటీవల అధికారిక సర్వేలు పచ్చిగా చెప్తున్నాయి.

2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ గెలిస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ అటకెక్కి, మోడీ నిరుద్యోగ సైన్యంలో 83 శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డి) మార్చి 26న వెల్లడించాయి. ఐఎల్ఓ మరియు ఐహెచ్డి సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' ను ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఈఎ) వి. అనంత నాగేశ్వరన్ మార్చి 26న విడుదల చేశారు. బీజేపీ ఏలుబడిలో దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయింది. ఆందోళనకరంగా 25 ఏళ్ళ లోపు నూతన గ్రాడ్యుయేట్లలో 45 శాతం మంది నిరుద్యోగులుగా వున్నారని సెంటర్ ఫర్ మానిటరింగ్ ది ఇండియన్ ఎకానమీ నివేదిక ప్రకటించింది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాకపోగా 2017–22 మధ్య రెండు కోట్ల మంది మహిళా కార్మికులు ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మిగిలిపోయారు. 2023–24 స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) 2019–20 కంటే దాదాపు 18 శాతం ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వ గణాంకాలు అంచనా వేస్తూంటే ఉపాధి అవకాశాలు మాత్రం గత ఐదేళ్ళలో ఎన్నడూ లేనంతగా 'సున్నా' వృద్ధిని సూచిస్తున్నాయని ఈ నివేదిక తేల్చింది. 2023–24 లో నిరుద్యోగానికి కూడా కులం, లింగం, ఆర్థిక వివక్ష ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు నిరుద్యోగం లోని మరో కోణాన్ని వెలుగులోకి తెచ్చింది.

డిగ్రీలు, పీజీ, రీసెర్చ్ చేసిన యువతకు ఏ చిన్నపాటి ఉద్యోగమైన చేయడానికి సిద్ధపడినా మార్కెట్‌లో ఉపాధి లభించని స్థితి నెలకొంది. కార్మికశక్తిలో ఉపాధి పొందుతున్న వారు (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్) దేశంలో 2016–17లో 46.2 శాతం ఉండగా, 2022–23



నాటికి 39.5 శాతానికి పడిపోయింది. ఈ సంవత్సరాల్లో శ్రమశక్తి ఉపాధి పట్టణ ప్రాంతాల్లో 44.7 శాతం నుండి 37.5 శాతానికి, గ్రామీణ ప్రాంతాల్లో 47 శాతం నుండి 40.5 శాతానికి తగ్గిపోయింది. ఇదే సంవత్సరాల్లో మహిళల ఉపాధి 14.9 శాతం నుండి 8.7కు, పట్టణాల్లో 14.6 నుండి 6.9కి, గ్రామీణ ప్రాంతాల్లో 15.9 నుండి 9.7 శాతానికి పడిపోయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ నివేదిక తెలిపింది. 25 సంవత్సరాల లోపు వయసు ఉన్న నిరుద్యోగులు పట్టణాల్లో 45.98 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 43.79 శాతం మంది ఉన్నారు. బీజేపీ ప్రభుత్వానికి ఆర్థిక విధానం కంటే మతతత్వ ఎజెండా ప్రధాన అంశం. గత పది సంవత్సరాల పాలన కాలంలో ప్రజల మధ్య మత విభజన తీసుకురావడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ, మణిపూర్‌లలో అల్లర్లు, ఉమ్మడి పౌరస్మృతి, అయోధ్యలో రామాలయం ఇలా అన్నింటిలోనూ మతతత్వ ఎజెండా ను అమలు చేశారు. కేవలం మతతత్వ విధానాలు అమలు చేస్తే విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు బిజెపిని బలపరచవు. అందుకే ఆర్థిక విధానాల్లో ఈ కంపెనీల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తు న్నారు. దేశ యువత, భవిత కంటే కార్పొరేట్ కంపెనీల సేవలో పునీతమ వుతున్నారు. లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తు న్నారు. వీటన్నింటి గురించి ఆలోచించకుండాయువత దృష్టిని మళ్ళిం చడానికి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారు. ఎన్నికల ముందు విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, ఉపాధి , నీరు, పర్యావరణం, హక్కులు, జీవనశైలి, సంస్కృతి, కళలు అన్నీ తుచ్ఛమైనవి. వార్త పత్రికలూ, ప్రచార సాధనాలు ఎన్నికలకు ఆరు నెలలు ముందుగా ప్రజలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి పనికిమాలిన వార్తలకు ప్రాధాన్యమిస్తుంటారు. పది సంవత్సరాల క్రితం ఇతర దేశాల్లో ఉన్న నల్ల డబ్బు తెచ్చి ఒక్కో మనిషికి 15 లక్ష లు ఇస్తానన్న సంగతి బీజేపీ మరచిపోయింది. సమాన విద్యావకాశాలు లేని నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి కాషాయీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణకు పెద్ద పీట వేస్తున్నారు. ఒక్కటంటే ఒక్క పరిశోధన సంస్థను స్థాపించింది లేదు, కేంద్ర విశ్వవిద్యాలయాలలో, పేరెన్నిక గల సంస్థలలో ఉద్యోగ క్షీణత నలభై శాతం దాటింది. రాజ్యాంగం నుండి లౌకికవాదాన్ని తొలగిస్తారన్న భయాన్ని తొలగించలేదు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం, 67 ఏళ్ళ అప్పులు 55 లక్షల కోట్లు ఐతే మోడీ ఒక్కరే చేసిన అప్పులు 80 లక్షల కోట్లు. పెట్రోల్ ధర రూపంలో దోచుకున్న 26 లక్షల కోట్లు గురించి, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వసూలు చేసిన 6900 కోట్ల గురించి గోప్యత పాటిస్తారు. వ్యాపారస్తులు, కార్పొరేట్లు ఎగవేస్తున్న ఆదాయపు పన్ను గురించి చట్టసభలలో చర్చలేదు. కరోనా ప్యాకేజీ 20 లక్షల కోట్లు, పీఎం కేర్స్ ఫండ్ కు వచ్చిన విరాళాల గురించి ఎనిమిది వేల కోట్లతో విమానానికి తగలేయడం, కార్పొరేటు ప్రైవేటు ఆసుపత్రులు కరోనా టైంలో 6 లక్షల కోట్ల దోపిడి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. మూతపడుతున్న లక్షల ప్రభుత్వ రంగ సంస్థల గురించి ఏనాడూ చింతించలేదు. హిడెన్ బర్గ్ రిపోర్టు ద్వారా గత సంవత్సరం స్టాక్ మార్కెట్లో సామాన్య మదుపరుల ఆస్తి లక్షల కోట్లు ఆవిరైపోయిన పట్టించుకోలేదు. ఇరవై లక్షల కోట్లు కార్పొరేట్ ఎగవేత దారుల రుణాలను మాఫీ చేయడం, అదానీ ఆస్తులు పది సంవత్సరాలలో 26 రెట్లు పెరగడం, కరోనా సమయం లో అంబానీ ఆస్తి గంటకు 90 కోట్లు పెరగడం చూస్తుంటే మోడీ ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాడో అర్థం అవుతుంది. గిట్టుబాటు ధరలు లేక ప్రతిరోజు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న చీమ కుట్టినట్లు లేకుండా రోజు రాష్ట్రాల వెంట తిరుగుతూ పూటకొక డ్రెస్ మార్చి 400 కి పైగా సీట్లు వచ్చేందుకు మాకు ఓట్లు వేయండి అని అభ్యర్థిస్తున్నారు. మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టడానికి బదులు వెలుగులోకి వస్తున్న పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని కనుగొనాలని విద్యావేత్తలు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు . నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఉద్యమించడమంటే కార్పొరేట్, మతతత్వ ఎజెండాల సమ్మిళితంగా ఉన్న బిజెపి ఓడించడానికి సిద్ధం కావడమే తక్షణ పరిష్కారం.

# ఎన్నికల్లో మద్యం డబ్బే హవా?

■ ప్రజాస్వామ్య విలువలు మత్తులో ■ ఆంక్షలు తుంగలో తొక్కి యదేచ్ఛగా రవాణా ■ షెడ్యూల్ కు ముందే 4,500 కోట్ల నగదు స్వాధీనం ■ అయినప్పటికీ ఏమాత్రం జంకని రాజకీయ పార్టీలు ■ నిరంతరం పోలీసులు పర్యవేక్షించినా పట్టించుకోని నేతలు ■ మద్యం డబ్బుతో రాజ్యాంగ విలువలు కనుమరుగు ■ ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకం

విద్య వెంకట్,
తెలంగాణ బ్యూరో 9391618181

దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికలు గాడి తప్పుతున్నాయి. రాజకీయ పార్టీల నేతలు పేరుకు ఎన్నో నీతి మాటలు వల్లించినా తీరుకు మాత్రం మద్యం పారిస్తూ ప్రజాస్వామ్య విలువలను మత్తులో ముంచేస్తున్నారు.చెప్పడానికే శ్రీరంగనీతులు కానీ,.. మేం పాటించ మన్న రీతిలో ఎలక్షన్ రూల్స్‌ని గాలికొదిలేస్తున్నారు నేతలు. దేశంలో మనీ, మద్యం, మాదకద్రవ్యాల పాలిటిక్స్ ఓ రేంజ్‌లో నడుస్తున్నాయి. వేలకోట్లల్లో పట్టుబడ్డ సొత్తే ఇందుకు సాక్ష్యం. అవును%% ఎన్నికల కోడ్ ఉన్నా%% ఎవరెన్ని ఆంక్షలు పెట్టినా లెక్క చేయకుండా జనాన్ని ప్రలోభ పెట్టి ఓట్లు దండుకునే పనిలో పడ్డాయి రాజకీయ పార్టీలు. ఎన్ని అడ్డదారులు తొక్కినా ఫర్వాలేదు. ఎన్ని కోట్లయినా లెక్కలేదు గెలిస్తే చాలంటున్నారు. అందుకే లోక్‌సభ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా



వేల కోట్లల్లో నగదు, మద్యం, డ్రగ్స్ పట్టుబడ్డాయి. యావత్ దేశమే విస్తుపోయేలా తొలి దశ పోలింగ్ జరగకముందే 4 వేల 650 కోట్ల నగదును పట్టుబడటం.. అదీ రోజుకు సగటున 100 కోట్లు అని లెక్కతేలడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిన లెక్కల ప్రకారం.. మార్చి 1వ తేదీ నుంచి ఈ నెల 15 వరకు దేశవ్యాప్తంగా 45 రోజుల వ్యవధిలో 4 వేల 650 కోట్ల విలువైన డబ్బు, మద్యం, ఇతర తాయిలాలు, మాదకద్రవ్యాలను సీజ్ చేసినట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో నగదు 395.39 కోట్లు కాగా, బంగారం, వెండి వంటి విలువైన లోహాల రూపంలో 562.10 కోట్లు పట్టుబడింది. అలాగే 489.31 కోట్ల విలువ చేసే 3.58 కోట్ల లీటర్ల మద్యం కూడా పట్టుపడింది.

ఇక పట్టుబడిన వాటిలో సింహభాగం డ్రగ్స్‌దే. సీజ్ చేసిన మొత్తం 4 వేల 658.16 కోట్లలో మాదక ద్రవ్యాల వాటానే 45 శాతం వరకూ ఉంది. అధికారులు జరిపిన తనిఖీల్లో మొత్తం 2 వేల 68.85 కోట్ల విలువ చేసే డ్రగ్స్ దొరికాయి. 2019 ఎన్నికల సమయంలో ఒక వేయి 279.9 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇక టివిలు, ఫ్రిజ్‌లు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో ఒక వేయి 142.49 కోట్ల దాకా పట్టుబడ్డాయి. 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇదే అత్యధిక మొత్తం అని ఈసీ పేర్కొంది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో 3 వే 475 కోట్లకు పైగా పట్టుబడింది. అప్పటితో పోలిస్తే ఇది 34 శాతం అధికమని తెలిపింది. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీ నం చేసుకోగలిగామని ఈసీ తన ప్రకటనలో తెలిపింది. ఇక దేశవ్యాప్తంగా ఇప్పటివరకు వివిధ రూపాల్లో పట్టుబడిన 4 వేల 658.16 కోట్లలో రాజస్థాన్ నెంబర్ 1 స్థానంలో ఉంది. మొత్తం 778.52 కోట్లు స్వాధీనం చేసుకోవడంతో రాజస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక 605 కోట్లతో గుజరాత్ రెండో స్థానంలో ఉండగా%% 460.8 కోట్లతో ఆ తర్వాత స్థానంలో తమిళనాడు నిలిచింది.

(తరువాయి రేపటి సంచికలో)

## సూచీలకు వరుస నష్టాలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో సాయంత్రానికి నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా వడ్డీ రేట్ల కోతపై ఆశలు క్షీణించడం, మధ్యప్రాశ్చంలో ఘర్షణ వాతావరణం వంటి కారణాలు సూచీలను పడేశాయి. ఉదయం సెన్సెక్స్ 73,183.10 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,473.05 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో ఒక్కసారిగా పతనమైంది. ఇంట్రాడేలో గరిష్ఠాల నుంచి దాదాపు వెయ్యి పాయింట్ల మేర క్షీణించింది. చివరికి 454.69 పాయింట్ల నష్టంతో 72,488.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 152.05 పాయింట్ల నష్టంతో 21,995 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.55గా ఉంది.

సెన్సెక్స్‌లో నెస్లే ఇండియా, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. భారతీ ఎయిర్‌టెల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ ధర 86.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### యుపిపిఎస్‌సి ఫలితాల్లో
## అన్ అకాడమీ అత్యుత్తమ ప్రతిభ

దేశంలో అతిపెద్ద లెర్నింగ్ యాప్ అన్ అకాడమీ. ప్రతీ ఏటా నిర్వహించే ఎన్నో పోటీ పరీక్షల్లో అన్ అకాడమీ అభ్యాసకులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. అదే విధంగా ఈ ఏడాది కూడా యుపిపిఎస్‌సి ఫలితాల్లో అన్ అకాడమీ అభ్యాసకులు సత్తా చాటారు. ప్రతిభను పెంపొందించడం, పోటీ పరీక్షలలో అభ్యాసకులు అత్యుత్తమ ప్రతిభను వెలికితీసి వారికి ఉన్నతమైన భవిష్యత్ ను అందించాలన్న అన్ అకాడమీ నిబద్ధత ఈ విజయం ద్వారా మరోసారి సాకారం అయ్యింది. ఇటీవల ముగిసిన యుపిపిఎస్‌సి పరీక్షలో, అన్ అకాడమీ అభ్యాసకులు అసాధారణమైన ప్రతిభను చూపారు. ఆలిండియా ర్యాంకుల్లో మొదటి (01) ర్యాంక్ సాధించారు ఆదిత్య శ్రీవాస్తవ (ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ లెర్నర్). అలాగే ఎయిర్ 03 సాధించిన డోనూరు అనన్య రెడ్డి (ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ లెర్నర్), ఎయిర్ 06 సాధించిన సృష్టి దాబాస్ (ఇంటర్వ్యూ గైడెన్స్ ప్రోగ్రామ్) మరియు ఎయిర్ 09 సాధించిన నౌషీన్ (ఆన్‌లైన్ లెర్నర్) టాప్ 10లోపు ర్యాంకుల్లో ఉన్నారు.

## సీడ్ ఫండింగ్ పొందిన ఫిన్‌టెక్ స్టార్టప్ పేయిన్‌స్టాకార్డ్




హైదరాబాద్ : బిల్లు చెల్లింపులను సులభతరంగా, లాభదాయకంగా మార్చే ' యాప్ పేయిన్‌స్టాకార్డ్ భారీ పెట్టుబడులను విజయవంతంగా సమీకరించింది. ఫండింగ్ రౌండ్ లో ప్రముఖ వ్యాపార ప్రముఖులు పిసి దొరస్వామి మరియు శ్రీమతి సంధ్యారాణి మద్దిపాటి పాల్గొన్నారు.

ప్రముఖ బిజినెస్ లీడర్ మరియు బ్రాండిక్స్ ఇండియా భాగస్వామి అయిన శ్రీ పిసి దొరస్వామి, అనుభవం మరియు వ్యూహాత్మక అంతర్దృష్టి యొక్క సంపదను అందిస్తారు. ఇది పేయిన్‌స్టాకార్డ్ ' భవిష్యత్తు కార్యక్రమాలను నడిపించడంలో అమూల్యమైనది. ఆయనతో పాటు మాజీ బ్యాంకర్ నుంచి విజయవంతమైన పారిశ్రామికవేత్త శ్రీమతి సంధ్యారాణి మద్దిపాటి ఉన్నారు. ఆర్థిక రంగంలో ఆమె నైపుణ్యం పేయిన్‌స్టాకార్డ్ ' వినూత్న పరిష్కారాలను మరింత మెరుగుపరు స్తుందని భావిస్తున్నారు. భారత్ లో ఫిన్‌టెక్ స్టార్టప్ల విష్యత్తుపై పైన్స్ కార్డ్ వ్యవస్థాపకులు సాయికృష్ణ ముసునూరు నగేష్ కోటిపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. 350 మిలియన్లకు పైగా యాక్టివ్ పేమెంట్ యూజర్లు 2030 నాటికి 700 మిలియన్లకు చేరుకుంటారని అంచనా వేస్తున్నట్లు వారు భారత మార్కెట్లో విస్తృత సామర్థ్యాన్ని హైలైట్ చేశారు. భారతీయ జనాభాకు అనుగుణంగా మరింత యూజర్ ఫ్రెండ్లీ, ఇన్నోవేటివ్ పేమెంట్ సొల్యూషన్స్ ను ప్రవేశపెట్టడం ద్వారా ఈ విస్తరణను సద్వినియోగం చేసుకోవా లని పేయిన్‌స్టాకార్డ్ ' లక్ష్యంగా పెట్టుకుంది.

శ్రీ దొరస్వామి ఈ పెట్టుబడి గురించి తన ఉత్సాహాన్ని పంచుకున్నారు, పెట్టుబడి పెట్టడం వారి దార్శనికత మరియు బిల్లు చెల్లింపులలో విప్లవాత్మకమైన వారి సాంకేతిక విధానంపై నాకు ఉన్న నమ్మకంతో నడిచే వ్యూహాత్మక నిర్ణయం. పేయిన్‌స్టాకార్డ్ ద్వారా భారతీయఫిన్‌టెక్ ల్యాండ్ స్కేప్ లో వృద్ధి మరియు ఆవిష్కరణలకు అపారమైన అవకాశాలను నేను చూస్తున్నాను. అన్నారు. "ఈ పెట్టుబడి కేవలం ఆర్థిక పెట్టుబడికి సంబంధించినది మాత్రమే కాదు, భారతదేశంలో బిల్లులు చెల్లించే విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే మా దార్శనికతపై బలమైన విశ్వాస పరీక్ష" అని శ్రీ సాయి కృష్ణ ముసునూరు అన్నారు. శ్రీ నగేష్ కోటిపల్లి కొత్త బోర్డు సభ్యులు తీసుకువచ్చే వ్యూహాత్మక అంతర్దృష్టి మరియు అనుభవం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "శ్రీ దొరస్వామి మరియు శ్రీమతి సంధ్య వంటి పరిశ్రమ ప్రముఖులు మా బోర్డులో ఉండటం మా మార్కెట్ పరిధిని నవీకరించడానికి మరియు విస్తరించడానికి మా సామర్థ్యాన్ని బాగా

### అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ లో
## పిజి డిప్లొమా ఇన్ డెవలప్మెంట్ లీడర్షిప్ అడ్మిషన్




హైదరాబాద్: బెంగళూరులోని అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డెవలప్మెంట్ లీడర్షిప్ ప్రోగ్రామ్ కు అడ్మిషన్ లు ప్రారంభమయ్యాయి. ప్రోగ్రామ్ ముఖ్యాంశాలు 11 నెలల పార్ట్ టైమ్ డిప్లొమా ప్రోగ్రామ్ లో పాల్గొనేవారు ప్రోగ్రామ్ లో చేరినప్పుడు వారి ప్రస్తుత పని మరియు ఉపాధిని కొనసాగించడానికి వీలుగా రూపొందించబడింది. ఇది ఆన్-క్యాంపస్ మరియు ఆన్ లైన్ లెర్నింగ్ యొక్క మిశ్రమాన్ని మూడు దశలలో అందిస్తుంది. అభివృద్ధి రంగంలో ఎనిమిది లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల అనుభవం ఉన్న మధ్య స్థాయి నుండి సీనియర్ స్థాయి నిపుణుల కోసం ఈ ప్రోగ్రామ్ రూపొందించబడింది. వారు ఇప్పటికే వారి సంస్థలలో నాయకత్వ పాత్రలలో ఉన్నారు లేదా త్వరలో అలాంటి పాత్రలను స్వీకరించే అవకాశం ఉంది. ఎన్జీవోలు, సామాజిక ఉద్యమాలు, కిందిస్థాయి సంస్థల్లో పనిచేసే వారికి ఇది అందుబాటులో ఉంటుంది. అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డెవలప్ మెంట్ డైరెక్టర్ రిచా గోవిల్ మాట్లాడుతూ.. అభివృద్ధి రంగంలో మిడ్ కెరియర్, సీనియర్ ప్రొఫెషనల్స్ కు ఈ రంగంలో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అభివృద్ధి,ఆలోచనలు మరియు పథం యొక్క విస్తృత అవగాహనలో వారి గొప్ప అనుభవాలను పొందుపరచడానికి ఈ కార్యక్రమం వారికి సహాయపడుతుంది. అభివృద్ధి సంస్థల స్వభావాన్ని మరియు వాటిని నడిపించడానికి ఏమి అవసరమో ప్రతిబింబించడానికి కూడా ఇది వారికి సహాయపడుతుందన్నారు.

## ఎల్‌జి నుంచి ఆయిల్-లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్




, ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారు ఎల్‌జి ఎక్విప్‌మెంట్స్ ఆయిల్-లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ల యొక్క ప్రఖ్యాత ఎల్‌జి సిరీస్ పోర్ట్‌ఫోలియో, %జు+ ూ% (సూపర్ ప్రీమియం)ను ప్రవేశపెట్టింది, ఈ కొత్త మెషీన్‌లు కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో చెప్పుకోదగ్గ పురోగతిని సూచిస్తాయి, కొత్త ఎల్‌జి ఎక్విప్‌మెంట్స్ జీ ఎస్పి యూనిట్లు నిరూపితమైన ఎన్-వి ప్రొఫైల్‌ను కలిగి ఉన్న రీడిజైన్ చేయబడిన రెండు-దశల ఎయిర్‌ఎండ్‌లను కలిగి ఉంటాయి, ఇది కంప్రెషన్ ప్రక్రియను ఆప్టిమైజ్ చేస్తుంది మరియు నిర్దిష్ట విద్యుత్ వినియోగంలో 15% వరకు ఆదా అవుతుంది. తక్కువ-వేగంతో కూడిన ఎయిర్‌ఎండ్‌లు మరియు ప్రతి దశలో తగ్గిన లోడ్‌తో, కాంపోనెంట్ జీవితకాలం పొడిగించబడుతుంది. ఐఈ4 సూపర్ ప్రీమియం మోటార్‌ల ద్వారా మెరుగుపరచబడిన ఈ కంప్రెసర్‌లు పెరిగిన శక్తి సామర్థ్యం కోసం అధునాతన డిజైన్ మరియు సాంకేతికతను అనుసంధానిస్తాయి. న్యూరాన్ 4 ఇండస్ట్రియల్ కంట్రోలర్‌లతో అమర్చబడి, ఈజీ సూపర్ ప్రీమియం మెషీన్‌లు సరైన పనితీరును నిర్ధారిస్తాయి.

## ఎంజి మోటార్ ఇండియా లక్ష్యం 520




, 100 ఏళ్ల చరిత్ర కలిగిన బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ మోరిస్ గ్యారేజెస్ , భారతదేశం అంతటా టైర్ 3 మరియు టైర్ 4 నగరాలు మరియు గ్రామీణ మార్కెట్‌లలో తన నెట్‌వర్క్ విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. యాక్సెసిబిలిటీని మెరుగుపరచడం మరియు కస్టమర్‌లకు బ్రాండ్‌ను మరింత చేరువ చేసే లక్ష్యంతో, కంపెనీ ఈ సంవత్సరం చివరి నాటికి 100 కొత్త టచ్‌పాయింట్‌లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ డీలర్‌షిప్‌లలో ప్రతి ఒక్కటి సరికొత్త మోరిస్ గ్యారేజెస్ మోడల్‌లను డిస్‌ప్లే, డిజిటల్ కాన్ఫిగరేటర్‌లు మరియు ఆఫ్టర్‌సేల్స్ సపోర్ట్‌ను అందిస్తాయి, కస్టమర్‌లకు అతుకులు లేని మరియు లీనమయ్యే అనుభవాన్ని అందిస్తాయి.

, మోరిస్ గ్యారేజెస్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బజ్వా. మాట్లాడుతూ "భారతదేశంలో మా ప్రయాణం యొక్క తదుపరి దశ అయిన ఎంజి 2.0కి మారడం పట్ల మేము థ్రిల్డ్‌గా ఉన్నాము. మేము మార్కెట్‌తో అభివృద్ధి చెందుతున్నప్పుడు, బ్రాండ్ నెట్‌వర్క్‌ను కొత్త ప్రాంతాలకు విస్తరించడం, అతుకులు లేని అమ్మకాలు మరియు అనంతర విక్రయాలకు భరోసా ఇవ్వడం మాకు చాలా అవసరం. మేము ఈ సంవత్సరం 100 కొత్త ఎంజి డీలర్‌షిప్‌లను పరిచయం చేయడానికి కృషి చేస్తున్నాము, ప్రత్యేకించి గ్రామీణ మరియు టైర్ 3 మరియు టైర్ 4 నగరాలకు అనుగుణంగా ఈ కొత్త భూభాగాల్లోని మా కస్టమర్‌లకు మరింత చేరువయ్యేందుకు మేము సంతోషిస్తున్నాము. మనశ్శాంతితో కూడిన ఇష్టమైన ఎంజి కారు, ప్రాప్యతను మెరుగుపరచడంలో మరియు మా విలువైన కస్టమర్‌లకు అత్యుత్తమ అనుభవాలను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అన్నారు.

## నేటి నుంచి ఆహాలో 'మై డియర్ దొంగ' స్ట్రీమింగ్




ఆహా ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరైంది. ఆహాలోని కంటెంట్ ఆడియెన్స్ మనసు దోచుకుంటోంది. అలాంటి ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహాలోకి మరో వినోదభరితమైన చిత్రం రానుంది. అభినవ్ గోమటం, షాలిని కొండేపూడి, దివ్య శ్రీపాద నటించిన 'మై డియర్ దొంగ' ట్రైలర్ ప్రస్తుతం ఆహాలో సందడి చేస్తోంది. సిఏఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఆహా నిర్మించిన ఈ చిత్రానికి షాలిని కొండేపూడి రచన.. దర్శకత్వం బిఎస్ సర్వజ్ఞ కుమార్ నిర్వహించారు. రొమాన్స్, కామెడీ ఇలా అన్ని అంశాలతో తెరకెక్కించిన ఈ మూవీ ట్రైలర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ట్రైలర్‌లో, అభినవ్ గోమటం అల్లరి చేష్టలు, కామెడీ టైమింగ్ అందరినీ నవ్విస్తుంది.

దొంగతో లవ్ స్టోరీనా?.. లవ్ స్టోరీలో దొంగ అనే డైలాగ్‌తో ట్రైలర్ ఆరంభం అయింది. దొంగతో స్నేహం, ప్రేమ చివరకు వీరిద్దరి కథ ఎలా సుఖాంతం అవుతుందనే కాన్సెప్ట్‌తో మై డియర్ దొంగను తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ట్రైలర్ మాత్రం వినోదభరితంగా, యూత్‌కు బాగా నచ్చేలా ఉంది. ఈ చిత్రం ఏప్రిల్ 19 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.

## ధనుకా నుంచి శక్తివంతమైన పురుగుమందు 'లానెవో'



తిరుపతి : ప్రముఖ ఆగ్రోకెమికల్ కంపెనీ ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ రెండు విప్లవాత్మక ఉత్పత్తులు - శక్తివంతమైన పురుగుమందు 'లానెవో' మరియు జీవ ఎరువులు 'మైకోర్ సూపర్' లను విడుదల చేసింది. వ్యవసాయంలో పంటల రక్షణ మరియు దిగుబడి పెంపుదలలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే రీతిలో వీటికి రూపకల్పన చేసింది. జపాన్‌లోని నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్‌తో వ్యూహాత్మక సహకారాన్ని 'లానెవో' సూచిస్తుంది. ఇది ధనుకా యొక్క క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తుంది. రసం పీల్చడం , ఆకు నమిలే పురుగుల నుండి మెరుగైన పంట రక్షణ కోసం వినూత్నమైన పనితీరుతో ద్వంద్వ ప్రయోజనాలను 'లానెవో' అందిస్తుంది. పురుగులు రెసిస్టన్స్ ను తట్టుకునేలా రూపుదిద్దుకోవటాన్ని తగ్గించేలా 'లానెవో' ను తీర్చిదిద్దారు. ఆరోగ్యకరమైన పంటలను మరియు అధిక దిగుబడులను ప్రోత్సహించడానికి ఇది రూపొందించబడింది.

ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ వద్ద అలయన్సెస్ మరియు సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్ష్ ధనుకా తో పాటుగా నిస్సాన్ కెమికల్స్ కార్పొరేషన్‌కు చెందిన సీనియర్ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలకు చెందిన రిటైలర్‌లు, ప్రధానమైన డీలర్‌లకు కొత్త ఉత్పత్తుల ప్రమాణాలు మరియు ప్రయోజనాలను వివరించారు.

## ముగిసిన పీబీ పార్ట్‌నర్స్ శపథ్ 3.0



పాలసీబజార్ పీఓఎస్‌పీ విభాగమైన పీబీ పార్ట్‌నర్స్, ఇటీవల గుర్‌గావ్‌లో జరిగిన తన ఫ్లాగ్‌షిప్ వార్షిక వ్యాపార సమావేశం శపథ్ 3.0ను విజయవంతంగా ముగించామని సగర్వంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం భారతీయ బీమా రంగంలో ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతి మరియు ఆర్థిక చేరికలను పెంపొందించేందుకు పీబీ పార్ట్‌నర్స్ నిబద్ధతను ఆవిష్కరించింది. శపథ్ అనేది పీబీ పార్ట్‌నర్స్‌లో కీలకమైన వాటాదారుల వార్షిక సమావేశం కాగా, ఇది ఏడాది ఎలా గడిచిపోయింది, కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలు, వ్యాపారాన్ని వృద్ధి చేసేందుకు, ఏజెంట్ భాగస్వాముల మధ్య ఆర్థిక చేరికను పెంచేందుకు అనువైన వ్యూహాలను ఈ కార్యక్రమంలో చర్చించారు. పాలసీదారులకు అనుకూలీకరించిన సేవలను, మార్గదర్శకాలను అందించడం ద్వారా పీబీ పార్ట్‌నర్స్ కస్టమర్ పెయిన్- పాయింట్లను ఎలా తగ్గించారోబీ మరియు దానిని ఎలా సమం చేయాలి అనే అంశమై కూడా చర్చించారు.

శపథ్ 3.0 పీబీ పార్ట్‌నర్స్ వ్యాపార పర్యావరణ వ్యవస్థలోని కీలక శక్తులకు ఒక వేదికగా పనిచేసింది. ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు మరియు లీనమయ్యే అనుభవాల శ్రేణి ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆవిష్కారాత్మక వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం, మోటారు మరియు జీవిత బీమాతో సహా వివిధ రంగాలలో పీబీ పార్ట్‌నర్స్ వ్యూహాత్మక కార్యక్రమాలపై విలువైన ఇన్‌సైట్లను అందించేందుకు రూపొందించిన ప్రత్యేక వ్యాపార యూనిట్ సెషన్‌లు ఉన్నాయి. ఈ సెషన్‌లు వినియోగదారుల అనుభవాలను పెంపొందించడం, బీమాను మరింత ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకువెళ్లే లక్ష్యంతో వీటిని నిర్వహించారు

## అలెక్సాలో 2 రెట్లు సమయాన్ని వెచ్చిస్తున్న చిన్నారులు




హైదరాబాద్ : భారతీయ జానపద కథలను వినడం నుండి జంతువుల శబ్దాలను ప్లే చేయడం వరకు, ఇంట్లో అలెక్సాను ఉపయోగించే చిన్న పిల్లలు ఉన్న భారతీయ కుటుంబాలు ఇతర వినియోగదారుల కంటే రెండు రెట్లు ఎక్కువ నిమగ్నమై ఉన్నాయి. చిన్నపిల్లల తల్లిదండ్రులు వారి రోజువారీ తల్లిదండ్రుల పనులను నిర్వహించడంలో మరియు వారి పిల్లలను రైమ్స్, కథలు, గేమ్‌లు, జికె-సంబంధిత ప్రశ్నలు మరియు మరిన్నింటిని అడగడం ద్వారా నిమగ్నమై ఉంచడంలో అలెక్సా సహాయం తీసుకుంటారు. అలెక్సాకు హిందీ, ఇంగ్లీష్ మరియు హింగ్లీష్ భాషలలో సాధారణ వాయిస్ కమాండ్‌లను అందించే సౌలభ్యం మరియు సౌలభ్యాన్ని వినియోగదారులు ఆనందిస్తున్నారు - ఏఐని తల్లిదండ్రులకు మరియు పిల్లలకు తోడుగా మారుస్తుంది.

వైల్డ్ ప్లానెట్ నైపుణ్యం ద్వారా జంతువుల శబ్దాలను ఉత్పత్తి చేయగల అలెక్సా సామర్థ్యం ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని బస్తీలో కోతుల దాడి నుండి 13 ఏళ్ల బాలిక మరియు ఆమె 15 నెలల మేనకోడలిని రక్షించడంలో సహాయపడింది.


## మ్యాక్స్ సైజ్ లేబుల్స్‌లో యూత్ సెంట్రిక్ బ్రాండ్ 'అర్బన్'




న్యూఢిల్లీ దేశంలోని ప్రముఖ ఫ్యాషన్ బహుళజాతి సంస్థ , మ్యాక్స్ ఫ్యాషన్, తమ నూతన బ్రాండ్ మ్యాక్స్ అర్బన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. దేశం లో అభివృద్ధి చెందుతున్న యూత్ మార్కెట్ కోసం ప్రత్యేకంగా ఇది రూపొందించబడింది. ఈ బ్రాండ్ యూత్ మార్కెట్ కోసం శైలి, స్వీయ-వ్యక్తీకరణ మరియు షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుంది, అర్బన్ యొక్క బోల్డ్, ప్రోగ్రెసివ్ సౌందర్య ఉత్పత్తి శ్రేణి నేటి యువత-నమ్మకం, నిరాడంబరమైన మరియు నిర్భయ తత్త్వానికి ప్రతిబింబం! మ్యాక్స్ అర్బన్ నుండి "లవ్ లేబుల్స్" బ్రాండ్ ప్రచారం సైజు మరియు ఫిట్‌కి సాహసోపేత మరియు సాధికారతనిచ్చే విధానాన్ని తీసుకుంటుంది. సాంప్రదాయ సైజు లేబుల్‌లను శాశ్వతం చేయడానికి బదులుగా, ఈ ప్రచారం పూర్తిగా స్వీయ-ప్రేమ మరియు శరీర సానుకూలత యొక్క ధృవీకరణలుగా వాటిని పునర్నిర్వచించే భావనను అందిస్తుంది. ఈ ప్రచార చిత్రం విభిన్నమైన మరియు ఎప్పటికప్పుడు మారుతున్న వ్యక్తుల ఆకారాలు మరియు పరిమాణాలను వేడుక జరుపుకునే కథనాన్ని అనుసరిస్తుంది. కస్టమర్‌లు తమకు సరిగ్గా సరిపోయే దుస్తులను కనుగొనడంలో సహాయపడటం ఈ బ్రాండ్ లక్ష్యం.

మ్యాక్స్ అర్బన్ ప్రెసిడెంట్ - డిప్యూటీ సీఈఓ సుమిత్ చందనా మాట్లాడుతూ , "సైజ్ లేబుల్‌లు చాలా మంది షాపర్లకు , ముఖ్యంగా యువత కు ఆత్మవిశ్వాసం మరియు సానుకూల స్వీయ-ఇమేజీకి మూలంగా ఉంటాయి. మేము మరింత సమగ్రమైన సైజు ల శ్రేణిని అందించడానికి మరియు శక్తినిచ్చే భాషను ఉపయోగించడానికి ప్రయత్నాలు చేసాము. మ్యాక్స్ అర్బన్ వద్ద , మా 'లవ్ లేబుల్స్' క్యాంపెయిన్ సైజ్ ట్యాగ్‌లను స్వీయ-ప్రేమ యొక్క ధృవీకరణలుగా మారుస్తుంది, మీరు ధరించే వాటిపై మీకు నమ్మకం కలిగేలా చేస్తుంది.." అని అన్నారు.

### ఓటు వినియోగంపై
## బంగూర్ సిమెంట్ వినూత్న ప్రచారం




దేశంలోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్ఫూర్తినిస్తూ కొత్త మల్టీ మీడియా ప్రచారాన్ని బంగూర్ సిమెంట్ ప్రారంభించింది. 'ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్' అనే ఈ ప్రచారం, దేశాన్ని మరింత పటిష్టంగా చేయడంలో ప్రతి వ్యక్తి ఓటు యొక్క విలువను వెల్లడిస్తుంది. ఈ ప్రచారం వినూత్నమైనది ఎందుకంటే ఇది ప్రముఖ బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ నటించిన మునుపటి బ్రాండ్ లాంచ్ ప్రచారానికి సీక్వెల్ గా ఇది వచ్చింది. 'ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్' అన్నది ప్రచారంలోని కీలక సందేశం. మీరు పటిష్టమైన ఇంటిని నిర్మించడంలో బంగూర్ సిమెంట్ సహాయం చేసినట్లే, మీరు మీ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా పటిష్టమైన దేశాన్ని నిర్మించడంలో సహాయపడగలరనే సందేశం ఇది అందిస్తుంది. ఈ ప్రచారం గురించి శ్రీ సిమెంట్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ మాట్లాడుతూ, "బంగూర్ సిమెంట్ యొక్క 'ఓట్ సాలిడ్ దేశ్ సాలిడ్' ప్రచారం మరియు 'ఓటు కా వచన్' ప్రతిజ్ఞ మా బ్రాండ్‌లు, ఉత్పత్తులు మరియు నెట్‌వర్క్ ద్వారా సమ్మిళిత వృద్ధితో ప్రగతిశీల దేశాన్ని నిర్మించాలనే మా నిబద్ధతకు ప్రతిరూపం.. " అని అన్నారు

## జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్ మెగా సర్వీస్ క్యాంప్ ఫేజ్-2



జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్, తమ మెగా సర్వీస్ క్యాంప్ యొక్క రెండవ దశను ఏప్రిల్ 19 నుండి ప్రారంభించి జూన్ చివరి వరకు కొనసాగించడానికి సిద్ధమైంది. భారతదేశంలోని 32 డీలర్‌షిప్‌లలో 6250కి పైగా జావా మోటర్‌సైకిళ్లకు సర్వీసింగ్ చేయటం ద్వారా కంపెనీ తమ మొదటి దశ సర్వీస్ క్యాంపు లను మార్చిలో ముగించింది. దాని మెగా సర్వీస్ క్యాంప్ యొక్క రెండవ దశలో, కంపెనీ మెట్రో నగరాలను దాటి దేశవ్యాప్తంగా 32 టైర్- 2 మరియు టైర్- 3 నగరాల్లోకి ప్రవేశించనుంది. మొదటి దశ మాదిరిగానే, మెగా సర్వీస్ క్యాంప్‌ల తదుపరి దశ కూడా 2019-2020 జావా మోటర్‌సైకిళ్ల యజమానులకు సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీ మరియు మోటర్‌సైకిల్ యొక్క వారంటీ స్థితికి పరిమితం కాకుండా ఎంపిక చేసిన భాగాలను ఉచితంగా భర్తీ చేసే అవకాశాన్ని అందిస్తుంది.

జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్ సీఈఓ , ఆశిష్ సింగ్ జోషి మాట్లాడుతూ, " భారతదేశంలోని ఏ ఇతర ఆటోమోటివ్ బ్రాండ్ చేయనటువంటి రీతిలో మొట్టమొదటిసారిగా ప్రారంభించబడిన కార్యక్రమమిది. కస్టమర్ సంతృప్తి మరియు ఉన్నతమైన యాజమాన్య అనుభవాన్ని అందించాలనే బ్రాండ్ అంకితభావాన్ని ఇది నొక్కి చెబుతుంది. టైర్-2 , టైర్-3 మార్కెట్‌లలోకి ప్రవేశించడం ద్వారా, మేము మా విలువైన కస్టమర్‌లకు బ్రాండ్-ఆధారిత సర్వీస్‌ను హైపర్-లోకలైజ్ చేయగలము. జూన్ చివరి నాటికి 10000 కు పైగా మోటరుసైకిల్స్ కు సర్వీస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు.

## ఫోన్‌పే ఫ్యూచర్స్ & ఆప్షన్స్ విభాగం ఆవిష్కరణ

ఫోన్‌పే ఉత్పత్తి అయిన షేర్.మార్కెట్ తన ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ విభాగాన్ని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. ఇంటెలిజెన్స్ లేయర్‌పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, మెరుగైన ట్రేడింగ్ అనుభవాన్ని సులభతరం చేసే కాంప్రెహెన్సివ్ ట్రేడింగ్ టూల్స్, రిసోర్స్‌లను ఇది ఉపయోగిస్తుంది. ఈ నూతన విభాగం ట్రేడర్లకు సాధికారిత కల్పించాలన్న ప్లాట్‌ఫామ్ మిషన్‌లో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచిపోనుందివ్యాపార కార్యకలాపాలను ప్రారంభించిన ఏడు నెలల్లోపే 1.55 మిలియన్ల మంది లైఫ్‌టైమ్ కస్టమర్లను షేర్.మార్కెట్ సంపాదించుకుంది. వీరి ద్వారా ప్రతినెలా 1.4 మిలియన్లకు పైగా ఎంఎఫ్ ఎస్ఐపి లావాదేవీలు చురుగ్గా సాగుతున్నాయి. దీంతోపాటు షేర్.మార్కెట్‌లో 1.5 లక్షల డీమాట్ అకౌంట్లు ఉండగా, 75,000ం యూజర్లకు (డైలీ యాప్ ఎంగేజ్‌మెంట్) ఇంటెలిజెన్స్ యాక్సెస్‌ను షేర్.మార్కెట్ అందిస్తోంది. షేర్.మార్కెట్‌లో ఫ్యూచర్స్ ఆప్షన్స్ సామర్థ్యాలను ప్రవేశపెట్టడం వల్ల ప్లాట్‌ఫామ్ అందించే సౌకర్యాలు మెరుగవుతాయి. ఆప్షన్లను ట్రాక్ చేయడం కోసం కాంప్రెహెన్సివ్ ఆప్షన్ పరంపరను విశ్లేషించే అవకాశమున్నందున మరింత సౌకర్యవంతమవుతుంది. వివిధ సూచీలు, స్టాక్‌లతో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టులను కుదుర్చుకుంటుంది. ఇది ట్రేడర్ ప్రయాణంలో రిస్క్, పరిస్థితి దిగజారకుండా చూసుకోవడం, అలాగే సమర్థవంతమైన పోర్ట్‌ఫోలియో నిర్వహణతో మొత్తం రిటర్న్ ప్రొఫైల్‌ను మెరుగుపరచడంలో కీలక పాత్రను పోషిస్తుంది. అలాగే మరింత ఇంటెలిజెన్స్‌ను ఉపయో గిం చడం కోసం, గ్రీక్స్ చుట్టూ ట్రేడర్ ఫోకస్ చేసిన డేటా పాయింట్లు, అలానే సమర్థవంతమైన మనీ మేనేజ్ మెంట్ వ్యూహం రూపకల్పనను త్వరలోనే తీసుకొస్తుంది.




# శిల్పాశెట్టి దంపతుల ఆస్తుల సీజ్

- బిట్ కాయిన్ పోంజీ కేసులో ఈడీ నోటీసులు
- దాదాపు 98 కోట్ల రూపాయల ఆస్తుల సీజ్

ముంబై ... బాలీవుడ్ నటి శిల్పాశెట్టికి కష్టాలు తప్పడం లేదు. బిట్ కాయిన్ పోంజీ కేసు ఈ దంపతులను వెంటాడుతోంది. ఏడేళ్లుగా ఈ కేసు సాగుతూ వస్తోంది. ఇందులోభాగంగా శిల్పా దంపతులకు చెందిన దాదావు 98 కోట్ల రూపాయల ఆస్తులను సీజ్ చేసింది ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్. ముంబైలో జుహూ ఏరియాలో ప్లాట్, పూణెలోని ఓ బంగ్లా సహా మొత్తం 98 కోట్ల రూపాయల విలువైన స్థిర, చరాస్తులను అటాచ్ చేస్తూ నోటీసులు ఇచ్చింది ఈడీ. ముంబైకి చెందిన వేరియబుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2017లో బిట్ కాయిన్ పోంజీ స్కీమ్ను ఏర్పాటు చేసింది. ఇందులో పెట్టుబడిపెడితే నెలకు 10శాతం లాభాలు వస్తాయన్నది అందులోని లోగుట్టు. దీని ద్వారా మల్టీలెవన్ మార్కెటింగ్ పద్దతిలో అమాయకుల నుంచి దాదావు 6 వేల 600 కోట్ల రూపాయల వరకు వసూలు చేశారు శిల్పాశెట్టి దంపతులు.

మొదట్లో లాభాలు వచ్చినట్టు చూపించారు. చివరకు అసలు మోసం బయటపడింది. సంస్థ ప్రమోటర్లపై ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేయగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీనికి మాస్టర్ మైండ్ అమిత్ భరద్వాజ్ నుంచి శిల్పా భర్త రాజ్కుంద్ర 285 బిట్ కాయిన్స్ తీసుకున్నట్లు ఈడీ పేర్కొంది. అంతేకాదు ఉక్రెయిన్లో ఓ మైనింగ్ ఫామ్ను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసినట్టు ప్రస్తావించింది. ప్రస్తుత ఆయన వద్దనున్న బిట్ కాయిన్స్ విలువ మార్కెట్ ప్రకారం 150 కోట్ల రూపాయలుగా పేర్కొంది. ఈ క్రమంలో ఆస్తులను అటాచ్ చేసింది ఈడీ. ఈ కేసు మాత్రమే కాదు శిల్ప భర్త రాజ్కుంద్రపై మరో కేసు ఉంది.

సినిమాల పేరిట యువతులను బలవంతం చేసి అశ్లీల వీడియోలు షూట్ చేయించారనే ఆరోపణల నేపథ్యంలో ఆయనపై గతంలో పోలీసులు కేసు నమోదు చేశారు. కొద్దిరోజులపాటు జైలులో ఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కుంద్రా తన పేరిట ఉన్న ఆస్తులను తన వైఫ్ శిల్పాశెట్టి పేరు మీదగా ట్రాన్స్ఫర్ చేసినట్టు తెలుస్తోంది. మరి రాబోయే రోజుల్లో ఈ కేసు ఇంకెన్ని మలువులు తిరుగుతాయో చూడాలి.

# ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి



### ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దన్న సుప్రీం

డిల్లీ: ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్పై అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫామ్స్ తరవున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృాష్టికి తీసుకెళ్లారు. కాసర్గోడ్లో మాక్ ఓటింగ్ జరిగింది. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే భాజపాకు అదనంగా ఓట్లు వచ్చాయి అని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఇది ఎన్నికల ప్రక్రియ. ఇందులో పవిత్రత అవసరం. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలకు గురి కాకుండా చూసుకోవాలి అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనంతరం పారదర్శక ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఈసీని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది. ప్రస్తుతం దీనిపై వాదనలు కొనసాగుతున్నాయి. దీనిపై గత మంగళవారం కూడా కోర్టు విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఆ సమయంలో రహస్య బ్యాలెట్ పద్ధతి వల్ల ఎదురయ్యే సమస్యలను ప్రస్తావించిన న్యాయస్థానం పిటిషనర్లపై ఒకింత అసహనం వ్యక్తం చేసింది. విదేశాలతో మన ఓటింగ్ ప్రక్రియను పోల్చి తక్కువ చేయొద్దని సూచించింది.ఓ ఓటర్ తన ఓటు సరైన అభ్యర్థికే నమోదైందా లేదా అన్నది వెరిఫై చేసుకోవచ్చు. ఓటు వేసినప్పుడు ఓ పేపర్ స్లిప్ ప్రింట్ అవుతుంది. దాన్ని ఓ సీల్డ్ కవర్లో ఉంచుతారు. ఎప్పుడైనా లెక్కింపు విషయంలో వివాదం తలెత్తితే వాటిని తెరిచి ఈవీఎమ్తో వెరిఫై చేస్తారు. అయితే...ఇప్పుడు కేవలం ఎంపిక చేసుకున్న ఈవీఎమ్లలోనే ఈ వెరిఫికేషన్ చేస్తున్నారు. చాలా రోజులుగా దీనిపైనే వివాదం కొనసాగుతోంది. ఈవీఎమ్ ప్రక్రియలో ఓటింగ్పై ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి ప్రతిపక్షాలు. అందుకే ప్రతి ఓటునీ క్రాస్ వెరిఫై చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# కాషాయ పార్టీ కుట్ర

- ఒకే భాష, ఒకే చరిత్ర పేరుతో వివాదాలు
- ఒకే భాషను రుద్దాలని బీజేపీ కోరుకుంటోంది
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



కన్నూర్ : దేశ ప్రజలపై ఒకే చరిత్ర, ఒక జాతి, ఒకే భాషను రుద్దాలని బీజేపీ కోరుకుంటోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. కేరళలోని కన్నూర్లో లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జరిగిన ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. భారత్ వైవిధ్యతను కాంగ్రెస్, యూడీఎఫ్ ఆమోదిస్తాయని, తాము భిన్న భాషలను, భిన్న సంస్కృాతులను, భిన్న చరిత్రను గౌరవిస్తామని చెప్పారు. దేశ ప్రజల భిన్నమైన భావాలను గుర్తెరిగి అంగీకరిస్తామని అన్నారు. ఉదాహరణకు కేరళ నుంచి మళయాళాన్ని తొలగిస్తే రాష్ట్రంలోని మహిళ తన పిల్లలకు ఈ భూమి గొప్పతనం గురించి ఎలా వివరించగలదని రాహుల్ ప్రశ్నించారు. అందుకే భిన్న భాషలు, సంస్కృాతులు, చరిత్రను తాము ఆమోదిస్తామని వివరించారు. ఇందుకు విరుద్ధంగా కాషాయ పార్టీ భిన్న మతాలు, భాషలు, సంస్కృాతుల మధ్య చిచ్చు రేపి రాజకీయ లబ్ధికి పాకులాడుతోందని విమర్శించారు.

# రేపటి నుంచి రేవంత్ జిల్లాల పర్యటన



### వంశీచంద్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపటి నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. కేరళ ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెండు రోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించారు. ఈ సాయంత్రం ఆయన హైదరాబాద్ కు చేరుకోనున్నారు. రేవు మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో ఆయన పాల్గొంటారు. కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడతారు. రేవు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. 20న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 20వ తేదీ సాయంత్రం కర్ణాటక ప్రచారంలో పాల్గొంటారు. 21న భువనగిరిలో చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొంటారు. 22 ఉదయం ఆదిలాబాద్ సభ, 23న నాగర్ కర్నూల్ లో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారు. 24 ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో ప్రసంగిస్తారు. మరోవైపు కేరళ పర్యటనలో వయనాడ్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీకి మద్దతుగా రేవంత్ ప్రచారాన్ని నిర్వహించారు. కాబోయే ప్రధాని రాహుల్ అని రేవంత్ జోస్యం చెప్పారు.

## చైనా ముందే కాలుమోపితే
# జాబిల్లిపై ఆక్రమణలే

### నాసా అధిపతి వ్యాఖ్యలు



వాషింగ్టన్: చైనా అంతరిక్ష కార్యక్రమాలపై అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసా అధిపతి బిల్ నెల్సన్ అనుమానాలు వ్యక్తం చేశారు. డ్రాగన్ తన అంతరిక్ష కార్యక్రమాలను రహస్యంగా ఉంచుతోందని, అక్కడ తన సైనిక ఆపరేషన్లను దాచిపెడుతోందని చట్టసభ సభ్యులకు వెల్లడించారు. ఐరాసలో భారత్కు వీటో అధికారం.. మస్క్ ప్రతిపాదనపై అమెరికా స్పందనిదే.. దశాబ్దకాలంగా ఈ రంగంలో చైనా అసాధారణ ప్రగతి సాధించింది.

అదంతా ఎంతో రహస్యంగా సాగింది. పౌర కార్యక్రమాల ముసుగులో మిలిటరీ ప్రాజెక్టులను చేపట్టిందని భావిస్తున్నాం. అయితే అమెరికా కూడా దీటుగానే ఈ రేసులో ఉన్నది. చంద్రుడిపైకి వెళ్లడం ప్రస్తుతం మాపై ఉన్న బాధ్యత. చైనా అక్కడకు ముందుగానే వెళ్తే..ఇది మా ప్రదేశం, మీకు స్థానం లేదనే అవకాశం ఉంది.

ఈ రంగంలో దూసుకెళ్లేందుకు చైనా బడ్జెట్లో భారీ కేటాయింపులు చేస్తోందని మనం గమనించాలి. అన్నింటికి సిద్ధంగా ఉండటం మంచిదని భావిస్తున్నా అని కాంగ్రెస్కు వెల్లడించారు. 2025 ఏడాదికి నాసా బడ్జెట్ కేటాయింపుల అంశంలో భాగంగా అమెరికా ప్రతినిధుల సభకు చెందిన కమిటీ ముందు ఆయన హాజరయ్యారు. దానిలో భాగంగానే తన ఆందోళనలను వెలిబుచ్చారు. ఇదిలాఉంటే.. చంద్రుడిపై శాశ్వత నివాసానికి పునాదులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఆర్టెమిస్ ప్రాజెక్టును చేపట్టింది. దీని ద్వారా సుమారు 50 ఏళ్ల తర్వాత జాబిల్లిపై మనిషిని పంపనుంది. ఇప్పటికే ఆర్టెమిస్-1 నింగిలోకి దూసుకెళ్లగా.. రానున్న రోజుల్లో ఆర్టెమిస్-2, 3లను ప్రయోగించనుంది.

# సికింద్రాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్కు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృాథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలియదన్నారు.తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పని చేశానని భావిస్తేనే ఓటేయండి.. పనిచేయలేదు అనుకుంటే ఓటు వేయొద్దన్నారు. తన పార్టీ సహకారం, కార్యకర్తలు, ప్రజల కృాషితోనే తాను గెలిచానని అన్నారు. మరోసారి సికింద్రబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. మరోసారి తనను ఆశీర్వదించి సికింద్రాబాద్ ఎంపీగా గెలిపించాలని కిషన్రెడ్డి కోరారు.

# త్వరలో భారత్‌లో టెస్లా కార్ల ప్లాంట్



- త్వరలో భారత్ రానున్న టెస్లా అధినేత
- మోడీతో ఎలాన్ మస్క్ భేటి చాన్స్
- భారత్‌లో 2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవకాశం
- ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న టెస్లా బృందాలు
- మూడు రాష్ట్రాల్లో ప్లాంట్‌ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు నివేదిక

న్యూఢిల్లీ... ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్కో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటి కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదావు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు టెస్లా బృాందాలు భారత్ లోని పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నాయి. తాజాగా ఈ బృాందాలు మూడు రాష్ట్రాల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు సంస్థకు నివేదించినట్లు తెలుస్తోంది.

ప్లాంట్ల ఏర్పాటు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలను సూచించినట్లు సమాచారం. వీటిని ఏర్పాటు చేసే ప్రాంతాలపై కూడా వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ లో ఈవీ తయారీలో టాటా గ్రూప్ టాప్ లో ఉంది. అయితే గతేడాది దేశంలో ఈవీల అమ్మకాలు కేవలం 3 శాతం మాత్రమే. కాగా, భారత్ మాత్రం 2030 నాటికి దేశంలో వీటి అమ్మకాలను 30 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అమెరికా, చైనాలో టెస్లా కార్ల అమ్మకాలు నెమ్మదించడంతో మస్క్ చూపులు.. అభివృాద్ధి బాటలో దూసుకుపోతున్న భారత్ పై పడ్డాయి. దీంతో గత కొన్నేళ్లుగా టెస్లా అమ్మకాలను భారతీయ మార్కెట్లోకి ప్రవేశ పెట్టాలని మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఇతర దేశాల్లో తయారై భారత్ లోకి దిగుమతి చేస్తే భారీగా వాటిపై సుంకాలను విధిస్తోంది. దీంతో భారత్ లోకి టెస్లా కార్లను దిగుమతి చేయకుండా.. సొంతంగా ఇక్కడే ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెస్లా ప్లాన్స్ చేస్తోంది. దీనిలో భాగంగానే మస్క్.. ప్రధాని మోదీతో భేటి కానున్నారు. వచ్చే సోమవారం వీరిద్దరూ సమావేశమై.. 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు గురించి చర్చించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్టర్ ద్వారా తెలిపారు.

# భువనగిరిలో గెలిస్తే కిక్కే వేరు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎక్కడో గెలిస్తే కిక్కు ఏముందని.. భువనగిరిలో గెలిస్తేనే కిక్కు అని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగొడులో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ పదేళ్ళు పాలించి అప్పుల రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కాళ్ళ దగ్గర తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళా తమ గురించి మాట్లాడేది అంటూ విరుచుకుపడ్డారు. పదవుల కోసం కోట్లాడే వాళ్లం కాదన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు కండువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని కాదు తనను చూసి ఓటేశారని చెప్పారు. భువనగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లేవన్నారు. రేవంత్ రెడ్డి చాలా తెలివిగా వ్యహరించారని.. వాళ్ళ శిష్యుడికి టిక్కెట్ ఇచ్చి నాకు ఇన్‌చార్జ్ ఇచ్చిండు.. కేసీఆర్‌కు మొగుడు అంటే రేవంత్ రెడ్డి అని నేను ఒప్పుకుంటున్నా అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. . ఏడు నియోజకవర్గాల్లో ఎక్కువ మెజార్టీ కోసం ఇదే నా ఛాలెంజ్.. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ వచ్చిన ఆ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు పక్కా అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# అవినీతి పరుల అడ్డా బిజేపి



- బీజేపీకి 150 సీట్లు కూడా రావు..
- ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోతుంది..
- మోడీ అవినీతికి బిజెపి ఛాంపియన్
- దోపిడీ, అబద్ధాలు కాషాయ పార్టీ గుర్తింపు

లక్నో : లోక్సభ ఎన్నికల్లో బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని.. 150 కంటే ఎక్కువ సీట్లు రావని ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకులు అఖిలేష్ యాదవ్ అధికార పాలనపై విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీ అవినీతికి ఛాంపియన్ అని.. దోపిడీ, అబద్ధాలు కాషాయ పార్టీ గుర్తింపుగా మారాయని అన్నారు. ఘజియాబాద్లో నిర్వహించిన ఉమ్మడి ప్రెస్ మీట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. పశ్చిమాన ఘజియాబాద్ నుంచి తూర్పున ఘాజీపూర్ వరకు బీజేపీని ఇండియా కూటమి తుడిచిపెడుతుందని సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. బీజేపీ తీరుతో దేశంలోని రైతులు విసిగిపోయారని అన్నారు. ఇండియా కూటమి ప్రజల్లో కొత్త ఆశలను కలిగిస్తోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించారని.. అందుకు తగ్గట్టుగా ఇండియా కూటమి పార్టీలు కనీస మద్దతు ధర హామీ ఇస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో రైతుల ఆదాయం పెరిగితేనే పేదరికం నిర్మూలన జరుగుతుందని అన్నారు. అవినీతిపరులందరి అడ్డాగా బీజేపీ మారిందని.. అవినీతిపరులను తమ పార్టీలోకి తీసుకోవడమే కాకుండా అవినీతిపరులు సంపాదించిన సొమ్మును కూడా తమ వద్దే ఉంచుకుంటున్నారని.. దోపిడీ, అబద్ధాలు బీజేపీకి గుర్తింపుగా మారాయన్నారు. ఉద్యోగాల విషయంలో బీజేపీ చేసిన వాగ్దానాలన్నీ అబద్ధాలేనని ఎస్పీ అధినేత ఆరోపించారు. 15 రోజుల క్రితం బీజేపీకి 180 సీట్లు వచ్చే అవకాశం ఉండేది.. కానీ అది ఇప్పుడు 150 పడిపోయిందని రాహుల్ గాంధీ అన్నారు. ఏప్రిల్ 26న జరగనున్న రెండో దశ పోలింగ్లో బీఎస్పీ మాజీ ఎంపీ, ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి డానిష్ అలీ మళ్లీ ఎన్నికవ్వాలని కోరుతున్న అమ్రోహాలో రాహుల్, అఖిలేష్ తొలిసారి ఇద్దరు కలిసి ప్రచారంలోకి దిగనున్నారు. ఎలక్టోరల్ బాండ్లను పారదర్శకత కోసం తీసుకొచ్చామని, అయితే అది ఫ్లాప్ షోగా ముగిసిందని మోదీ సుదీర్ఘమైన స్క్రిప్టెడ్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ వివరణలు నిజమైతే, ఎలక్టోరల్ బాండ్లను సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసిందనే ప్రశ్న మిగిలిపోతుందని ఆయన అన్నారు.

# దుబాయ్‌లో భారీ వర్షాలు

- హెల్ప్‌లైన్ నెంబర్లు విడుదల చేసిన దౌత్య కార్యాలయం
- ఏడున్నర దశాబ్దాలుగా ఎన్నడూలేని భారీ వర్షాలు కురవడంతో స్తంభించిన జనజీవనం
- విమానాశ్రయాల్లోనే ఉండిపోయిన వేలాదిమంది ప్రయాణికులు



భారీ వర్షాలతో దుబాయ్ అతలాకుతలమైంది. ఏడున్నర దశాబ్దాలుగా ఎన్నడూలేని భారీ వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించింది. వేలాదిమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే ఉండిపోయారు.

ఈ క్రమంలో దుబాయ్లో చిక్కుకున్న భారతీయుల కోసం అక్కడి దౌత్య కార్యాలయం హెల్ప్ లైన్ నెంబర్లను విడుదల చేసింది.

దుబాయ్లో ఎవరైనా చిక్కుకుపోతే +971501205172, +971569950590, +971507347676, +971585754213 నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలిపింది. విమానాశ్రయంలో చిక్కుకుపోయిన ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులతో మాట్లాడినట్లు తెలిపింది. అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరువుతున్నట్లు తెలిపింది. భారత్లోని తమ కుటుంబ సభ్యులతో ప్రయాణికులు మాట్లాడుకునేందుకు సదుపాయాలు కల్పించినట్లు తెలిపింది. దుబాయ్లో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ హెల్ప్ లైన్ నెంబర్లు కొనసాగుతాయని వెల్లడించింది.

# బీజేపీ తీరు గర్హనీయం




తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీజేపీ కి ఐదు వందల కోట్లు ఇచ్చినందుకే అరెస్టయిన అరబిందో డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డికి బెయిల్ మంజూరైందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాండ్ల విషయంలో బీజేపీ సమర్ధించుకుంటున్న తీరు గర్హనీయమన్నారు. అవినీతి డబ్బు పార్టీలకు వస్తే అది నీతివంతంగా మారిపోతుందా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ గెలువు ఖాయమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు బీజేపీ సహకరించలేదన్నారు.

తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చిందో చెప్పాలని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వేములవాడ, కొండగట్టు ప్రసాదం స్కీం కింద ఒక్క రూపాయి అయినా ఆయిన తీసుకు వచ్చారా అని ప్రశ్నించారు. రాముడి పేరు మీద రాజకీయం చేస్తున్నారని పొన్నం మండిపడ్డారు. రాముడిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఒకవేళ తాను రాముడి గురించి తప్పుగా ఏమైనా మాట్లాడినట్టు బీజేపీ ఎంపీ బండి సంజయ్ నిరూపిస్తే తాను సజీవ దహనానికి సైతం సిద్ధమన్నారు. తాము రాముడిని ఆరాధిస్తాం కానీ రాజకీయాలు చేయబోమని తెలిపారు. తెలంగాణలో ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పొన్నం వ్యాఖ్యానించారు.

# ఏ క్షణమైనా రేవంత్ సర్కారు కూలుతుంది

- రేవంత్ సర్కారు మనుగడ కష్టమన్న కెసిఆర్
- బీజేపీ తెరవెనుక కూల్చే యత్నాలు చేస్తోందని వ్యాఖ్యలు
- వందకుపైగా సీట్లున్నప్పుడే మమ్మల్ని కూల్చే కుట్ర చేసింది
- ఇప్పుడెందుకు బీజేపీ ఆగుతుందన్న కెసిఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కెసిఆర్ సంచలన విషయాలు బయట పెట్టారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ సర్కారు మనుగడ కష్టమేనన్నారు. తన వాదనకు కొన్ని ఉదాహరణలను ముందుంచారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ కు కనీసం ఎనిమిది సీట్లు వస్తాయన్నారు కెసిఆర్. రేవంత్ సర్కారుకు ముందుంది ముసళ్ల పండగే అన్న సంకేతాలిచ్చారు కెసిఆర్.

పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్ళిన వారు బాధపడుతున్నారు. ఓ కీలక సీనియర్ నేత నన్ను సంప్రదించారు. 104 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే బిజెపి వాళ్ళు ప్రభుత్వానికి కూల్చడానికి కుట్రలు చేశారు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్‌ను బిజెపి వాళ్లు బతకనిస్తారా? అని ప్రశ్నించాడు.

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్‌కు అధికారం వచ్చింది కదా అని బిఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్‌లోకి వెళ్తే ఇక్కడ అంతా బిజెపి కథ నడుస్తుందని నాతో ఆ నాయకుడు వాపోయాడు అని కెసిఆర్ చెప్పారు.

ఇప్పటికిప్పుడు 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని నన్ను సంప్రదించాడు. కానీ ఇప్పుడే వద్దని నేనే వారించానని కేసీఆర్ చెప్పారు.

# ఏపీ, తెలంగాణకు సాగర్ నీటి విడుదల

- కృష్ణానది యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ
- వేసవిలో తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వేసవిలో తాగునీటి అవసరాల కోసం కృాష్ణానది యాజమాన్య బోర్డు నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 12న జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బోర్డు ఉత్తర్వులు ఇచ్చింది.

నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగర్‌లో 500 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

500 అడుగుల వరకు సాగర్‌లో 14.195 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంది. అందులో ఏపీకి 5.5 టీఎంసీలు కేటాయించారు. మిగిలిన నీరు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగానికి తెలంగాణకు అనుమతిచ్చారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా తాగునీటి అవసరాల కోసమే నీటిని వినియోగించుకోవాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.



# గెలుపే లక్ష్యంగా కేసీఆర్ వ్యూహం

## బీఫాంలను అందజేసిన గులాబీ బాస్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని చవి చూసిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో( 2024) గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలకు అభ్యర్థులు ప్రకటించేశారు కేసీఆర్. గురువారం నుంచి నామినేషన్ల పర్వం షురూ అవడంతో అభ్యర్థులకు బీఫారం ఇచ్చేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు, ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.

ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేయనున్నారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ నివాళులర్పించారు.

కాసేపట్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ బీ ఫారమ్ ఇవ్వనున్నారు. అలాగే ఎన్నికల ఖర్చుల కోసం రూ. 95 లక్షలను గులాబీ బాస్ అందజేయనున్నారు.

**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు వీరే...**

1) ఖమ్మం – నామా నాగేశ్వరరావు 2) మహబూబాబాద్ – మాలోత్ కవిత. 3) నల్లగొండ – కంచర్ల కృష్ణారెడ్డి 4) భువనగిరి – క్యామ మల్లేష్. 5) సికింద్రాబాద్ – పద్మారావు గౌడ్ 6) హైదరాబాద్ – గడ్డం శ్రీనివాస్ యాదవ్ 7) చేవెళ్ళ – కాసాని జ్ఞానేశ్వర్ 8) వరంగల్ – సుధీర్ కుమార్ 9 ) పెద్దపల్లి – కొప్పుల ఈశ్వర్ 10) నాగర్ కర్నూల్ – ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 11) ఆదిలాబాద్ – ఆత్రం సక్కు 12) నిజామాబాద్ – బాజిరెడ్డి గోవర్ధన్ 13) కరీంనగర్ – బోయినపల్లి వినోద్ కుమార్ 14) మెదక్ – వెంకట్రామిరెడ్డి 15) మహబూబ్ నగర్ – మన్నే శ్రీనివాసరెడ్డి 16) మల్కాజ్ గిరీ – రాగిడి లక్ష్మా రెడ్డి 17) జహీరాబాద్ – గాలి అనిల్ కుమార్.



# కాంగ్రెస్ పార్టీ పేదోళ్ల పార్టీ

## కుటుంబ పార్టీ కాదు

● కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం డబ్బుల కోసం పాకులాడే వ్యక్తులు కారు
● భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
● మునుగోడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు,మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ పేదోళ్ల పార్టీ కుటుంబ పార్టీ కాదనీ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం,వ్యక్తులు డబ్బుల కోసం పాకులాడే వ్యక్తులు కాదని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు చాల చైతన్య వంతులని కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రభుత్వ ఏర్పాటుకు జై కొట్టారన్నారు. మాజీ సిఎం కేసీఆర్ కుటుంబ పాలనలో చేసిన పాపాలు ఒక్కొక్కటిగా వెలికి తీయడం ఖాయం అన్నారు. గత ప్రభుత్వ హయంలో చేసిన పాపాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.



లిక్కర్స్ స్కాం లో ఎమ్మెల్సీ కవిత జైలు పాలు అవుతుందని గతంలో ఎన్నో మార్లు చెప్పానన్నారు. నా రాజీనామా వల్లనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. అది గమనించిన మునుగోడు నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. నన్ను ఏ విధంగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారో అదే విధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారంటీని పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ఐదు న్యాయాలు 25 గ్యారంటీలను వివరించాలన్నారు. ఈనెల 21 ఆదివారం నాడు భువనగిరిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కిల్ అవుతానా? కిల్లర్ అవుతానా?

● అని లెక్కలు చూసుకోలేదు ● హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ● అవినీతి కేవలం రాజకీయాల్లోనే కాదు అంతటా ఉంది ● భాగ్యలక్ష్మీ దేవాలయానికి వెళ్లేది రాజకీయం కోసం కాదు ● అమ్మవారి ఆశీర్వాదం కోసమని వ్యాఖ్య ● అసదుద్దీన్ ఎవరికి భయపడుతున్నారో తెలియదు ● 40 ఏళ్లుగా ఎవరూ గెలవలేదని తాను గెలవననుకోవడం సరికాదన్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ● హైదరాబాద్ పేరును మారిస్తే సమర్థిస్తానన్న మాధవీలత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తాను కిల్ అవుతానా? కిల్లర్ను అవుతానా? అని లెక్క చూసుకొని తాను రాజకీయాల్లోకి రాలేదని హైదరాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత అన్నారు. ఆమె ఎన్టీవీ క్వశ్చన్ అవర్లో మాట్లాడుతూ... రాజకీయాలు హాబీగా ఉండాలనేది తన అభిప్రాయమన్నారు. అవినీతి కేవలం రాజకీయాల్లో మాత్రమే కాదని... ప్రతి వ్యవస్థలోనూ ఉందన్నారు. తాను ఓ వర్గం ఓట్ల కోసమే హైదరాబాద్లో పోటీ చేస్తున్నాననడం సరికాదన్నారు. పాతబస్తీ ముస్లిం మహిళలకు తాను సేవ చేస్తున్నానన్నారు. ప్రధాని మోదీ చేసిన ప్రతి కార్యక్రమాన్ని తాను ప్రచారంలో ప్రస్తావిస్తున్నానన్నారు. హిందుత్వాన్ని వ్యతిరేకించేవాళ్లతో తనకు పని లేదన్నారు. భాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్లేది రాజకీయం చేయడానికి కాదని అమ్మవారి ఆశీర్వాదం కోసమే అన్నారు. హైదరాబాద్ పేరు మార్చడాన్ని తాను సమర్థిస్తానని స్పష్టం చేశారు. పేరు మార్పిడికి, అభివృద్ధికి సంబంధం లేదని తెలిపారు. అసలు హైదరాబాద్కు భాగమతి పేరు ఎందుకు పెట్టవద్దు? అని ప్రశ్నించారు. తనకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు ఇస్తున్నారని, ఆయన భార్య తనతో కలిసి వస్తున్నారని తెలిపారు. పాతబస్తీలో మజ్లిస్ పార్టీ చేసిందేమిటో చెప్పాలన్నారు. ఓటు అనేది వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. ప్రచారంలో తాను ఏమీ చెప్పకుండానే జనం తన గోడు చెప్పుకుంటున్నారని తెలిపారు.

జనం బాధలు వింటుంటే తనకు మాట పడిపోతోందన్నారు. తాను ఇస్లామిక్ ఎన్జీవోలతో కూడా కలిసి పని చేశానని పేర్కొన్నారు. అసదుద్దీన్ ఎవరిని చూసి భయపడుతున్నాడో ఎవరిని చూసి భయపడుతున్నాడో తనకైతే తెలియదని... తాను మాత్రం ఎవరికీ భయపడేది లేదని... అంత బేలగా లేనన్నారు. ముప్పై ఏళ్లుగా ఇదే ప్రాంతంలో కట్టుబొట్టుతో తిరుగుతున్నానన్నారు. తాను ఎంపీగా గెలిస్తే చేయాల్సినవి ఎన్నో ఉన్నాయన్నారు. తాను ఎంపీ టిక్కెట్ కోసం యాగాలు చేయలేదన్నారు.

ఒకవేళ ఎంపీగా పోటీ చేయకపోయినా చాలా పనులు ఉన్నట్లు చెప్పారు. తాను ఏపీ, తెలంగాణ, కర్ణాటకలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నానన్నారు. ఇరవై ఏళ్లుగా తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలు టిక్కెట్ వచ్చేలా చేశాయన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని వాటిని వాడుకోవడంలోనే ఇబ్బందులు కనిపిస్తున్నాయన్నారు. 40 ఏళ్ళుగా పాతబస్తీలో మజ్లిస్ పైన ఎవరూ గెలవలేదు కాబట్టి తానూ గెలవనని అనుకోవడం సరికాదన్నారు. హిందుత్వం సనాతనం సెక్యులర్ సనాతనం కాదన్నారు.

## తెలంగాణకు కేంద్రం పదేళ్లలో

# రూ.10 లక్షల కోట్లు కిషన్ రెడ్డి

● తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్న కిషన్
● నేను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు ● తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్న కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు కేటాయించిందని కేంద్ర మంత్రి, ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. తాను ఎవరినీ బెదిరించలేదని ఎవరిపైనా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదన్నారు. తనపై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అభివృద్ధి కోసం పని చేశానని భావిస్తేనే ఓటేయాలన్నారు. తనను మళ్లీ గెలిపించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## కేసీఆర్ కుటుంబం

# జైలుకు వెళ్లడం ఖాయం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలకు కేసీఆర్ కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మునుగోడులో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. కేసీఆర్ వద్ద ఆత్మగౌరవం తాకట్టు పెట్టుకున్న వాళ్లు మాపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసలు బీఆర్ఎస్, బీజేపీ లేవన్నారు.

## మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి అభ్యర్థిగా

# డీకే అరుణ నామినేషన్ దాఖలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ నామినేషన్ కార్యక్రమంలో బిజెపి రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఇందులో భాగంగా మొదట మహబూబ్ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి నేరుగా జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ ర్యాలీ లో డికె అరుణ తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి రాయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ గెలువు తధ్యమని అన్నారు.



# హుకిల్డ్ బాబాయ్ అనొద్దు

● కడప జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశం కావద్దు ● వివేకా కేసులో వైసీపీ నేత పిటీషన్‌పై కడప కోర్టు సంచలన నిర్ణయం

కడప : ఏపీలో ముఖ్యంగా కడప జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశంగా ఉన్న వివేకా హత్య కేసు విషయంలో జిల్లా కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వివేకా హత్య కేసు గురించి ప్రచారంలో ప్రస్తావించవద్దని.. కడప కోర్టు ఆదేశించింది. తమ పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా రాజకీయ నేతలు పదే పదే వివేకా హత్య కేసు గురించి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్నారని.. తద్వారా ప్రజలు అయోమయానికి గురవుతున్నారని వైసీపీ నేత సురేష్ బాబు కడప కోర్టుకు వెళ్లారు. ప్రతివాదులుగా వైఎస్ షర్మిల, సునీత, చంద్రబాబు, లోకేశ్, పురందేశ్వరి, పవన్, రవీంద్రనాథ్రెడ్డి పేర్లను చేర్చారు. పిటిషనర్ తరపున న్యాయవాది నాగిరెడ్డి వాదనలు వినిపించారు. దీంతో కోర్టు తాజా నిర్ణయాన్ని వెలువరించింది. పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతోపాటుగా టీడీపీ చీఫ్ చంద్రబాబు, బీజేపీ నేత పురందీశ్వరి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, నారా లోకేష్, వైఎస్ సునీత వివేకా హత్య గురించి మాట్లాడవద్దని నిర్దేశించింది.



# మా కుటుంబానికి న్యాయం చేయండి

● నా కొడుకు చావుకు కారకురాలు కోడలు అనూషనే ● ఆమెకు ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగం ఇవ్వరాదు
● జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారికి వృద్ధ దంపతులు అవధూత రాజ మల్లయ్య సరోజ దంపతులు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి:తన కుమారుడు అవధూత ఉమేష్ ఆత్మహత్యకు కారకురాలైన కోడలు శీలంపల్లి అనూషకు ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇవ్వరాదని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అవధూత రాజమల్లయ్య, సరోజన దంపతులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ ను వారు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులు వైద్యాధికారికి తమ గోడును వెల్లబోసుకున్నారు. తాను బచ్చన్నపేట, చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రులు గత 25 ఏళ్లుగా ఎంఎన్ఓ గా విధులు నిర్వహించానని రాజమల్లయ్య తెలిపారు. ప్రమాదంలో తనకు వెన్నుపూస పూర్తిగా దెబ్బతిని కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయని, ఈ పరిస్థితుల్లో తాను వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని తన పెద్ద కుమారుడు అవధూత ఉమేష్ (42)కు తన ఉద్యోగం ఇచ్చానని తెలిపారు. ఈ క్రమంలోనే తన పెద్ద కుమారుడు ఉమేష్ కు 2014 మార్చి 20వ తేదీన నిజాంబాద్ కు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శీలంపల్లి వెంకటేశ్వర్లు కుమార్తె అనూష తో పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని తెలిపారు. అయితే పెళ్లయిన నాటి నుంచి అనూష కాపురానికి రాకుండా తన కుమారుడు ఉమేష్ ను వేధించిందని తెలిపారు. అనూష ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుని కాపురానికి రాకుండా తన కుమారుడి పైనే నిజాంబాద్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి అతడిని మానసికంగా వేధించిందని తెలిపారు. అయితే తన కుమారుడికి జనగామ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి కార్యాలయం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి బదిలీ అయిందని ఆయన తెలిపారు.

2023లో తన కుమారుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఎమ్ఎన్ఓ గా పని చేశాడని తెలిపారు. అక్కడ ఉన్నప్పుడు కూడా తన కోడలు అనూష కాపురానికి రాలేదని, కాపురానికి రమ్మంటే తన కుమారుడిని నానా రకాలుగా వేధించిందని తెలిపారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన తన కుమారుడు ఉమేష్ 2023 జూన్ 8వ తేదీ రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని రాజమల్లయ్య కన్నీటిపర్యంతమయ్యారు. ఈ విషయం తమకు పోలీసులు ద్వారా సమాచారం తెలియడంతో తాము అక్కడికి వెళ్ళామని ఆయన వెల్లడించారు. తన కుమారుడి మృతి పై అనుమానం ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు తాను ఫిర్యాదు చేస్తే తన ఫిర్యాదును వారు తీసుకోలేదని రాజమల్లయ్య ఆరోపించారు. అనూష తండ్రి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఒత్తిడితోనే పోలీసులు తమ ఫిర్యాదు తీసుకోలేదని పోస్టుమార్టం రిపోర్ట్, తన కుమారుడి ఫోన్ డాటా తమకు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.

తన కుమారుడు బతికి ఉన్నప్పుడు కాపురానికి రాని అనూష వైద్య ఆరోగ్యశాఖలో అతని ఉద్యోగాన్ని దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కనీసం తమ మనుమడిని కూడా అనూష చూపించకుండా, తమ కుటుంబంతో సంబంధాలు తెంచుకుందని తెలిపారు. కానీ ఉద్యోగం కోసం బచ్చన్నపేట మండల కార్యాలయం నుంచి అనూష తమ ఇంటిపైనే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు తీసుకుందని, ఈ విషయం తమకు కనీస సమాచారం లేదని రాజ మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బచ్చన్నపేట ఎమ్మార్వో, ఆర్ఐ శ్రీనివాస్ రావులు తమ ఇంటికి వచ్చి ఎలాంటి విచారణ జరపకుండా, చుట్టుపక్కల విచారించకుండా అనూష కు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను ఇలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తాము జనగామ జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు రాజ మల్లయ్య తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్య విభాగం ఉన్నతాధికారులు స్పందించి తన కుమారుడితో కాపురం చేయకుండా అతని ఆత్మహత్యకు కారకురాలైన కోడలు అనూష కు ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగం ఇవ్వరాదని రాజ మల్లయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ కు విజ్ఞప్తి చేశారు. తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు.



## భద్రాచలంలో కనులపండువగా

# శ్రీరామ మహా పట్టాభిషేకం

### భక్తకోటికి నేనున్నానంటూ కొండంత అభయం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో గురువారం భద్రగిరి దివ్యక్షేత్రం పులకించింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్ఠించిన రామచందదు భక్తకోటికి నేనున్నానంటూ కొండంత అభయమిచ్చాడు. ఉదయం నుంచి మాడవీధులన్నీ సందడిగా మారాయి. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే.. ఆ ప్రాంతమంతా శ్రీరామనామ స్మరణతో మార్మోగింది. అనంతరం వైదిక పెద్దలు శ్రీరామరాజ్యంలో ప్రజాశ్రేయస్సు ఎలా వర్ధిల్లిందో వివరించారు. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. ఖడ్గం చేతబట్టి కిరీటాన్ని ధరించిన రాములవారిని చూసి భక్తజనం మురిసిపోయింది.

**రాములోరి సేవలో తరలించడం నా అదృష్టం: గవర్నర్**

సీతారామచంద్రస్వామి వారి మహ పట్టాభిషేక మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో రమాదేవి ఆయనకు స్వాగతం పలికారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు.

ఆ తర్వాత గవర్నర్ మిథిలా మండపానికి చేరుకుని మహాపట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దక్షిణ అయోధ్య భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గవర్నర్ తెలిపారు. శ్రీ సీతారాముల సేవలో తరించడం తన అదృష్టమన్నారు. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడం, సుఖసంతోషాలతో ఉండేలా చూడటమే రామరాజ్య స్థాపన ఉద్దేశమని చెప్పారు.

## బీఆర్ఎస్ గెలిచే మొదటి సీటు సికింద్రాబాద్

# కిషన్ రెడ్డి భయపడుతున్నారు

● పద్మారావు గౌడ్ పోటీలో ఉండటంతో కిషన్ రెడ్డి ఆలోచనలో పడ్డారు
● బీజేపీని ఢీకొట్టే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదన్న బీఆర్ఎస్ నేత
● రాముడు బీజేపీ పార్టీ కాదని... ఆయన అందరివాడన్న కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో బీఆర్ఎస్ గెలిచే మొదటి సీటు సికింద్రాబాద్ అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక్కడి నుంచి పద్మారావు గౌడ్ మన పార్టీ తరపున పోటీలో ఉండటంతో కిషన్ రెడ్డి ఆలోచనలో పడ్డారని పేర్కొన్నారు. యూసుఫ్గూడలో ఏర్పాటు చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీని ఢీకొట్టే శక్తి కాంగ్రెస్కు లేదన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా ఉండి ఏం చేశారని నిలదీశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలు అమలు చేశారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ వెంట నడిచిన సైనికుడు పద్మారావు అని ప్రశంసించారు. పద్మారావును చూసి కిషన్ రెడ్డి భయపడుతున్నారంటే మన గెలువు ఖరారైనట్లే అన్నారు.

బీజేపీ తీరు ఎలా ఉందంటే... మోదీ జేబులో ఉండాలి, లేదంటే జైలులో ఉండాలి అన్నట్లుగా దేశంలో పరిస్థితి మారిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హైదరాబాద్లో క్లీన్ స్వీప్ చేసిందని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించింది బీఆర్ఎస్సే అన్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, సోయం బావురావు, ధర్మపురి అర్వింద్లను ఓడించింది బీఆర్ఎస్ వారే అన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లోనూ కిషన్ రెడ్డిని ఓడించేది మన పద్మారావే అన్నారు. కరోనా సమయంలో చాలామంది నాయకులు మంచి పనులు చేశారని, సీతాఫల్మండిలో పద్మారావు గౌడ్ రెండు రెండున్నర కోట్లు ఖర్చుపెట్టి అన్నదానాలు చేశారని తెలిపారు. కిషన్ రెడ్డి మాత్రం కుర్కురే ప్యాకెట్లు పంచాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కాళేశ్వరం లిఫ్టు ప్రారంభిస్తే.. కిషన్రెడ్డి సీతాఫల్మండి స్టేషన్లో లిఫ్టులు ప్రారంభించారన్నారు. గుడిమల్కాపూర్లో సింటెక్స్ ట్యాంకులకు కిషన్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతున్నారన్నారు. రాముడు బీజేపీ పార్టీ కాదని... ఆయన అందరివాడు అని స్పష్టం చేశారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదామని పిలుపునిచ్చారు.

# కవిత అరెస్ట్ అక్రమమే

● కవిత అరెస్ట్‌పై స్పందించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ● మద్యం పాలసీ కుంభకోణంలో ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారని విమర్శ
● బీఎల్ సంతోష్ తమ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారని ఆరోపణ
● బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి నోటీసులు పంపించామన్న కేసీఆర్
● అందుకే కవితను మద్యం కేసులో కుట్రపూరితంగా ఇరికించారని ఆరోపణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్పై ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తొలిసారిగా స్పందించారు. కవిత అరెస్ట్ ముమ్మాటికి అక్రమమే అన్నారు. మద్యం పాలసీ కుంభకోణంలో ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారని విమర్శించారు. బీఎల్ సంతోష్ తమ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. దీంతో తాము బీఎల్ సంతోష్పై కేసు నమోదు చేసి నోటీసులు పంపించామన్నారు. అందుకే కవితను మద్యం కేసులో కుట్రపూరితంగా ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. తాము అప్పుడు బీఎల్ సంతోష్కు నోటీసులు జారీ చేశామని, పోలీసులు బీజేపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన ప్రధాని నరేంద్ర మోదీ... బీఆర్ఎస్పై కక్ష కట్టారన్నారు. కవితపై ఎలాంటి కేసు లేదు... కక్ష కట్టి అరెస్ట్ చేశారని విమర్శించారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారన్నారు.

# కేసీఆర్ మానసిక రోగిలా మాట్లాడుతున్నారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం దారుణంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ కు అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. 400 సీట్లు గెలుచుకుంటామంటూ బీజేపీ మ్యాజిక్ చేసే ప్రయత్నం చేస్తోందని... రెండు సార్లు ప్రజలను మోసం చేసిన మోదీ... మూడోసారి మోసం చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనలో తెలంగాణకు మోదీ ఒక్క ప్రభుత్వరంగ సంస్థను కూడా తీసుకురాలేదని అన్నారు. బొగ్గుగనులను ప్రైవేటుపరం చేసేందుకు రంగం సిద్ధం చేశారని దుయ్యబట్టారు. రాహుల్ ను ప్రధాని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ చెప్పడం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ ఒక మానసిక రోగిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందంతో పని చేస్తున్నాయని ఆరోపించారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
శుక్రవారం
19 ఏప్రిల్ 2024





# ఇంతకీ బి ఫారమ్ లెక్కేంటి?

## తెలుగు రాష్ట్రాలలో ఆరంభమైన హడావిడి

## మంచి ముహూర్తంలో నామినేషన్లు వేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు

**సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ గురువారం జారీ అయింది. నాలుగో విడత పోలింగ్ కోసం నోటిఫికేషన్ విడుదల అయింది. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నాలుగో విడతలో ఏపీ, తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరగనుంది. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు కేటాయించారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. 10 రాష్ట్రాల్లోని 96 నియోజకవర్గాలకు నోటిఫికేషన్ ను ఈసీ విడుదల చేసింది. తెలంగాణలో ఎంపీ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నిక జరగనుంది. ఈ క్రమంలో పార్టీలు తమ అభ్యర్థులకు బి ఫాంలు అందిస్తున్నాయి. ఇంతకీ ఈ బి ఫాం లెక్కేంటని ఓ సారి పరికిస్తే....**


**శంలో సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి పలు ప్రాంతాల్లో నామినేషన్ల ప్రక్రియ ముగియగా, మరికొన్నిచోట్ల ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలో 'బీ ఫారం' అనే మాట వింటుంటాం. అసలు ఇదేంటనే విషయాన్ని పరిశీలిస్తే.. ఏదైనా రాజకీయ పార్టీ తరపున పోటీ చేస్తున్నారా లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారా? అనే దానిని అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల్లో తెలియజేస్తారు. ఇందుకోసం రాజకీయ పార్టీలు ఒక ఫారాన్ని (బీ ఫారం) అభ్యర్థులకు అందిస్తారు. దాన్నిబట్టి ఒక అభ్యర్థి ఏ రాజకీయ పార్టీ తరపున పోటీ చేస్తున్నారో తెలుస్తుంది.**

సార్వత్రిక ఎన్నికల్లో శతశాతం ఓటింగ్ లక్ష్యంగా ఎన్నికల అధికారులు నగరంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఓటర్ల సౌకర్యార్థం పలు యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా ఓటర్ గైడ్ పేరిట బుక్‌లెట్లు విడుదల చేసింది. బీఎల్వోల ద్వారా ప్రతి ఒక్కరికీ వీటిని పంపిణీ చేస్తున్నారు. ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటేయాలని ఓటర్లకు సూచిస్తున్నారు. పది పేజీల ఈ బుక్‌లెట్‌లో ఓటు నమోదు మొదలుకొని పోలింగ్ ప్రక్రియ, ఓటు వేసే విధానం, అందుబాటులో ఉన్న యాప్‌లు, ఓటరు ప్రతిజ్ఞ అంశాలు పొందుపరిచారు. ఈ బుక్‌లెట్ ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచారు.

### ఓటు నమోదు నుంచి నామినేషన్ వరకు..

నూతన సాంకేతికత సహాయంతో ఎన్నికల సంఘం తమ సేవలను ఓటర్లకు చేరువచేస్తోంది. ఓటు హక్కు నమోదు మొదలుకొని నామినేషన్ వరకు ప్రతీది ప్రజలు తమ స్మార్ట్‌ఫోన్ ద్వారానే చూసుకోవచ్చు. దీని కోసం పలు యాప్‌లను తీసుకొచ్చింది. వీటి గురించి బుక్‌లెట్‌లో వివరించారు. పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్లు, వాహనాల్లో ప్రచారం తదితరాల అనుమతుల దరఖాస్తుకు వీలుగా 'సువిధ' యాప్ ప్రారంభించారు. వీటికోసం అభ్యర్థులు అధికారులు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు నగదు, మద్యం, విలువైన బహుమతులిచ్చే కార్యక్రమాలను అరికట్టేందుకు సీ-విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు

సాధారణంగా ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్లు వేస్తుంటారు. ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో నామినేషన్‌లు వేసే అవకాశం కల్పించారు. ధ్రువపత్రాలను మాత్రం ఆర్వో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికల్లో మొదటిసారిగా ఇంటి నుంచే ఓటువేసే వీలు కల్పిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నవారు వినియోగించుకోవచ్చు. ముందుగా ఫారం-12డీతో దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు వెళ్లి బ్యాలెట్ పేపర్‌తో ఓటు వేయిస్తారు.



### తనిఖీ చేసుకోవచ్చు..

ఓటరు సందేహాల నివృత్తికి ఎన్నికల సంఘం ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో సమగ్ర సమాచారం ఉంటుంది. ఓటరు జాబితాలో తమ పేరుందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. పోలింగ్ స్టేషన్ నంబరు, చిరునామా తదితర వివరాలుంటాయి. ఓటు నమోదు, ఓటరు సేవలు, ఎపిక్‌కార్డు డౌన్‌లోడ్, అభ్యర్థుల సమాచారం, ఎన్నికల ఫలితాల గురించి తెలుసుకోవచ్చు.

ఎన్నికల సందర్భంగా వివిధశాఖల అధికారులతో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు ఈసీ అధికారులు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రధానంగా దృష్టిసారించి అక్కడ అల్లర్లు జరగకుండా నిఘా ఉంచాలన్నారు. గంజాయి, మద్యం, నగదు రవాణాపై ప్రత్యేకంగా నిఘా ఉంచి నియంత్రణ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు అందుబాటులో ఉన్న పోలీస, ఇంకా అవసరమైన బలగాలపై ఈసీ అధికారులు సమీక్ష నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్‌ఎసఎస్, పదవీవిరమణ పొందిన పోలీస అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో సమాచారం ఇచ్చిపుచ్చుకునేందుకు అవసరమైన వైర్‌లెస్ సెట్లను సమకూర్చుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా స్ట్రైకింగ్‌ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, షాడో టీమ్స్ ఏర్పాట్లపైనా సమీక్ష చేశారు. లైసెన్సు ఆయుధాలను స్వాధీనం చేసుకుని, చట్టబద్ధంకాని ఆయుధాలు ఎవరివద్దనైనా ఉంటే వాటిని కూడా స్వాధీనం చేసుకోవాలన్నారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచి వారిని బైండోవర్ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా రీపోలింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ గీతాంజలి శర్మ మాట్లాడుతూ, ఎఫ్‌ఎసటీ, ఎస్‌ఎసటీ బృందాల వాహనాలకు జీపీఎస్ సౌకర్యం కల్పించామన్నారు. సీ-విజిల్‌కు ఫిర్యాదులు వస్తే వెంటనే అధికారులు చర్యలు ఈసీ అధికారులు చేపట్టాలన్నారు.



### మరో వ్యక్తికి ఇవ్వలేం..

పార్టీ అభ్యర్థిని ఎంపిక చేసి బి ఫారం ఇస్తారో ఆ వ్యక్తికి ఇచ్చేదే 'ఏ' ఫారం. పార్టీ నాయకులంతా ఏ వ్యక్తిని తమ ప్రతినిధిగా ఎంపిక చేస్తారో ఆయనకు 'ఏ' ఫారం ఇస్తారు. ఏ ఫారమ్ తీసుకునే వ్యక్తికి మాత్రమే బి- ఫారమ్ ఇచ్చే అధికారం, హక్కు ఉంటుంది. ఏ ఫారం తీసుకున్న పార్టీ ప్రతినిధి ముందుగా ఆ ఫారాన్ని ఆయా ఎన్నికల అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. తమ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వీరే అని ఈ పార్టీ ప్రతినిధి ఇచ్చే ఫారమే'బి-ఫారం'. బి-ఫారం తీసుకున్న వ్యక్తి నామినేషన్ వేస్తారు. నామినేషన్ సమయంలో బి ఫారాన్ని ఎన్నికల అధికారులకు అంజేయాలి. అప్పుడు అభ్యర్థికి పార్టీ ఎన్నికల గుర్తును కేటాయిస్తారు. అలా ఈ బి-ఫారాన్ని పార్టీ అధ్యక్షుడు లేదా ప్రత్యేకంగా నియమించిన ప్రతినిధులు మాత్రమే అభ్యర్థులకు ఇస్తారు. బీ ఫారం ఒకరికి ఇచ్చిన తర్వాత మరో అభ్యర్థికి ఇవ్వడం కుదరదు. కానీ సాధారణంగా రాజకీయ పార్టీలు అసలు అభ్యర్థితో పాటు ప్రత్యామ్నాయంగా మరో అభ్యర్థితో కూడా నామినేషన్ వేయిస్తారు. ఇలాంటివారిని డమ్మీ అభ్యర్థులంటారు. నిజానికి వీరిద్దరూ ఒకే పార్టీకి చెందినవారు. ఒకవేళ అసలు అభ్యర్థి నామినేషన్ పత్రం ఏదైనా కారణంతో తిరస్కరించబడితే వెంటనే ప్రత్యామ్నాయ అభ్యర్థి సమర్పించిన బీ ఫారాన్ని వాడుకొనే అవకాశం ఉంటుంది.

### నామినేషన్ వేయాలంటే ఇవి తప్పనిసరి

అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయాలనుకునేవారు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ సమర్పించాలి. నామినేషన్ వేసేటప్పుడు



వారి అభ్యర్థిత్వాన్ని ఇతరులు ప్రతిపాదించాలి. అలా ప్రతిపాదించేవారిని ప్రపోజర్ అంటారు.

గుర్తింపు పొందిన జాతీయ పార్టీ నుంచి కానీ రాష్ట్ర పార్టీ నుంచి కానీ పోటీ చేసే అభ్యర్థులకైతే కనీసం ఒక ప్రపోజర్ ఉండాలి.

అదే స్వతంత్ర అభ్యర్థులకైతే కనీసం 10 మంది ప్రపోజర్లు ఉండాలి. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 33(1) ప్రకారం ఇది తప్పనిసరి.

భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) దగ్గర రిజిస్టరైనా ఇంకా గుర్తింపులేని పార్టీలు(రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్) నుంచి పోటీ చేసే అభ్యర్థులకూ 10 మంది ప్రపోజర్లు ఉండాలి.

తగినంత మంది ప్రపోజర్లు లేనప్పుడు వారి నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయి. అలాగే, ప్రపోజర్లకు అభ్యర్థి పోటీ చేస్తున్న నియోజకవర్గంలో ఓటు హక్కు లేకపోయినా వారి ప్రతిపాదన చెల్లదు.

నామినేషన్ సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలి. అందులో అభ్యర్థి ఆస్తులు, అప్పులు, కేసులు వంటి అన్ని వివరాలూ ఉండాలి.

భారతదేశ పౌరుడినని / పౌరురాలినని , రాజ్యాంగానికి, భారత సార్వభౌమాధికారానికి కట్టుబడి ఉంటాననే ప్రమాణ పత్రం నామినేషన్ల సమయంలో సమర్పించాలి.

వీటితో పాటు నామినేషన్‌ల సమయంలో రిటర్నింగ్ అధికారి అడిగే ఏ ధ్రువపత్రాన్నైనా అభ్యర్థులు సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు నామినేషన్ల పరిశీలన తుది గడువు వరకు సమయం ఉంటుంది.

ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 36 ప్రకారం అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించే, అర్హత నిర్ణయించే అధికారం రిటర్నింగ్ అధికారిదే.




### ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే ...


నామినేషన్ల పరిశీలన రోజు నాటికి 25 ఏళ్లు పూర్తయి ఉండాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 173(బీ) ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కచ్చితంగా 25 ఏళ్లు నిండాలి.

ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రంలో ఏదైనా నియోజకవర్గంలో ఓటరుగా నమోదై ఉండాలి.

ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం నుంచి కాకుండా వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనుకుంటే తనకు ఓటు హక్కు ఉన్నట్లు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.

ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు, ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలలో పోటీ చేసేవారు ఆయా వర్గాలకు చెందినవారై ఉండాలి. ఈ మేరకు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు జనరల్ కేటగిరీ నియోజకవర్గాల నుంచి కూడా పోటీ చేయొచ్చు. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 4, 5 దీనికి అనుమతిస్తున్నాయి.



### 'బీ' ఫారం...

గుర్తింపుపొందిన జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థులు వీరే అంటూ పార్టీ ప్రతినిధి ఇచ్చేది 'బీ' ఫారం. నామినేషన్ సమయంలో ఎన్నికల అధికారులకు అభ్యర్థులు తమ పార్టీ ఇచ్చిన ఫారాన్ని దాఖలు చేస్తే ఆ పార్టీకి సంబంధించిన ఎన్నికల గుర్తును అతనికి కేటాయిస్తారు. ఆ పార్టీ అధ్యక్షులు లేదా ప్రత్యేకంగా నియమించిన ప్రతినిధులు ఈ ఫారాన్ని అభ్యర్థికి అందజేస్తారు. బీ ఫారం ఉంటే ఆ అభ్యర్థిని ఒక రాజకీయ పార్టీ తమ అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నట్టు లెక్క. దానివల్ల గుర్తింపుపొందిన పార్టీ అయితే ఆ పార్టీకి కేటాయించిన గుర్తు మీద అతడు పోటీ చేయొచ్చు. ఎన్నికల ప్రచారంలో ఆ గుర్తు వాడుకునే అవకాశం ఉంటుంది.

### 'ఏ' ఫారం...

తమ పార్టీ అభ్యర్థిగా ఒకరిని ఎంపిక చేసి అతనికి 'బీ' ఫారం అందించే వ్యక్తి ఇచ్చేదే 'ఏ' ఫారం. పార్టీ ఎవరినైతే ఎంపిక చేసి 'ఏ' ఫారం అందిస్తుందో ఆయనకు మాత్రమే తమ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు 'బీ' ఫారం అందించే అధికారం ఉంటుంది. 'ఏ' ఫారం అందుకున్న పార్టీ ప్రతినిధి ముందుగా తనకు లభించిన 'ఏ' ఫారాన్ని ఆయా ఎన్నికల అధికారులకు అందజేస్తారు. అందులో తమ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లను తెలియజేస్తారు. ఈ ఫారం మీద ఆ రాజకీయ పార్టీ అధ్యక్షుడు లేదా పధాన కార్యదర్శి సంతకం ఉంటుంది. అలాగే ఆ పార్టీ ముద్ర కూడా వేయాలి.



# మిచెల్ స్థానంలో మొయిన్ అలీని తుదిజట్టులోకి

ఐపీఎల్-2024 సీజన్లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడనుంది. ఈ సీజన్లో ఆరు మ్యాచ్లు ఆడిన సీఎస్కే నాలుగు విజయాలతో మూడో స్థానంలో కొనసాగుతోంది. గత రెండు మ్యాచ్లో ముంబై ఇండియన్స్, కేకేఆర్పై గెలిచిన చెన్నై అదే జోరులో రేపటి మ్యాచ్లనూ గెలవాలని పట్టుదలతో ఉంది. ఆల్రౌండ్ షోతో సీఎస్కే విజయాలు సాధిస్తున్నప్పటికీ కొన్ని లోపాలు జట్టును కలవరపెడుతున్నాయి. విదేశీ బ్యాటర్లు ఫామ్ కోల్పోవడం ప్రధాన సమస్యగా మారింది. ఇతర ఆటగాళ్లు సత్తాచాటడంతో గెలువు బాటలో పయనిస్తున్నప్పటికీ కీలక మ్యాచ్లో ఇది సవాలుగా మారుతుందని చెన్నై టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ప్లేఆఫ్కు చేరుకునే ముందే ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలని ప్రణాళికలు రచిస్తోంది.

డెవాన్ కాన్వే స్థానంలో ఓపెనర్గా వస్తున్న రచిన్ రవీంద్ర శుభారంభాన్ని అందిస్తున్నప్పటికీ పెద్దస్కోరుగా మలచలేకపోతున్నాడు. ఇక వేలంలో రూ. 14 కోట్లు మరీ వెచ్చించి సొంతం చేసుకున్న డారిల్ మిచెల్ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. అంచనాలు అందుకోవడంలో దారుణంగా విఫలమవుతున్నాడు. దీంతో మిచెల్ స్థానంలో మొయిన్ అలీని తుదిజట్టులోకి తీసుకురావాలని జట్టు భావిస్తోంది. అలీ దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో పాటు, స్పిన్ కూడా వేయగలడు. అతడు తుదిజట్టులోకి ఆది నుంచే రావాల్సింది. కానీ రైట్-లెఫ్ట్ బ్యాటర్ల కాంబినేషన్ కోసం ఇన్నిరోజులు అలీని పక్కనపెట్టారు. కాగా, ఐపీఎల్లో చెన్నై-లక్నో ఇప్పటివరకు మూడు మ్యాచ్లు ఆడగా చెరో విజయం సాధించాయి. ఓ మ్యాచ్కు ఫలితం రాలేదు.



# చెలరేగిన సూర్యకుమార్ యాదవ్

## ముంబయి ఇండియన్స్ భారీ స్కోరు



ఐపీఎల్ తాజా సీజన్ లో ప్లే ఆఫ్ అవకాశాలు సజీవంగా ఉండాలంటే గెలవక తప్పని మ్యాచ్ లో ముంబయి ఇండియన్స్ భారీ స్కోరు సాధించింది. ముల్లన్ పూర్ లో ఇవాళ పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 192 పరుగులు చేసింది. 'మిస్టర్ 360' సూర్యకుమార్ యాదవ్ మరోసారి తన బ్యాటింగ్ స్పెషాలిటీ ప్రదర్శించాడు. సూర్య 53 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 78 పరుగులు చేశాడు. తెలుగుతేజం తిలక్ వర్మ 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 34 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. రోహిత్ శర్మ 25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 36 పరుగులు సాధించాడు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ 3, కెప్టెన్ శామ్ కరన్ 2, కగిసో రబాడా 1 వికెట్ తీశారు.



## టీ20లో డబుల్ సెంచరీ

# రోహిత్కే సాధ్యం

టీ20 ఫార్మాట్లో సెంచరీ సాధించడం అంత సులువు కాదు. బ్యాటింగ్కు అనుకూలించే పిచ్పై ఓపెనర్ ఆఖరి వరకు క్రీజులో నిలబడితే శతక్కొట్టడం ఈజీనే. కానీ మిడిలార్డర్ బ్యాటర్ సెంచరీ సాధించాలంటే కష్టపడాల్సిందే. ఇక 150+ స్కోరు అంటే అది సంక్లిష్టమే. అందుకే 16 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 150కు పైగా స్కోరు చేసింది ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే. క్రిస్ గేల్ సాధించిన 175, బ్రెండన్ మెక్కలమ్ 158 సాధించిన స్కోరే అత్యధికం. ఈ గణాంకాలు చూస్తే టీ20 ఫార్మాట్లో భవిష్యత్లో ఏ ఆటగాడు అయినా డబుల్ సెంచరీ సాధిస్తాడా అని అడిగితే దాదావు అసాధ్యమనే సమాధానమిస్తారు.

కానీ పొట్టి ఫార్మాట్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ద్విశతకం సాధిస్తాడని కేన్ విలియమ్సన్ ఆశాభావం వ్యక్తం చేశాడు. 'టీ 20ల్లో 200 మార్కు ఎవరు అందుకుంటారు' అనే ప్రశ్నకు విలియమ్సన్.. రోహిత్ శర్మ అని చెప్పాడు. టీ20 ఫార్మాట్లో అంతర్జాతీయ క్రికెట్లో రోహిత్ ఇప్పటివరకు అయిదు శతకాలు సాధించాడు. అత్యధిక స్కోరు 121. ఇక ఐపీఎల్లో హిట్మ్యాన్ రెండు సార్లు మూడంకెల స్కోరు అందుకున్నాడు. ఇటీవల వాంఖడే వేదికగా చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో రోహిత్ సెంచరీ బాదాడు. 63 బంతుల్లో అజేయంగా 105 పరుగులు సాధించాడు. కేన్ విలియమ్సన్ మరో ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చాడు.

ఆల్టైమ్ ఐపీఎల్ కెప్టెన్గా ఎవరని ఎంచుకుంటారనే ప్రశ్నకు ఎంఎస్ ధోనీ అని సమాధానమిచ్చాడు. సీఎస్కే తరఫున ధోనీ అయిదు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన సంగతి తెలిసిందే. రోహిత్తో కలిసి అత్యధిక టైటిళ్లు సాధించిన ఐపీఎల్ కెప్టెన్గా ధోనీ రికార్డు సృష్టించాడు. కాగా, ఈ సీజన్లో ధోనీ, రోహిత్ కేవలం ప్లేయర్లుగానే బరిలోకి దిగిన విషయం తెలిసిందే. చెన్నై కెప్టెన్సీ పగ్గాలు రుతురాజ్ గైక్వాడ్కు ధోనీ అప్పగించాడు. మరోవైపు రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు ముంబై జట్టు బాధ్యతలను కట్టబెట్టింది. ఈ నేపథ్యంలో ముంబై కెప్టెన్సీ మార్పు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. హార్దిక్, ముంబై ఫ్రాంచైజీపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి.



# చరిత్ర సృష్టించిన పంత్.. రికార్డులన్నీ బ్రేక్

ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొట్టింది. గుజరాత్ టైటాన్స్ను ఆరు వికెట్లతో చిత్తుచిత్తుగా ఓడించింది. తొలుత గుజరాత్ను 17.3 ఓవర్లో 89 పరుగులకు ఆలౌట్ చేసింది. ముకేశ్ కుమార్ (3/14) మూడు వికెట్లతో సత్తాచాటాడు. రషీద్ ఖాన్ (31; 24 బంతుల్లో, 24, 16) టాప్ స్కోరర్. ఐపీఎల్ చరిత్రలో గుజరాత్కు ఇదే అత్యల్ప స్కోరు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ నాలుగు వికెట్లు కోల్పోయి 8.5 ఓవర్లలోనే ఛేదించింది. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లలో జేక్ ఫ్రేజర్ మెక్గర్క్ (20; 10 బంతుల్లో, 24, 26), షై హోప్ (19; 10 బంతుల్లో, 14, 26), రిషభ్ పంత్ (16★; 11 బంతుల్లో, 14, 16), అభిషేక్ పోరెల్ (15; 7 బంతుల్లో, 24, 16), సుమిత్ (9★; 9 బంతుల్లో, 24) పరుగులు చేశారు.

గుజరాత్ బౌలర్లలో సందీప్ వారియర్ రెండు, స్పెన్సర్ జాన్సన్, రషీద్ ఖాన్ ఓ వికెట్ తీశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లలో వృఎద్ధిమాన్ సాహా (2; 10 బంతుల్లో), సాయి సుదర్శన్ (12; 9 బంతుల్లో, 24), డేవిడ్ మిల్లర్ (2; 6 బంతుల్లో), అభినవ్ మనోహర్ (8; 14 బంతుల్లో, 14), షారుక్ ఖాన్ (డకౌట్), రాహుల్ తెవాతియా (10; 15 బంతుల్లో, 14), మోహిత్ శర్మ (2; 14 బంతుల్లో) పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేశ్ కుమార్ (3/14) మూడు, ఇషాంత్ శర్మ (2/8), ట్రిస్టన్ స్టబ్స్ (2/11) తలో రెండు వికెట్లు, ఖలీల్ అహ్మద్ (1/18), అక్షర్ పటేల్ (1/17) తలో వికెట్ తీశారు. అయితే బ్యాటుతో పాటు గ్లవ్స్తోనూ చెలరేగిన పంత్ అరుదైన ఘనత సాధించాడు. ఓ ఐపీఎల్ ఇన్నింగ్స్లో అత్యధిక వికెట్లు సాధించడంలో భాగస్వామ్యమైన ఢిల్లీ వికెట్కీపర్గా చరిత్రకెక్కాడు. గుజరాత్ బ్యాటర్లలో నలుగురును ఔట్ చేయడంలో పంత్ సహకరించాడు. రెండు క్యాచ్లు, రెండు స్టంపౌట్లు అందుకున్నాడు. దీంతో రాజస్థాన్ రాయల్స్పై 2009లో దినేశ్ కార్తీక్ (4) సాధించిన రికార్డు ఇవాళ సమమైంది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ పేలవమైన రికార్డులు నెలకొల్పింది. ఐపీఎల్ చరిత్రలో గుజరాత్కు ఇదే అత్యల్ప స్కోరు (89). అంతకుముందు 2023లో ఢిల్లీపై చేసిన 125/6 స్కోరే అత్యల్పంగా ఉండేది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్పై ఓ జట్టు చేసి అత్యంత తక్కువ స్కోరు కూడా ఇదే. 2012లో ముంబై ఇండియన్స్ చేసిన 92 పరుగుల లోయెస్ట్ స్కోరు చెత్త రికార్డును గుజరాత్ ఇవాళ బ్రేక్ చేసింది.



## వరల్డ్ కప్కు దూబె ఎంపికైనట్లే..

# కానీ ఓ సమస్య

## ఏబీ డివిలియర్స్

ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్తో జరిగిన టీ20 సిరీస్ అనంతరం ఆల్రౌండర్ శివమ్ దూబె పేరు మార్మోగుతోంది. మిడిలార్డర్లో బ్యాటింగ్కు వచ్చే దూబెకు విధ్వంసం సృష్టించే సామర్థ్యం సొంతం. స్పిన్నర్లపై కనికరం లేకుండా దాడి చేసే ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ మ్యాచ్ను మలుపుతిప్పే ఇన్నింగ్స్ ఆడగలడు. ఇక ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ ఆర్డర్కు దూబె వెన్నెముకగా నిలుస్తున్నాడు. ఆరు మ్యాచ్లో 242 పరగులు చేశాడు. స్ట్రైక్రేటు 163.51తో పరుగులు సాధించాడు. దీంతో మరో నెలన్నర రోజుల్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ భారత్ జట్టులో దూబె ఎంపిక దాదావు ఖరారైనట్లే అనే వార్తలు వస్తున్నాయి.

అయితే వరల్డ్కప్ జట్టులో దూబె ఉంటాడని పూర్తినమ్మకంతో చెప్పలేమని దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు. భారత జట్టులో ఉన్న విపరీతమైన పోటీతో దూబె స్థానం సుస్థిరం కాదని పేర్కొన్నాడు. కానీ దూబె అద్భుతమైన ప్లేయర్ అని డివిలియర్స్ తెలిపాడు. ఆర్సీబీని వదిలి సీఎస్కే ఫ్రాంచైజీ చేరుకున్న తర్వాత దూబె ప్రదర్శనలో ఎంతో మార్పు వచ్చిందని అన్నాడు. "టీ20 వరల్డ్ కప్ జట్టులో శివమ్ దూబె తన స్థానాన్ని సంపాదించుకున్నట్లే. కానీ అసలు సమస్య భారత జట్టులో భారీ పోటీనే. అయితే అతను ఎన్నో సందరర్భాల్లో పైచేయి సాధించాడు. ఈ ఐపీఎల్లో అద్భుత సీజన్ను కలిగి ఉన్నాడు.

అతడు పవర్ఫుల్ హిట్టర్, ఫెంటాస్టిక్ క్రికెటర్. సీఎస్కే క్యాంప్లో దూబె ఏదో కనుగొన్నాడు. అది అతనికి స్వేచ్ఛని ఇచ్చింది. అతడు తన జీవితంలో అత్యుత్తమ క్రికెట్ ఆడుతున్నట్లు కనిపిస్తోంది" అని డివిలియర్స్ పేర్కొన్నాడు. కాగా, జూన్ 2వ తేదీ నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మెగాటోర్నీకి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గ్రూప్ స్టేజ్ మ్యాచ్లన్నీ యూఎస్ఏలో, ఆ తర్వాత దశ పోరులన్నీ కరేబియన్లో దీవుల్లో జరగనున్నాయి. జూన్ 5న ఐర్లాండ్ పోరుతో టీమిండియా మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి. జూన్ 9న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.



## పదేళ్లుగా కెప్టెన్సీ చేశా

# ఎలా గెలవాలో తెలుసు

ఐపీఎల్-2024 సీజన్లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. ఆరు మ్యాచ్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. హార్దిక్ పాండ్య రాకతో ముంబై జట్టు రాకెట్లా దూసుకెళ్తుందనుకుంటే సీన్ రివర్స్ అయ్యింది. ట్రేడింగ్లో గుజరాత్ టైటాన్స్ నుంచి వచ్చిన హార్దిక్కు జట్టు పగ్గాలను అప్పగించిన సంగతి తెలిసిందే. పదేళ్లలో అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ను కెప్టెన్గా నియమించారు. ఈ నిర్ణయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ముంబై కెప్టెన్సీపై రోహిత్ తొలిసారి స్పందించాడు. మాజీ ఆటగాళ్లు గిల్క్రిస్ట్, మైకేల్ వాన్తో కలిసి హాజరైన ఓ ఇంటర్వ్యూలో ముంబై జట్టు గురించి కీలక వ్యాఖ్యలు మాట్లాడాడు. హార్దిక్ పేరును ప్రస్తావించకుండా పరోక్షంగా ముంబై ఫ్రాంచైజీకి చురకలు అంటించాడు. ఐపీఎల్లో ఓ జట్టును విజయపథంలో ఎలా నడిపించాలో తనకి బాగా తెలుసని రోహిత్ అన్నాడు. గత పదేళ్లలో కోచ్లు మారినప్పటికీ ముంబై ఇండియన్స్ కెప్టెన్ మారలేదని గుర్తు చేశాడు. వాంఖడే మైదానంలోని పరిస్థితులపై అపారమైన జ్ఞానం ఉందని తెలిపాడు. సీజన్ తొలి అర్ధభాగంలో వెనుకపడటం తర్వాత పుంజుకోవడం ముంబైకు అలవాటే అని హిట్మ్యాన్ చెప్పాడు. "స్లోగా సీజన్ స్టార్ట్ చెయ్యడం, తర్వాత ఛేంజ్ చేయడం గత కొన్నేళ్లుగా ముంబై ఇండియన్స్ స్టోరీ. గత పదేళ్లు కెప్టెన్ స్తబ్దుగా ఉన్నాను. కోచ్లు మారారు. జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు నా ఆలోచనతో కొనసాగాలనుకుంటాను. ఎందుకంటే ఐపీఎల్లో జట్టును సక్సెస్ఫుల్గా ఎలా తీర్చిదిద్దాలో నాకు తెలుసు" "ఆటగాళ్లకు కాస్త సమయం పడుతుంది. తమకు అలవాటు లేని పని చేయడానికి టైమ్ పడుతుంది. అయితే ఇదంతా ఒక్కడే చేసేది కాదు. ముంబై సపోర్ట్ స్టాఫ్ కృషి ఎంతో ఉంది. పాంటింగ్ నుంచి మార్క్ బౌచర్ వరకు అందరి సాయం ఉంది" అని రోహిత్ తెలిపాడు.

## ధోనీని ఒప్పించడం కష్టమే..

# ఆ ఫేక్ న్యూస్ నమ్మొద్దు

టీ20 వరల్డ్ కప్లో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ఓపెనర్గా బరిలోకి దిగనున్నట్లు వస్తున్న వార్తలను టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఖండించాడు. అవన్నీ ఫేక్ న్యూస్ అని చెప్పాడు. మాజీ క్రికెటర్లు ఆడమ్ గిల్క్రిస్ట్, మైకేల్ వాన్తో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొన్న హిట్మ్యాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచకప్ జట్టు కూర్పుతో పాటు రిషభ్ పంత్, ఎంఎస్ ధోనీ, దినేశ్ కార్తీక్ గురించి రోహిత్ మాట్లాడాడు. జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభంకానున్న టీ20 వరల్డ్ కప్లో రోహిత్తో కలిసి కోహ్లి భారత్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తాడని, బ్యాకప్ ఓపెనర్గా శుభ్మన్ గిల్ ఎంపికవుతాడని ప్రచారం జోరుగా సాగింది. దీనిపై రోహిత్ స్పందిస్తూ..టీమిండియా సెలక్టర్లు, కోచ్ను ఇంకా కలవలేదని, భారత జట్టును ఎలా ఖరారు చేస్తామని అన్నాడు.

"నేను ఎవరినీ కలవలేదు. అజిత్ అగార్కర్ దుబాయ్లో ఎక్కడో ఉంటూ గోల్ఫ్ ఆడుకుంటున్నాడు. రాహుల్ ద్రవిడ్ బెంగళూరులో తన పిల్లల ఆటను చూస్తున్నాడు. నిజాయతీగా చెప్పాలంటే మేం ఇప్పటివరకు కలుసుకోలేదు" "ఇవాళ లేదా భవిష్యత్లో.. ఎప్పుడైనా సరే, నేను, ద్రవిడ్, అగార్కర్ లేదా బీసీసీఐ తరఫున ఎవరైనా కెమెరా ముందుకు వచ్చి చెప్పే వరకు ఏ విషయాన్ని నమ్మకండి. అప్పటివరకు ఇవన్నీ ఫేక్ న్యూసే. ఇక పంత్ విషయానికొస్తే.. అతను ఓ క్రేజీ పర్సన్. నన్ను ఎవరైనా నవ్విస్తారంటే అది అతనే. ప్రమాదం అనంతరం అతను క్రికెట్కు దూరమవ్వడంతో నిరాశకు గురయ్యాను.

ఇప్పుడు అతను తిరిగిరావడం సంతోషంగా ఉంది. నేను ఎప్పుడైనా నవ్వాలనుకుంటే అతన్ని



పిలుస్తాను" అని రోహిత్ తెలిపాడు. టీ20 ప్రపంచకప్ జట్టులో వికెట్ కీపర్ స్థానం గురించి గిల్క్రిస్ట్ అడగ్గా.. రోహిత్ కాస్త వ్యంగ్యంగా స్పందించాడు.

"గత మ్యాచ్లో ధోనీ నాలుగు బంతులు ఆడటానికి క్రీజులోకి వచ్చాడు. కానీ అతను ఎంతో ప్రభావం చూపించాడు. ఇంపాక్ట్ ఆటతో రెండు జట్ల మధ్య వ్యత్యాసాన్ని తీసుకువచ్చాడు. అయితే టీ20 వరల్డ్ కప్లో ఆడటం కోసం ధోనీని వెస్టిండీస్కు రమ్మని పిలవడం చాలా కష్టం (నవ్వుతూ). కానీ గోల్ఫ్ ఆడటం కోసం అతడు అమెరికాకు వస్తాడు. అయితే వరల్డ్కప్కు ధోనీని ఒప్పించడం కంటే దినేశ్ కార్తీక్ను కన్విన్స్ చేయడం చాలా ఈజీ" అని హిట్మ్యాన్ పేర్కొన్నాడు. పొట్టి ఫార్మాట్ ప్రపంచకప్కు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

# 2024: అంబానీ వల్ల మూడు జట్లు సర్వనాశనం!

ఐపీఎల్-2024 సీజన్ అర్ధభాగం దాదావు ముగిసింది. గత సీజన్లకు భిన్నంగా ఈ లీగ్ సాగుతోంది. ఎవరి ఊహలకు అందని విధంగా అంచనాలు లేని జట్లు టాప్లో ఉంటున్నాయి. మరోవైపు స్ట్రాంగ్ టీమ్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ టేబుల్ అట్టడుగన నిలిచాయి. అయితే ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యజమాని ముకేశ్ అంబానీ కారణంగా మూడు జట్లు నాశనమయ్యాయని నెట్టింట చర్చ మొదలైంది. ట్రేడింగ్లో గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ ముంబై ఇండియన్స్ గూటికి చేరిన విషయం తెలిసిందే. అయితే ఆల్రౌండర్ హార్దిక్ రాక కోసం కామెరూన్ గ్రీన్ను ముంబై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తెలివిగా అప్పగింది. ఆ తర్వాత తన పర్స్ వ్యాల్యూ పెంచుకుని హార్దిక్ను ముంబై సొంతం చేసుకుంది. హార్దిక్ కోసమే జరిగిన ఈ ప్రక్రియతో ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, ముంబై ఫ్రాంచైజీలు తీవ్రంగా నష్టపోయాయి. ట్రేడింగ్ అనంతరం ఈ మూడు జట్లకు ఏదీ కలిసిరావట్లేదు. ముంబైలో కాస్త మెరుగైన ప్రదర్శన చేసిన గ్రీన్ బెంగళూరు జట్టులో తేలిపోయాడు.

రూ. 17.5 కోట్ల భారీ ధర, స్టార్ ప్లేయర్ కావడంతో సీజన్ ప్రారంభంలో కొన్ని మ్యాచ్లో గ్రీన్ను కష్టంగా ఆర్సీబీ జట్టులో కొనసాగించింది. కానీ లాభం లేకపోయింది. మరోవైపు కెప్టెన్ హార్దిక్ పాండ్య వెళ్లిపోవడంతో గుజరాత్ టైటాన్స్ పరిస్థితి దారుణంగా మారింది. కొత్త కెప్టెన్ గిల్పై ఒత్తిడి పెరిగింది. అంతేగాక మహ్మద్ షమి కూడా దూరమవ్వడం



ఆ జట్టుకు ఎదురుదెబ్బగా మారింది. హార్దిక్ స్థానాన్ని భర్తీ చేసేందుకు వేలంలో తీసుకున్న స్పెన్సర్ జాన్సన్ (రూ.10 కోట్లు), షారుక్ ఖాన్ (రూ.7.40 కోట్లు) ఘోరంగా విఫలమవుతున్నారు. ఇక ముంబై ఇండియన్స్ పరిస్థితి అధ్వానంగా మారింది. హార్దిక్ రాక ముంబై జట్టును రెండు గ్రూప్లుగా చీల్చింది. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడంపై రోహిత్, రోహిత్ గ్రూప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జట్టులో పాటు ప్రేక్షకుల నుంచి నెలకొన్న ఒత్తిడితో హార్దిక్ చిత్తు అవుతున్నాడు. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్నాడు. దీంతో హార్దిక్ను తీసుకోవడానికి అంబానీ చేసిన పని మూడు జట్లను సర్వనాశనం చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
శుక్రవారం
19 ఏప్రిల్ 2024


# సూర్య సినిమా



# మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ప్రత్యేక సన్మానం

తెలుగు రాష్ట్రాల్లో చిరంజీవి బ్లడ్ బ్యాంకుకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 26 ఏళ్లుగా లక్షలాది మందికి రక్తనిధులు ఉచితంగా దానం చేసి ఎందరో ప్రాణాలను నిలబెట్టిన బ్లడ్ బ్యాంక్ స్థాపకులు మెగాస్టార్ చిరంజీవికి అండదండగా నిలుస్తోంది మాత్రం అభిమానులు మాత్రమే. వందలాది మెగాభిమానులు అందిస్తోన్న సపోర్ట్‌తో చిరంజీవి బ్లడ్ బ్యాంకు నిరంతర సేవలను అందిస్తోంది. ఈ బ్లడ్ బ్యాంకుకి వెన్నుదన్నుగా నిలుస్తోన్న లక్షలాది రక్తదాతలలో ప్రముఖ నటుడు మహర్షి రాఘవ ఒకరు. మెగాస్టార్‌పై అభిమానంతో 1998 అక్టోబర్ 2వ తేదిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్ స్టార్ట్ అయినప్పుడు రక్తదానం చేసిన తొలి వ్యక్తి మురళీ మోహన్.. రెండో వ్యక్తి మహర్షి రాఘవ కావటం విశేషం. ఇప్పుడు మహర్షి రాఘవ 100వసారి రక్తదానం చేయటం గొప్పరికార్డు .100వ సారి రక్తదానం చేస్తున్నప్పుడు కచ్చితంగా నేను కూడా వస్తాను అని అప్పట్లో రాఘవకు చిరంజీవి మాటిచ్చారు. అయితే అనుకోకుండా 100వ సారి మహర్షి రాఘవ రక్తదానం చేసే సమయంలో చిరంజీవి చెన్నైలో ఉన్నారు. హైదరాబాద్ వచ్చిన ఆయన విషయం తెలుసుకుని మహర్షి రాఘవను ప్రత్యేకంగా ఇంటికి ఆహ్వానించి ఘనం గా సత్కరించారు. ఆయనతో పాటు ఇదే సందర్భంలో మొదటిసారి రక్తదానం చేసిన మురళీ మోహన్‌ను కూడా కలవటం ప్రాధాన్యతను సంతరించుకుంది. వీరితో పాటు మహర్షి రాఘవ సతీమణి శిల్పా చక్రవర్తి కూడా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మిస్టర్ బచ్చన్
## ఉత్తర ప్రదేశ్ షెడ్యూల్ పూర్తి

మాస్ మహారాజా రవితేజ మరియు మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాస్ రీయూనియన్ గా వస్తున్న చిత్రం మిస్టర్ బచ్చన్ ఉత్తరప్రదేశ్ లో 30 రోజుల సుదీర్ఘ షెడ్యూల్ ను ముగించుకుంది. కీలక షెడ్యూల్ ని విజయవంతంగా పూర్తి చేయడంతో దర్శకుడు హరీష్ శంకర్ మరియు చిత్ర బృందం అయోధ్య ఆలయాన్ని సందర్శించి రామ్ లల్లా ఆశీస్సులు తీసుకున్నారు. దర్శకుడు ఆలయాన్ని సందర్శించిన దృశ్యాలను కలిగిఉన్న వీడియోను మేకర్స్ ఈ రోజు విడుదల చేశారు. హరీష్ శంకర్ ఎప్పటిలాగే శరవేగంగా సినిమాను తెరకెక్కిస్తున్నాడు. రవితేజను పవర్ ఫుల్ క్యారెక్టర్ లో ప్రెజెంట్ చేస్తున్నాడు. జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తుండగా ఆయన క్యారెక్టర్ పోస్టర్ ను ఇటీవలే విడుదల చేశారు. ఈ సినిమాలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది.




# మిరాయ్ టైటిల్ గ్లింప్స్


టాలీవుడ్ లో విజయవంతమైన ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తమ ప్రొడక్షన్ నెం. 36ని ప్రకటించింది, ఇందులో సూపర్ హీరో తేజ సజ్జ సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నారు. ప్రతిభావంతులైన దర్శకుడు కార్తీక్ ఘట్టంనేని దర్శకత్వం లో అభిరుచి ఉన్న నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు ఒక గ్లింప్స్ గురువారంనాడు రామానాయుడు స్టూడియోలో డి. సురేష్ బాబు విడుదల చేశారు. ఈ చిత్రానికి ఫ్యూచర్ అనే అర్థం వచ్చేలా "మిరాయ్" అనే టైటిల్ పెట్టారు. టైటిల్ లోగో జపనీస్ ఫాంట్ లో రూపొందించబడింది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో తేజ సజ్జ సూపర్ యోధా లుక్ లో చేతిలో యో (స్టాఫ్ స్టిక్)తో, బద్దలయ్యే అగ్నిపర్వతం పైన ఉగ్రంగా నిలబడి ఉన్నట్లు కనిపిస్తోంది. బ్యాక్ గ్రౌండ్ లో, మనం గ్రహణాన్ని గమనించవచ్చు. ఈ గ్లింప్స్ సినిమా నేపథ్యాన్ని తెలిపేలా ఉంది. ఇది అశోక రాజు మరియు అతని 9 రహస్యాల ఆధారంగా రూపొందించబడింది. కళింగ యుద్ధం అశోకుని చరిత్రలో చెడ్డ గుర్తుగా మిగిలిపోయింది. ఆ పశ్చాత్తాపంలోనే దైవ రహస్యం వెల్లడైంది. అంటే మనిషిని దైవంగా మార్చే 9 గ్రంథాల అపారమైన జ్ఞానం. తరతరాలుగా వారిని రక్షించేందుకు 9 మంది యోధులను నియమించారు. అటువంటి జ్ఞానానికి గ్రహణం చేరుకుంటుంది. అప్పుడు గ్రహణాన్ని ఆపడానికి ఒక జన్మ పుడుతుంది. తరతరాలుగా ఇది అనివార్యమైన మహా యుద్ధం అంటూ బుద్ధ సన్యాసి నుండి వచ్చిన కథనం మనల్ని కట్టిపడేస్తుంది. ఇంతకు ముందు చూడని విజువల్ వండర్ లా ఈ చిత్రం ఉండబోతుంది అన్నట్టు తెలుస్తుంది. తేజ సజ్జ మాట్లాడుతూ, హనుమాన్ తర్వాత రిలాక్స్ అయిపోయావా..అని చాలా మంది అడుగుతున్నారు. కానీ ప్రదీదీ జాగ్రత్తగా స్టెప్ వేయాలని తీసుకున్న నిర్ణయం ఈ సినిమా. ముందు సినిమాలు ఒక ఐడియాతో చేశాం. ఈ సినిమా అయితే మాకున్న వనరులతో పెద్ద సినిమాగా చేయబోతున్నాం. ముందుగా గ్లింప్స్ విడుదలయింది. నన్ను యోధునిగా కార్తీక్ చూపించబోతున్నాడు. తనతో పదేళ్ళ జర్నీ వుంది. ఆయన విజన్ చాలా గొప్పగా వుంటుంది. విశ్వప్రసాద్ గారితో సినిమా చేయడం మరింత ఆనందంగా వుంది. ఇదే రామానాయుడు స్టూడియో నా కెరీర్ మొదలయింది. ఈరోజు ఇక్కడే గ్లిమ్ప్స్ విడుదల చేయడం మరింత ఆనందంగా వుంది. ఆరునెలల క్రితమే ఈ సినిమాను మొదలు పెట్టాం. వచ్చే ఏడాది విడుదలనాడు గుడ్ ఫ్రైడే. నాకూ అందరికీ గుడ్ ఫ్రైడ్ అవుతుందని ఆశిస్తున్నాను అని చెప్పారు.

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కౌశిక్ పెగళ్లపాటి కాంబో

తన 10వ సినిమాతో బిజీగా ఉన్న హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ శ్రీరామ నవమి సందర్భంగా ఈరోజు ప్రకటించిన మరో అద్భుతమైన ప్రాజెక్ట్ కి సంతకం చేశారు. మంచి భావోద్వేగాలతో కూడిన కమర్షియల్ చిత్రాలను రూపొందించడంలో పేరుగాంచిన డైనమిక్ నిర్మాత సాహు గారపాటి, కౌశిక్ పెగళ్లపాటి రచన మరియు దర్శకత్వం లో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మించనున్నారు. పోస్టర్ లో డిటైలింగ్ చూస్తే ఒక అద్భుతమైన భయంకరమైన కథ గా అనిపిస్తుంది. శ్రీరాముడు తన చేతిలో విల్లు తో బాణాన్ని ఆకాశం లో ఉన్న రాక్షసుడికి ఎక్కుపెట్టడం ఈ శ్రీరామనవమి సందర్భానికి సరిగ్గా సరిపోయింది. మనం షాడో తోలుబొమ్మలాట ,నిర్జనమైన అడవి, యాంటెన్నా టవర్ మరియు హార్నెట్ కూడా చూడవచ్చు. భగవంత్ కేసరి సంచలన విజయం తర్వాత, షైన్ స్క్రీన్స్ ఈ ఎలక్ట్రిఫైయింగ్ హారర్ మిస్టరీతో వెండితెరపైకి మరల మరపురాని సినిమాటిక్ అనుభూతిని అందజేస్తుందని హామీ ఇచ్చింది. ఈ చిత్రం ఆధునిక కథనంతో లైట్ వర్సెస్ డార్క్ కథను పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది.



# 'టీచర్' 90స్ టీమ్ నుంచి వస్తోన్న మరో నవ్వుల జల్లు




ఆద్యంతం కడుపుబ్బ నవ్వించే నవ్వుల జల్లుతో తెరకెక్కుతోంది టీచర్. తెలంగాణలోని అంకాపూర్ అనే గ్రామంలో ఉన్న ముగ్గురు డల్ స్టూడెంట్స్ కి సంబంధించిన కథతో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో టీచర్‌గా కలర్స్ స్వాతి నటిస్తున్నారు. అడ్డూఅదుపూ లేకుండా అల్లరి చేసే ముగ్గురు విద్యార్థులు టీచర్‌ని కలిసిన తర్వాత ఏం జరిగింది? వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అనేది హృద్యంగా ఉంటుంది. సరదా సన్నివేశాలు, సంభాషణలు, అందమైన, అమాయకమైన ప్రేమ, భావోద్వేగాలతో కూడిన ప్రయాణం... ప్రేక్షకుల మనసులను టచ్ చేస్తుందనడంలో అసలు సందేహం లేదు. ఇటీవల 90స్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తో బ్లాక్ బస్టర్ అందుకున్న టీమ్ నుంచి వస్తోంది టీచర్. ఆదిత్య హసన్ ఈ సినిమాను డైరక్ట్ చేశారు. నవీన్ మేడారం నిర్మించారు. ఎంఎన్ఓపీ (మేడారం నవీన్ అఫిషియల్ ప్రొడక్షన్స్) సంస్థ నిర్మిస్తోన్న రెండో సినిమా ఇది.

# సిద్ధాంతాలు, విలువలు పాటించి సినిమాలు తీస్తాను
## దర్శకుడు శేఖర్ కమ్ముల

నేషనల్అవార్డ్ విన్నర్ దర్శకుడు శేఖర్ కమ్ముల 2007 లో వచ్చిన సినిమా హ్యాపీడేస్. ఈ సినిమా అప్పట్లో విమర్శకుల ప్రశంసలను కూడా పొందింది. అంతా కొత్తవారితో తీసిన ఆ సినిమాను మరలా ఏప్రిల్ 19 న రి రిలీజ్ చేస్తున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల 2000లో డాలర్ డ్రీమ్స్ చిత్రంతో దర్శకుడు గా వెలుగులోకి వచ్చారు. ఆ తరవాత హ్యాపీ డేస్ నుంచి లవ్ స్టోరీ వరకు పలు సినిమాలు చేశారు. ఆయన సినిమా అంటే ఓ బ్రాండ్. మంచి విలువలతో సినిమాలు చేస్తున్న ఆయన దర్శకుడిగా 24 ఏళ్ళు పూర్తి చేసుకుని 25 ఏట ప్రవేశించిన సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల పలు విషయాలను మీడియాతో సంభాషించారు. ఇన్నేళ్ళు అయినా మళ్ళీ మళ్ళీ కాలేజీకి రావాలి. మళ్లీ మళ్ళీ సినిమా చూడాలి అనిపించేలా ఆ సినిమా వుంటుంది. సంగీతం కూడా అంత బాగుంటుంది. ఏదైనా ఔట్ డేట్ అవుతుందేమోనని నేను మొన్ననే మరలా చూశాను. కానీ చాలా ఫ్రెష్ గా వుంది. రీరిలీజ్ కూడా యూత్ కు ఓ పండుగలా వుంటుందనిపించింది. టైసన్ పాత్ర చాలా మేజిక్ గా వుంటుంది. నాకు అనిపించింది. కానీ కథ ఫామ్ కాలేదు. హ్యాపీడేస్ సినిమా చేస్తున్నప్పుడు నా గ్రాడ్యుయేషన్ పూర్తయి పదేళ్ళు అయింది. కానీ ఇప్పటికీ చూసినా కరెక్టే అనిపించేలా వుంది. స్టూడెంట్ బ్యాక్ గ్రౌండ్ అప్పటి పరిస్థితులరీత్యా కుదిరాయి. అయితే నేడు టెక్నాలజీ మారింది. సెల్ ఫోన్స్ ప్రతి స్టూడెంట్ చేతిలో వున్నాయి. కోవిడ్, గ్లోబలైజేషన్ వంటి పరిస్థితుల తర్వాత ఆలోచన విధానం తప్పకుండా మారుతుంది. టెక్నాలజీపరంగా ఇప్పుడు స్టూడెంట్స్ ఎవరి లోకంలో వారు వున్నారు. సినిమా చేసి సక్సెస్ అవ్వాలనుకోవడం, నిలబడడం చూస్తే చాలా గర్వంగా వుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నా విలువలకు తగినట్లు సినిమా తీయడం గొప్పగా అనిపిస్తుంది. నేను ఏ సినిమా చేసినా విలువలు, సిద్ధాంతాలు, చెడు చెప్పకూడదు అనే ఫార్మెట్ లో పోతాను. నెగిటివ్ సంఘటనలు చాలా బెటర్ గా చూపించవచ్చు అనిపిస్తుంది. నేను పేరు, డబ్బు కోసం సినిమా రంగానికి రాలేదు. అలా అని సినిమాలూ తీయలేదు. అదే నాకు గర్వంగా వుంది. ఇప్పుడు సినిమా రంగంలో పోకడ చాలా హార్ష్ గా వుంది. నాకు అలా అనిపించలేదు. నేను సినిమా చేసే పద్ధతి, నా సినిమాలే మాట్లాడతాయి. కాపీ కొట్టే కథలు నేను చేయను. కంటెంట్ పరంగా బాగా చెప్పాలనుకుంటాను. చెప్పేది సూటిగా వుంటుంది. మనసులో ఆలోచన రావడం అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. అలా కాకుండా తొందరగా చేయాలనుకోను. అలా చేస్తే గడిబిడి అయిపోతాం.



# ఆది సాయి కుమార్ నూతన చిత్రం 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' ప్రారంభోత్సవం



లవ్ లీ యంగ్ హీరో ఆది సాయి కుమార్ మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. చుట్టలబ్బాయ్ అంటూ దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మంచి చిత్రాన్ని చేసిన ఆది సాయి కుమార్ మళ్లీ విలేజ్ డ్రామా, ఫ్యామిలీ, లవ్, కామెడీ, ఫీల్ గుడ్ ఎమోషన్ ఇలా అన్ని అంశాలతో సినిమాను చేస్తున్నారు. ఈ మూవీని లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీద తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు గురువారం నాడు కాకతీయ హిల్స్‌లోని వెంకటేశ్వరుడి సన్నిధిలో ఘనంగా జరిగాయి. పూజా కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, విలక్షణ నటుడు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు షాట్‌కు దిల్ రాజు గారు క్లాప్ కొట్టగా.. అనిల్ రావిపూడి గారు దర్శకత్వం వహించారు. ఇక స్క్రిప్ట్ అందజేస్తూ కెమెరాను సాయి కుమార్ గారు స్విచ్ ఆన్ చేశారు. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరో ఆది సాయి కుమార్ మాట్లాడుతూ..* 'మా మూవీ ఓపెనింగ్‌కు వచ్చిన దిల్ రాజు గారికి, అనిల్ రావిపూడి గారికి థాంక్స్. చుట్టలబ్బాయ్ తరువాత మళ్లీ ఓ సినిమా చేయాలని నేను, వీరభద్రమ్ గారు ప్రయత్నించాం. ఇన్ని రోజులకు మంచి కథ, స్క్రిప్ట్ దొరికింది. మంచి ఎంటర్టైన్మెంట్ ఇచ్చే సినిమా అవుతుంది. కుటుంబమంతా కలిసి చూసి నవ్వుకునేలా ఉంటుంది. జూన్ నుంచి షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. క్రేజీ ఫెల్లో సినిమాలో నేను, దిగంగనా సూర్యవంశీ కలిసి నటించాం. మళ్లీ ఇప్పుడు ఈ చిత్రంలో నటిస్తున్నాం. ప్రేమ కావాలి, లవ్ లీ, సుకుమారుడు, ప్యార్ మే పడిపోయానే అంటూ అనూప్ రూబెన్స్ నాకు మంచి సాంగ్స్ ఇస్తూనే ఉన్నారు. ఇప్పుడు కూడా మంచి పాటలు ఇస్తున్నారు. ఈ రోజు అనూప్ గారి పుట్టిన రోజు. మంచి టెక్నీషియన్లు, ఆర్టిస్టులతో రాబోతున్నాం. అన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తామ'ని అన్నారు.

# మై డియర్ దొంగ లాంటి కాన్సెప్ట్ సినిమాలే చేస్తాం : మహేశ్వర్ రెడ్డి



సక్సెస్‌ఫుల్ చిత్రాలతో అలరిస్తున్న అభినవ్ గోమటం టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'మై డియర్ దొంగ'. శాలినీ కొండెపూడి, దివ్య శ్రీపాద, నిఖిల్ గాజుల, వంశీధర్ గౌడ్, శశాంక్ మందూరి కీలక పాత్రలు పోషించారు. క్యామ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గోజల మహేశ్వర్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ప్రముఖ తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో విడుదల కాబోతోంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ ప్రసాద్స్ ల్యాబ్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..''మై డియర్ దొంగ అంటే ఈ టీమ్‌లో శాలిని. ఆమె ఒక స్టోరీ రాసి, అందులో నటించడం అంటే చాలా గొప్ప విషయం. ఆమె ఒక డైరెక్టర్‌ను సెలెక్ట్ చేసుకుని ఈ ప్రాజెక్ట్‌ను ఇంత సక్సెస్ చేయడంలో ఆమే కీలకం. తర్వాత ఆహా ఈ ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించింది. ఎంతోమంది కొత్త టాలెంట్‌ను గుర్తించి వాళ్లకు క్రియేటివ్ ఫ్రీడమ్‌ను ఇచ్చింది ఆహా. చాలా తక్కువ బడ్జెట్‌లో, తక్కువ టైమ్‌లో మంచి అవుట్‌పుట్ ఇచ్చిన డైరెక్టర్ సర్వాంగ రియల్లీ గ్రేట్. మ్యూజిక్ ఈ సినిమాకు గ్రేట్ ఎసెట్. శాలిని, అభినవ్ మధ్య వచ్చే సన్నివేశాలు బాగా పండాయి. క్యామ్(CAM) ఎంటర్‌టైన్‌మెంట్ అంటే ముగ్గురు వ్యక్తులు. వాళ్లు చంద్ర, అభిలాష్, మహేశ్. కొత్తవాళ్లతో మేము ఫ్రెండ్లీగా సినిమాలు చేయాలనుకుంటున్నాము. మంచి స్టోరీస్ ఉన్నవాళ్లు మమ్మల్ని సంప్రదించండి'' అని చెప్పారు.

# 'హలో బేబీ' సాంగ్ లాంచ్

ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ నిర్మాణంలో రాబోతున్న చిత్రం హలో బేబీ ఈ చిత్రంలో ఒక పాటను *మ్యూజిక్ డైరెక్టర్ కోటి * లాంచ్ చేశారు. హలో బేబీ అంటూ ఈ పాటను సాదిక్ ఇమ్రాన్ రచన మరియు గాత్రం కూడా అందించడం జరిగింది. మ్యూజిక్ డైరెక్టర్ కోటి మాట్లాడుతూ ఇలాంటి ఒక అద్భుతమైనటువంటి చిత్రంలో నేను ఎందుకు మ్యూజిక్ ఇవ్వలేదా అని బాధపడుతున్నాను. ఇలాంటి ఒక చిత్రం కచ్చితంగా ప్రేక్షకులకి నచ్చుతుంది. కథ వినగానే నేనే ఆశ్చర్యపోయాను. ప్రేక్షకులకి నచ్చే చిత్రం తీసినందుకు నిర్మాత కాంద్రేగుల ఆదినారాయణ కు మరియు యూనిట్ కి ఆల్ ద బెస్ట్ అన్నారు. హలో బేబీ చిత్రం దర్శకత్వం వహించిన రాంగోపాల్ రత్నం, కెమెరామెన్ రమణ కే నాయుడు, ఎడిటర్ సాయిరాం తాటిపల్లి మ్యూజిక్ సుకుమార్ పమ్మి, పనితనం అద్భుతంగా ఉంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044